శుభమస్తు.

భక్తిరసభరితంబులగు

భారతకథలు.

మతత్రయ భగవద్గీతోపన్యాస విద్వాన్

శ్రీమాన్ - పండిట్

టి. లక్ష్మణాచార్యులవారి

ఉపన్యాస సంగ్రహ సహితము

ఇది

శ్రీ వాల్మీకిరామాయణము ఆంధ్రవ్యాఖ్యానము, తిరుమంత్రార్థము,

భగవద్గీత, ఆళ్వారుల చరిత్రము, భాగవతసారము

ఇత్యాది గ్రంథముల సంపాదకుడగు

గట్టుపల్లి - శేషాచార్యులచే

చెన్నపురి

శశిరేఖా ముద్రాక్షరశాలలో ముద్రింపబడి

ప్రకటింపబడినది.

1920.

దీని ధర రు 5-0-0, రిజిష్టరు వి. పి. కర్చు రు 0-8-0

పీఠిక.

ఏచిత్రశతావధాని, విద్వన్మణి, మహాభాగవతాచార్య, సలక్షణవర్ణక్రమభూష ణాంకి, మతత్రయశ్రీభగవద్గీతోపన్యాసవిద్వాన్, సరససంగీతవిద్యాద్వైదిక హాటకభాగవత సింహ, విద్యావారిధి శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులవారు చెన్నపురిలో భగవత్ తత్త్వబోధిని సభలో భగవద్గీత, భాగవతము, రామాయణము, ముకుందమాల, ఆళ్వారుల ఆచార్యుల చరిత్రము, అమలనాదిపిరాన్, తిరుప్పావై, ఇత్యాది గ్రంథములను ఉపన్యాసములుగను, హరికథలుగను తెలిపినదేకాక 1917వ, 1918వ సం॥లలో శ్రీ మహాభారతమును కథారూపముగ ఉపన్యసించిరి.

శ్రీ మహాభారతము పంచమవేదము. వేదములలో గల అంశములు దీనిలో విశేషముగను, సుబోధముగను నిరూపింపబడియున్నవి. కనుకనే యీగ్రంథమునకు ధర్మశాస్త్రమని, వేదాంతమని, నీతిశాస్త్రమని, మహాకావ్యమని, సర్వలక్షణంబని, ఇతిహాసమని, బహుపురాణ సముచ్చయంబని పేరుగలిగినది. మరియు పరమపవిత్రమగు ఈగ్రంథమును పఠించు భాగవతులకు దీర్ఘాయురవాప్తి, విపులార్థములు, నిత్యధర్మసంప్రాప్తి, మహావినయమతి, బహుపుత్రసమృద్ధి ఇష్టసంపదలు, ఇత్యాది శ్రేయమును శ్రీవల్లభుండు భక్తవత్సలుండు ప్రసాదించి భవభయములు బాపుననియు చెప్పబడినది.

దీనిలో పాండవులకు కౌరవులకు గలిగిన మహాయుద్ధము విశదపరుపబడినది. మహాభక్తులగు పాండవులు ఆపదపరంపరలను దాటి సుఖపడిరి. మహాపాపులగు కౌరవులు సకలసంపదలు గలవారయ్యును భగవద్భాగవతభక్తి లేనివారైనందున నశించిరి. ధర్మరాజు పేరు చెప్పిన ధర్మము వృద్ధియగును. భీముని పేరు చెప్పిన సకలపాపపరిహార మగును. అర్జునుని పేరు చెప్పిన శత్రుక్షయ మగును. నకులసహదేవులను కీర్తించిన సకలరోగపరిహార మగును. ఈ గ్రంథమును శ్రీమాన్ పండితులవారు మిగుల శ్రద్ధ వహించి యుపన్యసించిరి. ఈ యుపన్యాసములను సంగ్రహించి యీగ్రంథము యేర్పరుపబడినది. దీనిలో గల లోపములను అయ్యలు క్షమించవలయునని కోరుచున్నాను.

1930 సం॥ డిసంబరు,
చెన్నపురి.

ఇట్లు
భక్తాంఘ్రిరేణువు,
గట్టుపల్లి - నరసమ్మ.

THE ARYAN WISDOM SERIES.

చెన్నపురి శశిరేఖా ముద్రాక్షరశాలలో విక్రయమునకు సిద్ధముగనుండు

ఆర్య నీతి మత బోధ గ్రంథములు.

శ్రీ వాల్మీకిరామాయణము.

శ్రీవాల్మీకి రామాయణము ఆంధ్రతాత్పర్య విశేషార్థములు, ఎడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపు పుటలలో శ్లోకముల నెంబరుప్రకారము తాత్పర్యము విశేషార్థములుగ, ముద్రింపబడినది కనుక, పారాయణమునకు, లేగా, కథను మాత్రము చదువుటకు మిగుల అనుకూలముగ నుండును.

బాలకాండ	ధర రు 1-12-0	కిష్కింధకాండ ధర రు	1-12-0
అయోధ్యాకాండ	2-12-0	సుందరకాండ	1-12-0
అరణ్యకాండ	1- 2-0	యుద్ధకాండ (అచ్చులోనున్నది.)	

2. సంస్కృత మహాభారతము.— దీనిలో సభాపర్వము. విరాటపర్వము, 60 శతుల గ్లేజు కాగితములమీద శ్లోకములు పెద్ద అక్షరములతోను, ఆంధ్రతాత్పర్యము చిన్న అక్షరములతోను మిగుల రమ్యముగ ముద్రింపబడినవి.

సభాపర్వము వి. పి. పి. సహా ధర రు 1-6-0. విరాటపర్వము వి. పి. పి. సహా ధర రు 1-6-0.

3. వచనసుందరకాండ.— ఈకాండ ఒక్కొక శ్లోకమునకు గల విశేషార్థము సహా విశదముగురీతిగ వచనముగ వ్రాయబడినది. ధర రు 0-10-0.

4. వాల్మీకిరత్నములు.— వాల్మీకిరామాయణము ఆరుకాండలలోనుండు రత్నముల వంటి దాదాపు 1600 శ్లోకములు, ఆంధ్రతాత్పర్య విశేషార్థములతోడ, ముద్రింపబడినది. గొప్పపండితులు దీని మిగుల మెచ్చుకొని యిట్టి గ్రంథము యిదివరకు రచింపబడలేదని తెలిపి ఉన్నారు. ధర రు 1-12-0.

5. ఆంధ్రమహా భారతరత్నములు.— ఆంధ్రభారతము 18 పర్వములనుండి యేర్చి కూర్పబడిన దాదాపు వేయి నీతిపద్యములు దీనిలోకలవు. దీనికి లఘుటీక వ్రాయబడియున్నది. దీని పెకెండరి తరగతులకు పఠన గ్రంథముగ టెక్స్టుబుక్సు కమిటీవారు అంగీకరించియున్నారు. ధర రు 0-10-0.

6. ముముక్షుప్పడి టీక, రహస్యత్రయము.—పిళ్ళైలోకాచార్యర్ సాధించిన ద్రావిడ సూత్రములు, వీనికి శ్రీమనవాళమహామునులు సాధించిన ద్రావిడ వ్యాఖ్యానము, స్త్రీలకు బాలురకు సహా బోధపడునటుల తేట తెనుగులో వ్రాయబడినవి. విష్ణు భక్తులకేకాక మోక్షాపేక్షగల వారికందరికి యిది ఉపకరించును. ధర రు 1-4-0

7. అష్టాదశ రహస్యములలో 10 రహస్యములు గల తెనుగు వచన గ్రంథము.
ధర రు 0-11-0

8. భగవద్గీత.— రామానుజ భాష్యసంగ్రహ సహితము (అచ్చులో నున్నది.) అది అమూల్యమైనది. అందరు పుచ్చుకొని చదివి సంతోషించవలయును.

9. శ్రీరామకృష్ణ పరమహంసదేవగారి జీవితము, 610 ఉపదేశ వాక్యములు రు 0-10-0

10. ఆత్మరొలుక. ధర రు 0-4-0.

శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులవారి ఉపన్యాసముల సంగ్రహసహిత గ్రంథములు.

1. భగవద్గీత.— (తెనుగుప్రతి) దీనిలో శ్రీ ఆచార్యులవారు ద్వైతాద్వైత విశిష్టాద్వైతములను గురించి తెలిపిన విషయములు విశేషముగ కలవు. ధర రు 1-12-0.

2. భగవద్గీత.— (అరవప్రతి) శ్లోకములు గ్రంథము, అరవము, తెనుగు, లిపులలో ముద్రింపబడినవి. తాత్పర్యము అరవఅక్షరములు అరవభాష. ధర రు 1-12-0

2. భాగవతసారము.— భాగవతములోని 12 స్కంధముల ముఖ్యసారాంశము 40 ఉపన్యాసములుగ నేటతెనుగులో వ్రాయబడినది. ధర రు 1-4-0.

4. ముకుందమాల.— ఈ 10 శ్లోకములకు ప్రతిపదార్థము తాత్పర్యము, శ్రీ పండితుల వారి ఉపన్యాస సంగ్రహము, శ్రీకులశేఖర ఆళ్వారుల జీవితము, నూటపది భగవద్గీత శ్లోకములు కలవు. (తెనుగుప్రతి) ధర రు 0-9-0.

5. డిటో (అరవప్రతి) ధర రు 0-11-0.


6. 12 మంది ఆ[illegible], 8 మంది ఆచార్యుల చరిత్రము, తెనుగు వచనగ్రంథము.
ధర రు 1-8-0.

7. అమలనాదిపిరాన్.— (భగవద్ధ్యాన సోపానము.) తిరుప్పాణాళ్వారులు శ్రీరంగనాథుని ఆపాదచూడము వర్ణించి పాడిన పదిపాశురములకు, వీనికి నూటిగ వేదాంత దేశికులు సాయించిన పది శ్లోకములకు ప్రతిపదార్థము, విశేషార్థములు, దీనిలో కలవు. ధర రు 0-11-0.

8. భారతకథలు.— (ఇది 512 పుటలు గల గ్రంథము) భారతమంతయు 74 కథలుగ మిగుల చమత్కారముగ తెనుగు వచనముగ వ్రాయబడినది. ధర రు 5-4-0.

ఈ ధరలలో వి. పి. పి. ఖర్చులు చేరియున్నవి.

గట్టుపల్లి - శేషాచార్యులు,
నెం. 2, తంబునాయక వీధి, (శశిలేఖా ఆఫీసు) జార్జిటవున్, మద్రాస్.



విషయసూచిక.

ఈ పుటలలో ఈకథలు ప్రారంభమగుచున్నవి.

ఆదిపర్వము.

సభాపర్వము.

అరణ్య పర్వము.

విరాట పర్వము.

ఉద్యోగ పర్వము.

భీష్మపర్వము.

ద్రోణపర్వము.

కర్ణ పర్వము.

శల్యపర్వము.

సౌప్తిక పర్వము.

శాంతిపర్వము.

ఓం తత్ సత్. శ్రీ కృష్ణార్పణమస్తు.

శ్రీ

భా ర త క థ లు.

ఈ శ్వ ర స్తో త్ర ము.

—భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట.—

(ఆంధ్రభారతము–శాంతిపర్వము – ద్వితీయాశ్వాసము.)

సీ॥ శుచియును హంసుండు • శుచిషత్తుఁ బరముండుఁ
బరమేష్ఠియును నగు • భవ్యుఁ గొలుతు
మునులును సురలు నె • వ్వనియున్న రూపెఱుం
గరు సర్వవిదుని న • ప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహా • మతులు దుఃఖౌషధం
బుగ నెఱింగెడు పుణ్య • మూర్తిఁ గొలుతు
లోకంబు లెల్లఁ గ • ల్గుట నిల్చు టడఁగుట
తనయంద యగు మహో • త్తరునిఁ గొలుతుఁ

తే॥ పక్షిరత్నచయంబుఁ బు • ష్పవ్రజంబుఁ, బంజరము త్రాడు హార యు • పాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబు • నుండుటకు సు, భాస్పదంబగు పుండరీ • కాక్షుఁ గొలుతు॥

(1) శుచియును = పరిశుద్ధుఁడును, హంసుఁడున్ = బ్రహ్మస్వరూపుఁడును, శుచిషత్తున్ = అగ్నిహోత్రమునం దుండువాఁడును, పరముఁడున్ = ఉత్తముఁడును, పరమేష్ఠియున్ = పరమపదమున నుండువాఁడును, భవ్యున్ = ఉత్తమపురుషుని, కొలుతును, మునులు...కొలుతును=ఋషులును దేవతలును నెవ్వని వాస్తవరూపంబు నెఱుఁగరో, అట్టి సర్వవేత్తయగు నాదేహాంతర్వ్యాపి యగు నాపరమాత్మను గొలిచెదను. శ్రుతులు...మూర్తిన్—కొలుతున్ = వేదములవలనఁ దెలిసికొని జ్ఞానవంతులు దుఃఖములను మందువలెఁ బోఁగొట్టునట్లుగా నెఱుఁగు పావనమూర్తినిఁ గొల్చెదను. లోకంబులెల్ల...కొలుతున్ = లోకములయొక్క సృష్టిస్థితిలయంబులకుఁ గారణభూతుండై యుండు మహాత్మునిఁ గొల్తును.

తే. పక్షిరత్న...కొల్తున్=పక్షికి పంజరమును, ముత్యాలసరములకు దారమును, పుష్పహారమునకు నారయు నాధారముగ నుండునట్లు ప్రపంచముయొక్క నిలుకడకుఁ గారణభూతుఁడై యుండు కమలాక్షుని సేవించెదను. (క్రమాలంకారము)

ఆ॥ హరి సహస్రశీర్షుఁ ◆ బరము సహస్రాక్షు, వేదమయుఁ సహస్ర ◆ పాదు నణుఁతు
లైనవారికంటె ◆ నణుతి పెద్దలకును, జాలఁ బెద్ద దయగు ద ◆ యాళుఁ గొలుతు॥

(2) సహస్రశీర్షుఁ = వేయితలలు గలవానిని, సహస్ర అక్షుఁ = వేయికన్నులు గల వానిని, సహస్రపాదుఁ = వేయిపాదములు గలవానిని, అణుఁతులైనవారికంటె నణుతిఁ = సూక్ష్మములైన వానికంటె సూక్ష్ముని, దయాళుఁ = దయఁ గలవానిని,

క॥ అమృతమయుఁ బుగ్యజుస్సా, మములయుపనిషద్వచస్స ◆ మాజములకు వా
చ్యమయిన పురుషోత్తము ని, క్కమురూ పగువాని భక్తి ◆ గమ్యుఁ దలంతుఁ॥

(3) అమృతమయుఁ — అమృతస్వరూపుని, ఋగ్...సమాజములకుఁ = ఋగ్వేద, యజుర్వేద, సామవేదములయుందలి యుపనిషద్వాక్యము లన్నింటిచే, వాచ్యమయిన, పురుషోత్తముఁ = చెప్పఁదగిన పురుషశ్రేష్ఠుని, నిక్కమురూపగువానిఁ = సత్యస్వరూపుని, భక్తిగమ్యుఁ = భజనచేయుటచేఁ బొందఁదగినవానిని,

ఆ॥ అరణి నగ్ని వొడము ◆ కరణి దేవకియందు, విప్రకర్మయజ్ఞ ◆ వేదగుప్తి
కై జనించె నెవ్వఁ ◆ డవ్వసుదేవునఁ, దను భజింతు నేక ◆ తానిరూఢి॥ ౪

(4) అరణిఁ = నిప్పు చిలికెడి కొయ్యయందు, విప్రకర్మ యజ్ఞ వేదగుప్తికై = బ్రాహ్మణుల కర్మను, వేదములను, యజ్ఞములను గాపాడుటకై, ఏకతానిరూఢిఁ = ఒకటే దృష్టితో = ఏకధ్యానముతో.

తే॥ ఒకఁడు పండ్రెండుమూర్తులై ◆ యుండునట్లు, గా హిరణ్యావర్ణంబగు ◆ గర్భమదితి
దాల్చియెవ్వానిఁగనియె దై ◆ త్యఘ్నునట్టి, దేవు సూర్యాత్మకునిఁ బ్రణు ◆ తింతువిష్ణు॥

(5) పండ్రెండుమూర్తులుగ నేర్పడునట్లు అదితి పసిఁడి వన్నెఁగల గర్భంబుఁ దాల్చి యెవ్వానిఁగనెనో, ఆసూర్యరూపుఁడయిన రాక్షసఘ్నుని విష్ణువును బ్రముక్కెదను.

క॥ సురపితృకోట్లం బూర్వా, పరపక్షదినముల నమృతి ◆ పాన ప్రీతిఁ
బూరయంజేయుచు వెలిఁగెడు, హరి సోమాత్మకునిఁ గొల్తు ◆ నాత్మేశ్వరునిఁ॥ ౬

(6) దేవతలను పితృదేవతలను వెక్కుఁడుగాను శుక్లకృష్ణపక్షములందు అమృతము గ్రోలఁగి తృప్తులనుగాఁజేయునట్టి ప్రకాశరూపుఁడైన చంద్రరూపుఁడగు పరమాత్మను గొలిచెదను.

తే॥ విశ్వసృజు లైనమునులచే ◆ వితత మగు స, హస్రవత్సరకలితమ ◆ హాధ్వగమునఁ
గశ్యపప్రబ్రహ్మయెవ్వానిఁ ◆ గనియెఁగనక, పక్షుఁదార్క్ష్యాత్ముఁదలఁతున ◆ ప్పద్మవాభు॥

(7) విశ్వసృజులు = ప్రపంచమును బుట్టించువారు, విత్తతము = విస్తారముగాఁజేయఁబడినట్టి, సహస్రవత్సర కలిత మహాధ్వరంబునఁ = వేయియేండ్లు చేయునట్టి మహాయాగమునందు, కశ్యపప్రబ్రహ్మ — కశ్యపప్రజాపతి, కనకపక్షుఁ = బంగారు రెక్కలుగల, తార్క్ష్యాత్ముఁ = గరుడరూపముఁ దాల్చినవానిని,

క॥ సువ్యక్త క్షేత్రంబున, నవ్యక్తాకృతి నిరూఢి • నాసీనుండై
భవ్యుల కొందెడు క్షేత్రా, త్మవ్యపదిష్టు బ్రణుతింతు • దామోదరునిన్॥

(8) సువ్యక్త క్షేత్రంబునన్=మిక్కిలి స్పష్టమైన శరీరమునందు, అవ్యక్తాకృతి నిరూఢిన్ = కంటికిఁగనఁబడని రూపముతో, భవ్యులకున్ = మేలిమిని, క్షేత్రాత్మవ్యపదిష్టున్ = జీవాత్మయని వ్యవహరింపఁబడువానిని, ప్రణుతింతును – నమస్కరించెదను.

క॥ ప్రకృతివికృతులను పోదిగ, వికారముల జెరసి ప్రకృతి • వికృతిగ్రహముఁ బొం
దక యుండఁ గాంచు రెవ్వని, సకలమునులుఁ దలఁతు నట్టి • సాంఖ్యాత్మహరిన్॥

(9) ప్రకృతి వికృతులను – మాయాసంబంధమైన మార్పులను, షోడశ వికారములన్ = పదునారువికారములను, జెరసి=విడిచి, ప్రకృతివికృతిగ్రహమున్ = మాయావికారములను, సాంఖ్యాత్మున్ - జ్ఞానస్వరూపుని,

క॥ అంతశ్చరమారుతముల, శాంతములుగఁ జేసి యనల • సత్త్వము శమముం
దాంతియుఁ గలజనములు గను, నంతర్ద్రష్టుఁ గొలుతు జలశ • యును యోగాత్మున్॥

(10) అంతశ్చర మారుతములు -- లోపలసంచరించు వాయువులు=ప్రాణాపానోదాన వ్యాన సమానములనెడివాయువులు, శాంతములుగఁజేసి- నిల్పి, అనలసత్త్వము=అగ్నిస్వరూపమును=ప్రకాశమును, శమమున్ = శాంతియు, దాంతియున్ = ఇంద్రియ నిగ్రహమును, కలజనులు, అంతర్ద్రష్టున్ – కంటికి కనపడనివానిని, జలశయునున్ – నీటఁబరుండియున్న వానిని, యోగాత్మున్ = యోగిస్వరూపుని, దలంతును.

క॥ అపునర్భవముఁ బ్రాపించిన, నపుణ్యపుణ్యములు దలఁగు • నతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెదు నానం, దపురూపపు విష్ణుఁ దలఁచెదను మోక్షాత్మున్॥ ౧౧

(11) అపునర్భవమున్=జన్మాంతరమును, అపుణ్యపుణ్యములు=పాపమును పుణ్యమును, తలఁగు=విడుచు, అతి శాంతులు–ఎక్కువశాంతియే స్వరూపంబుగాఁ గలవారు, భవ్యపుగతిన్ = మేలిమిగతిని, ఆనందపురూపపున్ = సంతోషరూపుఁడైన, మోక్షాత్మున్ = మోక్షమే స్వరూపముగాఁ గలవానిని,

తా॥ జన్మాంతరంబునఁ బుణ్యపాపంబులు వర్జించి యుత్తమగతినిఁ బొందుటకై మునులచేఁబొందఁబడు చిత్స్వరూపుఁడైన విష్ణువును ధ్యానించెదను.

తే॥ చరణనాభిశీర్షంబులు • ధరయు నంత, రిక్షమును దివమును జగ • చ్చక్షురగ్ని
దిశలు దృఙ్ముఖశ్రోత్రముల్ • దీప్తులెవ్వ, డాత్మునకునట్టి హరి నిలో • కాత్ముఁ దలఁతు॥

(12) చరణనాభిశీర్షములు=కాళ్ళు, బొడ్డు, తల, ధరయున్=అంతరిక్షమును, దివమున్=భూమి ఆకాశ స్వర్గలోకములును, జగచ్చక్షురగ్ని దిశలు = సూర్యాగ్నులు దిక్కులు, దృఙ్ముఖ శ్రోత్రములు=నేత్రములు ముఖము చెవులుగాను, దీప్తులు=ప్రకాశములో, అట్టి లోకాత్మున్=లోకస్వరూపుండైన, ఏపరమాత్మకు భూమి పాదములు

గాను, అంతరిక్షము బొడ్డుగాను, స్వర్గము శిరస్సుగాను, సూర్యుఁడు చంద్రుఁడు నేత్రములుగాను, అగ్ని నోరుగను, దిక్కులు చెవులుగను నుండి వెలుఁగుచున్న వో అలోకస్వరూపుఁడైన విష్ణువును గొలిచెదను.

భారత కథలు—పీఠిక

శ్లో॥ దుర్లభో మానుషో దేహః, దేహినాం క్షణభంగురః,
తత్రాపి దుర్లభం మన్యే, వైకుంఠప్రియదర్శనమ్.

మానవజన్మము దుర్లభమైనది. ఇది మనకిపుడు లభించియున్నది. దీని మనమిపుడు వృథ పుచ్చరాదు. అట్లుచేసిన మరల లభింపదు. లభించియే యున్నదని తలఁపరాదు, నశ్వరము, దేహము బాగుగ నుండునపుడె దీని సార్థకపరచుకొనవలయును, భగవద్గీత 7 అ, 17 శ్లో. అట్టి వైకుంఠునికి ప్రియులు జ్ఞానులు. వారి దర్శనము దుర్లభము. అట్టి వారిదర్శనమైనపుడు విషయము తెలియకున్న ఆత్మప్రోహమగును, గీత 4, అ, 34 శ్లో. తత్వజ్ఞులు భగవంతునికి పరమప్రియులు. అట్టిజ్ఞానులయొద్ద తెలిసికొనవలయును, అట్టి జ్ఞానులయొద్ద వైకుంఠప్రియదర్శనమును అనగా భగవంతునికి పరమప్రియమైన శాస్త్రమును అడుగవలయును, వేదాంతశాస్త్రమనిన భారతమేకదా. దీనిలోనేకదా భగవద్గీత యున్నది. భారతమును మనఃపూర్వకముగ వినినచో అజ్ఞాన మనెడు పైమూతతొలఁగును జ్ఞానోదయమగును. భగవద్గీత 5 అ॥ 15 శ్లో॥ అజ్ఞానము తొలగినచో జ్ఞానము ప్రకాశించుననని చెప్పబడినది. శ్రద్ధాభక్తి పురస్సరముగ భగవత్కథలు వినుటద్వారా అజ్ఞానాంధకారము తొలగి జ్ఞాన దీపము ప్రకాశించును. మనము విషయసుఖములను అనుభవించరాదనుట భగవంతుని అభిప్రాయము కాదు. భగవద్గీత 2 అధ్యా॥ 64 శ్లో॥ కామక్రోధములను, రాగద్వేషములను విడిచి అనిషిద్ధములగు విషయసుఖములను అనుభవించుటలో దోషములేదు అని చెప్పబడినది. మనుజులు సంతతి సౌభాగ్యము మోక్షము మొదలగు సుఖములను కోరుచుందురు. మోక్షము భక్తి విరక్తులద్వారా లభించవలసియుండును. సంతతి సౌభాగ్యాదులు శ్రీరామాయణ శ్రవణమువల్లను, భక్తివిరక్తులు శ్రీభాగవతశ్రవణము వల్లను గలుగునని చెప్పబడినది. ఈ రెండును గలుగుటకు మధ్య కామక్రోధాదుల నిగ్రహము కలుగవలసి యుండును. బలము పాపక్షయము ఆరోగ్యము కావలసియుండును. ఈగొప్పపని శ్రీభారత శ్రవణముద్వారా కలుగునని చెప్పబడినది. భారతము మహాసముద్రమువంటిది. దీనిని దాటుటకు కాదని ఉండరాదు. గ్రహణ స్నానార్థమై సముద్రమునకుపోయినవాడు ఒకచోట మునుగునటుల యథోచితముగ తెలిసికొనవలయును.

నైమిశ మను మహాక్షేత్రమున శౌనకుడు సత్రయాగము చేయుచుండెను. ముని సమూహమునకు పెద్దయైన ఈమహర్షి దీని పండ్రెండు సంవత్సరములు జరిపెను. ఆసంధిలో సూతుడు లేక రోమహర్షణుడు అనువతిని కొడుకగు ఉగ్రశ్రవుస్సు (నరసింహమూర్తిని ఆరాధించువాడు) అచటికి వచ్చెను. ఎచ్చటినుండి వచ్చితిరని శౌనకాదు లడిగిరి. పరీక్షిన్మహారాజు కొడుకగు జనమేజయుడు సర్పయాగము చేసెననియు, అగ్నిలో నేతికి బదులు ఒకవిధ ననుసరించి సర్పములను వేల్చెననియు, అచట వేదవ్యాసుడు, ఇతని శిష్యుడగు వైశంపాయనాచార్యుడు ఉండిరనియు, జనమేజయుడు భగవత్ కథా శ్రవణముద్వారా ప్రొద్దుపుచ్చుటకు కోరగా గురుని యాజ్ఞచేత గురుడు తనకు చెప్పియుండిన భారత కథను వైశంపాయనాచార్యులు జనమేజయ మహారాజుకు వినిపించెననియు, అట్టి తరుణమున యీ గొప్పకథలను వినుటకు తనకు అవకాశము కలిగినదనియు, అచ్చటినుండి తీర్థములకు పోవుచు భగవద్దర్శనము చేయుచు బ్రహ్మజ్ఞానులగు మీరిచ్చట, యీగొప్పయాగమును చేయుట విని సమంత పంచకమను పరమ పవిత్రస్థలమునుండి యిచటికి వచ్చితిననియు సౌతి చెప్పెను. పరశురాముడు అవతరించి కొన్నికారణములచేత క్షత్రియులను యిరువది యొక సారి నాశమొనర్చి వారిరక్తమును ఐదు గొప్ప అగాధ మడుగులుగ చేసి వానిలో పితృతర్పణముచేసెను. ఈమడుగులకు సమీపముననే కురుపాండవ మహాయుద్ధము పదునెనిమిది దినములు జరిగినది. సమంతపంచకమనునది యీస్థలమే. సమంతపంచకమనగా సమీపములో నైదు మడుగు లుండుచోటని యర్థము. అచటికి పోయి అచటనుండి వచ్చితినని సౌతి చెప్పెను. సౌతి యిటుల చెప్పగా, భారతకథ జరిగెనా, దీని వేదవ్యాసుడు రచియించెనా, ఇది యింత గొప్ప పావనమైన గ్రంథమా, వేదవ్యాసుడు వేదములను నేందుకు విభజించెను అని శౌనకాదులు అడిగిరి. అందుకు సౌతి యిటు లనెను. వేదము తెలియ వలయునని స్వామి దాని నాలుగు భాగములుగ విభజించెను. దాని అధ్యయనము చేయుటకు బ్రహ్మాదులకును అలవి కాకుండును. ఈసంగతిని గ్రహించి వేదము అందరికిని సాధ్యపడునటుల మూల యజుర్వేదము, అవాంతర యజుర్వేదము అని దీని వేదవ్యాసుడు రెండుగ విభజించి ఒక్కొక వేదమును మళ్లి రెండురెండుగ చేసెను. అదియును కష్టముగ నుండగా ఋగ్వేదమును యిరువదినాలుగు శాఖలుగను, యజుర్వేదమును నూటఒక శాఖలుగను, సామవేదమును వేయు శాఖలుగను (దీనిలోఒక శాఖగానము), అధర్వణవేదమును పండ్రెండు శాఖలుగను వేదవ్యాసుడు విభజించిరి. వేదవ్యాసుడనగా వేదమును విభజించినవాడని అర్థము. ప్రపంచములోగల మహాజనులకు వేదములోనుండు సకలార్థములు బోధపడుటకనియే వ్యాసుడు భారతమును వ్రాసిరి. దీనికి పంచమవేదమని పేరు. దీని మహిమ యెట్టిదనగా (ఆంధ్రభారతము ఆది పర్వములో యిటుల చెప్పబడినది.)

సీ॥ ధర్మతత్త్వజ్ఞులు ♦ ధర్మశాస్త్రం బని, యాధ్యాత్మవిదులు వే ♦ దాంత మనియు
నీతివిచక్షణుల్ ♦ నీతిశాస్త్రం బని, కవివృషభులు మహా ♦ కావ్య మనియు
లాక్షణికులు సర్వ ♦ లక్షణసంగ్రహ, మైతిహాసికు లితి ♦ హాస మనియుఁ
బరమపౌరాణికుల్ ♦ బహుపురాణసముచ్చ, యం బని మహిఁ గొని♦యాడుచుండ
ఆ॥ వివిధ వేదతత్త్వ ♦ వేది వేదవ్యాసుఁ, డాదిముని పరాశ ♦ రాత్మజుండు
విష్ణుసన్నిభుండు ♦ విశ్వజనీనమై, పరఁగుచుండఁ జేసె ♦ భారతంబు॥
సీ॥ ఆయురర్థులకు దీ ♦ ర్ఘాయురవాప్తియు, నర్థార్థులకు విపు ♦ లార్థములును
ధర్మార్థులకు నిత్య ♦ ధర్మసంప్రాప్తియుఁ, వినయార్థులకు మహా♦వినయమతియుఁ
బుత్రార్థులకు బహు ♦ పుత్త్రసమృద్ధియు, సంపదర్థుల కిష్ట ♦ సంపదలును
భావించు నెవ్వఁడు ♦ భావించి వినుచుండు, వారల కిమ్మహా ♦ భాగవతంబు
ఆ॥ భక్తియుక్తులైన ♦ భాగవతులకు శ్రీ, వల్లభుండు భక్త ♦ వత్సలుండు
ధనక్షయంబు లెల్లఁ ♦ బాపి యిష్టార్థసం, సిద్ధిఁగరుణతోడఁ ♦ జేయుచుండు॥

ఇది కల్పవృక్షము వంటిది. దీనిలోగల అనేక కథలు దీని కళలు, దీనిలోగల వేదార్థములు శ్రమను పరిహరించు నీడ. దీనిలో ప్రతిపాదింపబడిన ధర్మార్థకామ మోక్షములే దీని పుష్పములు. కృష్ణార్జునుల సంభాషణ ఫలము. ఈమహావృక్షము వేదవ్యాసుడను తోటలో మొలిచినది. ఆవృక్షమును దేవతలు కిగా అనుభవింపవలయు ననగా, భూలోకములో భూసురు లనందగిన బ్రాహ్మణులు అనుభవించుచున్నారు. ఈమహాగ్రంథమును వేదవ్యాసుడు మనసులో నేర్పరచి యుంచుకొని, దీని ప్రచారమునకు దెచ్చు మార్గ మెద్ది యని ఆలోచించుచుండగా, బ్రహ్మ ప్రత్యక్షమాయెను. వేదవ్యాసుడు బ్రహ్మతో నాలోచించగా, దీని వ్రాయుటకు అన్ని విధములలోను వినాయకుడు తగియుండునని బ్రహ్మచెప్పెను. అపుడు వ్యాసుడు విఘ్నేశ్వరుని స్మరించగా ఆతడు ప్రత్యక్షమాయెను. వ్యాసుడు విఘ్నేశ్వరుని కొనియాడి లక్షయిరువదియైదువేల గ్రంథమగు భాగతమును వ్రాయవలయు ననగా, మీరు నిలుపక ధారాపాతముగ దీని చెప్పుచుండవలయునని, నిలిపినచో గంటమును క్రిందనుంచి లేచిపోవునటుల వినాయకు డనెను. ఇందుకు వ్యాసుడు సమ్మతించి, శ్లోకార్థమును బోధపరచుకొనుచు నే వ్రాయుచుండవలయు నని వ్యాసుడు వినాయకునికి యొక యేర్పాటు చెప్పెను. ఇందుకు యీ మూషకశేఖరి అంగీకరించెను. వ్యాసునకు కవనధోరణి పారనపుడు, కథా సంవిధానము కుదురనపుడును ఇత డొక మహాకఠినమైన, అర్థము భేద్యముకాని, శ్లోకమును చెప్పును. వినాయకుడు ఆలోచించి దీని అర్థము ఊహించి గ్రహించుటకులోగా వ్యాసుడు అతని కథను కవితాధోరణిని సరిపరచుకొనుచుండెను. ఈరీతిగ చెప్పబడిన కఠినమైన శ్లోకములు

8800 యీ గ్రంథములో కలవు. వీనికి వ్యాసఘట్టములని పేరు. అశ్లోకములయర్థము నాకు తెలియును. నాకొడుకగు శుకునికి తెలియును. నాశిష్యుడగు సంజయునికి కొంచెము తెలియును అని వేదవ్యాసుడనెను. అట్టిభారతమును వ్యాసుడు చెప్పగా విఘ్నేశ్వరుడు వ్రాసెను. దానిని వైశంపాయనుడు చెప్పగా నేను వింటినని ఉగ్రశ్రవస్సు చెప్పెను. శౌనకాదులు - భారతము అంతగొప్పదా అన్నిటికంటెను మించినదా. ఉగ్రశ్రవస్సు-మునుపు భారతము అన్నిశాస్త్రములకంటెను హెచ్చైనదాయని వివాదము రాగా వ్యాసుని నడిగిరి. అన్నిశాస్త్రములను త్రాసునం దొకప్రక్క నుంచిరి. భారతము నొకప్రక్క నుంచిరి. శౌ- ఆదెట్లు అనేకశాస్త్రములు అనేక గ్రంథములుగ నుండుట చేత అవియే బరువుగతూగకుండునా. ఉ-అట్లు గ్రంథములను వేయలేదు-భారతమని యొక్క పూసను, సకల వేదశాస్త్ర పురాణములని మరియొక్క పూసను వేసిరి. భారతము క్రిందికి పోయెను. అన్ని తేలికయై పైకి పోయెను. తం అనగా కలది. భారం అనగా భారము. భారము కలదిగాన మహా భారత మనబడును. పూసలు తూచగా భారము కలిగి యుండినందున మహాభారతమని పేరు వచ్చినది. పెద్దల నడిగి దాని అర్థమును వినినను మహాపాపము పోవును. వేదములు సకల శాస్త్రములు తెలిసియుండియు భారతము తెలియదనిన అట్టివాని విద్వాంసుడే కాడని చెప్పవలయును. శౌ.భారతము అన్నిగ్రంథములకంటెను హెచ్చైనదా దీనిని వినినమిగుల ఫలముండునట్లున్నదే. ఉ.వేయిలక్షల గోవులను సకల ఆభరణములతో అలంకరించి వేదవిత్తులకు యిచ్చిన నెంతఫలమో దానికంటె అధిక ఫలము శౌ-ఫలము అగుపడునా. ఉ-ధర్మదేవత అవతార మగుటచేత ధర్మపుత్రునిపేరు చెప్పిన ధర్మవృద్ధి యగును. వాయుపుత్రుని (భీముని) పేరుచెప్పిన పాపము పోవును- వాయువు పరమ పవిత్రుడు. (గీత. 10 అ. 81 శ్లో) శుద్ధిచేయు వస్తువులలోవాయువు నేనని భగవంతుడు చెప్పెను. సాధారణముగవారువారు తమయిండ్లలో శుద్ధికై గోమయమును అలుకుదురు. వీథిలో పుల్లాకులుపడ్డదొగ్గచుండినను మనము గాని గమనింపము. వాయుస్పర్శచేత అచ్చట శుద్ధియగుచున్నది. వాయువు అట్టిపవిత్రవస్తువు గాన వారిపుత్రునిపేరు చెప్పిన పాపము పోవును. ఇంద్రుని పుత్రుడగుటచేత అర్జునునిపేరు చెప్పిన శత్రుజయ మగును. వైద్యులగు అశ్వినీదేవతల పుత్రులగు నకులసహదేవుల పేరుచెప్పిన రోగములు కలుగవు. భారతమును వేదవ్యాసుడు చేసి వైశంపాయనునికి చెప్పగా నది లోకమున ప్రచారము నకు వచ్చెను. నేను దాని విని సమంతపంచకమునకు పోయి స్నానముచేసి వచ్చితిని.

(1) గరుడ విజయము

శి- జనమేజయుడు సర్పముల నేల హింసింపవలయును. ఉ- ఆసర్పములకు తల్లిశాపము. జనమేజయుని సర్పయాగమున మీరు నిప్పులో పడుదురని శాపముగాన ఆయన రప్పించివేల్చెను. శి-ఏమి అన్యాయము. వలదనువారు లేరా- ఉ-అట్లు జరుగుచుండగా ఆస్తీకుడను బ్రాహ్మణుడు వలదని చెప్పెను. శి-వారెవరు. శాపమేల. ఉ-దక్షప్రజేశ్వరుని కూతుండ్రు కద్రువ వినత అనువారు. వారు కశ్యపుని భార్యలు. కశ్యపునికి వారియెడ మిగుల సంతోషము కలిగి మీకేమి కావలయు నని అడుగగా సంతానము కావలయు ననిరి. వారు గర్భముదాల్చి పక్షులట్లు గ్రుడ్లు పెట్టిరి. అందు కద్రువ వేయి గ్రుడ్లు పెట్టెను. వినత రెండు గ్రుడ్లను పెట్టెను. గర్భధారణలు కష్టము. వారు గొప్పవారు గాన ఆగ్రుడ్లు పండవలయును పగులవలయును. కద్రువయొక్క గ్రుడ్లు పెరిగి పగులగా దానినుండి పాములు పుట్టెను. దానికి ఫలించెను. నాది ఫలించలేదు. అని వినత దానిలో నొకటిని పగుల గొట్టెను. అందు తొడలు మొదలగునవి లేక ఒకమగబిడ్డ యుండెను. మరియును కొంతకాల ముండిన ఆబిడ్డ సంపూర్ణముగ యేర్పడి యుండును. ఇంతలోపల కొట్టితిని యేమిసేయుదునని వినత తల్లాడెను. కశ్యపుని వీర్యమగుటచేత ఆబిడ్డకు కోపము వచ్చెను. నేను బలిష్ఠుడనయి బుద్ధిశాలినయి యుండియు ప్రయోజనమేమి అనితలచి తల్లిని పిలిచి అమ్మా నీవు రేచవితిని, ఆమె బిడ్డలను చూచి అసూయపడితివో ఆమెకు యేనూరు సంవత్సరములు దాసివై యుండుము. అమ్మా ఒక కార్యము చేయుము. ఒక గ్రుడ్డును కొట్టితివి. మరి యొకటిని కొట్టక యేనూరేండ్లు వేచియుండుము. అని ఆబిడ్డ చెప్పగా యిట్లు శాపమీయ వలయునా అని ఆమె యనగా, అమ్మా నేను శాపమీయలేదు. నీకర్మమే అట్లుచేసెను. నామీద కోపపడకుము. అసూయ పడినపడను మనసే చెడుదు మనెను. పిమ్మట, యేనూరు సంవత్సరములు కాగా గ్రుడ్డు పగిలి గరుడభగవానులు వెడలెను. బిడ్డ యెట్లున్నాడని చూచునంతలో ఆకాశమున కెగిరిపోయెను. అట్టిబిడ్డకు పాలీయనగునా. ఆకలి యాకలి యనుచు తిరిగెను. దేవతలు గరుడుని తేజస్సును చూచి అగ్నికి కోపమువచ్చి జగత్తును నాశము చేయుటకు తిరుగుచున్నాడనుకొనిరి. గరుడుడు త్రిమతములకును మంత్రవాదులకును ముఖ్యము. గరుడసేవ యనిన సామాన్య ఉత్సవములకంటెను అధికముగ జనులు సేవించుటకు పోవుదురు. అట్టి గరుడుని చూచి అగ్నియను భీతిచేత దేవతలెల్లరును అగ్నిభగవానుని శరణు పొందిరి. వైరివారలారా నేను అధికముగ ప్రకాశించలేదు. అని అగ్ని చెప్పగా అటులా మీరు కారా అని అచ్చటికి పోయిరి. ఇట్టి తేజస్వియని మంచిమాటలు చెప్పగలచిరి. గరుడుని సర్వావయవములును వేదస్వరూపమని దేవతలు స్తుతించిరి. ఆళవందారు చతుశ్లోకిలో 'వేదాత్మా విహగేశ్వరః' అనిరి. నేను మీదూతన

మీరాయమహతితేజ చేయుదువా యని అగ్ని దేవుడనగా నటులా యముడుగలోచుచున్నాడే ప్రళయకాల యముని బోలియున్నాడే అది చూచి మాకు భీతికలుగుచున్నదే అతడు మా కనుకూలుడై అనుగ్రహింపవలయునే యని దేవ బ్రహ్మ రాజ ఋషులు గరుడుని స్తుతించిరి. అటులా నాతేజస్సును కొంత తగ్గింతునా యని గరుడుడు తన తేజస్సులో ననేక భాగములు దాచి యెంతసహింతురో యంత చూపి సంచరించుచుండెను. ఈసంగతి యిట్లుండగా క్షీరసముద్రమున అమృత మథనమాయెను. వినతకద్రువ లచ్చటికి పోయిరి. క్షీరసముద్రమున బుట్టిన ఉచ్చైశ్శ్రవమను గుర్రమును కద్రువచూచి యీగుర్రము తెల్లగ నున్నదా నల్లగ నున్నదా యనెను. ఏలనే అడిగెదవు. తెల్లగుర్రముకాదా నాకట్లు తోచుచున్నది నీకేమి తోచుచున్నది. యని వినత అనెను. తోకమాత్రము నల్లగానుండునట్లే తోచుచున్నదని కద్రువ అనెను. ప్రొద్దుపోయినందున రేపు చూతమనుకొనిరి. అన్యాయచేత తోక నల్లగనుండిన యేమి సేయుదువని కద్రువ అడుగగా యేమిచెప్పిన నది చేయుదునని వినత అనెను. నాకు దాసినయ్యెదవా అని కద్రువ అడుగగా అవును అటులనే అయ్యెదనని వినత అనెను. తెల్లగుర్రమే కదా యని ఆమె ధైర్యముగా పలికె తోక తెల్లగనుండిన నీవేమి సేయుదువనెను. నేను నీకు దాసినయ్యెదనని కద్రువ అనెను. రేపటికి చూతమని పోయిరి. మరునాడు చూచునప్పటికి తోక తెల్లగ నుండిన నెట్లు అని తలచి కద్రువ తన బిడ్డలగు సర్పములను పిలిచి ఓసర్పములారా మీరు గుర్రముయొక్క తోకలో నల్లవెండ్రుకలవలె నిలువుడు. దూరమునుండి చూచువారికి తోకలో నల్లవెండ్రుకలవలె వ్రేలాడుచుండుడు దూరమునుండి చూచువారికి తోకవలె తోచవలయును. లేకున్న నేను భృత్య నగుదును. అని చెప్పగా సర్పములు యోచించి దీనికై పంతమా, ఒకతెను అన్యాయముగ భృత్యురాలిని చేయించుటవలన పాపముకదా మావలనకాదనిరి. కొన్ని సర్పములు అందుకు సమ్మతించినవి. కద్రువ కోపోద్దీపితముఖయై యిదిపాపమా. నేను తల్లిని. మాతృవాక్యము వేదవాక్యము కదా. నామాట వినని మీకు జనమేజయుని యాగమున పడుడని శాపమిచ్చెదను అని చెప్పెను. తల్లి మాటను వినని పాములకు శాపము వచ్చెను. సమ్మతించిన పాములు తల్లికిమించినదైవము లేదు. పాపమో పుణ్యమో ఆమెకు చేరిన దని తలచి పోయి గుర్రముతోకలోనిలచి వ్రేలాడుచుండినవి. వారు బహుజనులతోడ పోయి చూచునప్పటికి తోకకాటుకవలెనల్లగా నుండెను. ఏమే నిన్న తెల్లగానుండెనే అని వినత అనగా నిన్నటిమాట యేలయిప్పుడు చెప్పుమని కద్రువ అనెను. ఏదో జరిగెనని వినత యనెను అందరును చూచి నల్లగా నున్నదనిరి. చూడుడు పంతము. ఇది దాసిగాకావలదా యని కద్రువ అనెను. వినత దాసి అయెను. గరుడుడు తల్లిని చూచి బహుదినము లాయెనని అరుణుని తోడ్కొని వచ్చెను. గరుడుని ప్రార్థించితిమి. అరుణుడు పుట్టినదానికి ప్రయోజన మేమి యని

దేవతలు యోచించిరి. స్వామి అమృతమును పంచునప్పుడు రాహువుకు సవా ణ్యాయ ఘోగా నేను వాని తెలిపితిని. ఆ కారణముచేత వాడు గ్రహణమువి నన్ను పట్టును. దీర్ఘద్వేషము సహాయమునకు రాకుండగా జగత్తును కాల్చివేసెదను అని సూర్యుడు కోపించియుండెను. కాళ్లులేనందున అరుణుడు తిరుగలేడు. అందుచేత వీని సూర్య రథమునకు సారథిగా కూర్చుండబెట్టుడు. వీని తేజస్సులో సూర్యుని తేజస్సు తగ్గును అని దేవతలు యోచించి యట్లేచేసిరి. దాసియగుటచేత వినత కద్రువను యెత్తుకొనగా గరుత్మంతుడు చూచి అమ్మా యిదేమనెను. నాయనా నేను దాసినగుటచేత దానిని యెత్తుకొనెదను. నీవు నాపుత్రుడవు కావున దాని బిడ్డలను యెత్తుకొనుము అని వినత చెప్పెను. గరుడుడు సర్పములను మోయునా యనిన తల్లివాక్యము గావున ఆహారభూతులయిన వారిని మోసెను. ఇచ్చట పొమ్ము అచ్చట పొమ్ము అని ఆసర్పములు శ్రమపెట్టినవి. సర్పములారా యిట్లు మిమ్ము మోసికొని తిరుగుటకంటెను మీకు యిష్టమయిన యేదయినా నొక కార్యమును అడుగుడు చేసెదను నన్ను విడువుడు అని గరుత్మంతుడడిగెను. గరుత్మంతుడా! యింద్రునియొద్ద అమృతమున్నది. అది కలశము తెచ్చిన మిమ్ము దాస్యమునుండి విముక్తులచేసెద మని సర్పములు చెప్పగా గరుడుడు తల్లిని జూచి అమ్మా బ్రహ్మ యింద్రాదులు నాకు భయపడుచున్నారు. వీరికి భృత్యులుగ నుండుటయా. రేపు అమృతము తెత్తుగా యనెను. నీకు భాగ్యము చేసి పొమ్మని ఆమె యనెను. అమ్మా నీ అనుగ్రహము ఆశీర్వాదము చేసిన చాలును తెచ్చెదను. అయితే పోయినచోట కలహమగును. ఎన్ని దినములనో భుజించుటకేమయిన నున్నదా యని గరుడుడు తల్లి నడుగగా ఆమె కందమూలములు ఎచ్చట నాయనా దీని భుజించి పొమ్ము. సముద్రము మధ్య పెద్ద యూరున్నది. అచ్చట వేటకాండ్రున్నారు. వారు నిషాదులు. భూమికి భారముగ వేలసంఖ్యగా నున్నారు. వారిని భక్షించుము. పృథివికి పరిపాలనము చేసినట్లగును అని వినత చెప్పగా గరుడుడు రెక్కలు విప్పుకొని పోయి యచ్చటచేరి నోరు తెరచుకొని యుండెను. వేగా నూర్లునూర్లుగా జనులు నోటపడిరి. అనేకులు మహాప్రళయకాలమున బయలువెడలిన యముడో యని తోచుచుండెను. అనేకులు తప్పించుకొని పోరాదా యనిన ఊరి తెరవును అరని నోరుగనే యుంచెను. వారు పోవలయునన్న వీనినోటిలోనికే పోవలసియుండెను. వారు యిట్లు వచ్చి నోటపడిరి. వారిలో నొకడు పడెను. అతడు ఉష్ణజలమువలె వేడిగనుండెను అతడు బ్రాహ్మణుడు. అతని తేజస్సును మ్రింగుటకు శాలేదు. పెళపెళ వెలుగు నిప్పును తినిన యెట్లో అట్లు కాల్చెను. అయ్యా నీవు వేటకాడవుకావు. వెలుపల కమ్ము అని గరుడుడు చెప్పగా నన్ను మ్రింగరాదా యని బ్రాహ్మణు డనెను. నేను బ్రాహ్మణుని హింసించను బ్రాహ్మణుని చంపను. వీరిని చంపవలెనని యమ్మ యుత్తరువు. నా ఆకలి తీర్చుకొనుటకు వచ్చితిని విడువుము. అని గరుడుడనెను. నేను అయోగ్యబ్రాహ్మణుడను. అయోగ్యులమధ్య నున్నాను. వీరిలో

నొక తెను పెండ్లాడితిని. ఇట్టినన్ను మ్రింగుమని బ్రాహ్మణు డనగా, నిన్ను భక్షించుటకు వేరు ఫలమున్నది నామర్యాదను నేను చేయవలయును కాన బ్రాహ్మణా పొట్టలో నుండినను క్రింద దిగుము అని గరుడు డనెను. అటులయిన నాభార్యను సహా విడువుము ల్లుండిన నన్ను విడువుము లేకున్న నన్నును మ్రింగివేయుము అని బ్రాహ్మణు డనగా అట్టిదయినను నాకు యోచనలేదు నిన్నుచూచి దాని విడిచెదను. అని గరుడు డనగా వారు దిగిరి. గరుడుడు రెక్కలు విప్పి ఆకాశమున యెగిరి మరల విష్ణుకొని బయలుదేరెను. అప్పటికి పాతిక భాగము ఆకలి తీరగా, గరుడుడు తండ్రియొద్దకేగి నమస్కరించి తండ్రీ అమృతము తెచ్చుటకు పోవలయును ఆకలియున తల్లి వేంటకొండను చూచెను. ఇంకను క్షుద్బాధ తీరలేదు మీ రేదయిన నియుడు అనెను. ఒక వనములో కొలను ఉన్నది. ప్రసిద్ధమయినది. నీవు అచ్చటికిపోయి చూచుచుండుము. అచ్చట నొక తాబేలున్నది. అది యాసగస్సులో తిరుగుచుండును. గట్టున నొక యేనుగు తిరుగుచుండును. దానికిని దీనికిని వైరము. ఓరీ! వారెవరో నీ కెరుంగుదువా, వారు పూర్వజన్మమున విభావసు సుప్రతీకుడు అను అన్నదమ్ములు. వేదవేదాంగపారంగతులు. ధనవంతులు మిగుల స్నేహముగ నుండిరి. స్వల్పకలహము వచ్చి నాభాగము ధనము నిమ్మని తమ్ముడడుగగా భాగించనేలయని యన్న యనెను. నేను నాధనమును మాత్ర మిమ్మని అడుగుచున్నాను. దాని నీయక మ్రింగజూచెదరా యీయుండు అని తమ్ము డనెను. -ఓరి మూర్ఖుడవుగ నున్నావు. యేనుగు జన్మమెత్తుము అని అన్న యనెను. నాదాని నడిగిన శాపమిచ్చుటయా నేను . కాగా [illegible] ఫలమున నీవును తాబేలయి పుట్టుదని తమ్ము డనెను. గరుడా నీవు వీటెను [illegible] యేనుగు పగయుడుగు లనుకొని అకలితీరుగా యనెదవా. అరయేనుగు ఆరుయోజనముల [illegible] యెత్తు పంద్రెండు యోజనముల వెడల్పు గలది. తాబేలు మూడుయోజనముల యెత్తు పదియోజనముల వెడల్పు గలది. (ఈవిషయమై ఆక్షేపణతో [illegible] రాదు. నమ్మికతో వినవలయును.) నీవు వీటిని తిని పొమ్ము అని కశ్యపుడు ఆశీర్వదించి గరుడుని బంపెను. గరుడుడు పోయి చూచి ఒక రెక్కతో తాబేటిని మరియొక రెక్కతో యేనుగును యెత్తుకొని రెండు కాళ్ళ గోరులతో రెంటిని పట్టుకొనెను. రెండును వ్రేలాడుచుండెను. గరుడుడు సముద్రతీరమునకు పోగా అచ్చటనుండిన అనేక వృక్షములకు భయము కలిగెను. మనమీద శ్రమపరిహారమునకు పక్షులు కూర్చుండును. ఇది పెద్దపక్షి. అదిగాక కాళ్ళలో రెండు వ్రేలాడుచున్నవి! మన మెట్లు తాళగలమని వృక్షములు పరస్పరము మాట్లాడుకొనెను. ఒక మర్రివృక్షము గరుడుని పిలచి ఈవృక్షములమీద కూర్చుండ వలదు. నామీద కూర్చుండి తెచ్చుకొన్న దానిని భక్షించి పొండి యనెను. ఆవృక్షము యొక్క ఒకశాఖ నూరుయోజనముల పొడవు కలిగియుండెను. ఇచ్చట కూర్చుండి భక్షించి పొండి యని వృక్షము మహావేగముగ వచ్చు గరుడుని చూచి చెప్పెను.

చెప్పగా తినిభుజింపవలయునే అని సర్పము లడిగెను. స్నానముచేసిరండియని గరుడు డనగా అటులిచ్చుమాట స్వీకరింపవచ్చునా యని సర్పము లడిగెను. నిరాటంకముగ స్వీకరింప వచ్చునని గరుడుడు డనెను. మీతల్లిని విన్నా విడిచితిమి ఇక మీరు పోవచ్చును. పొండి యని సర్పము లనెను. ఆసర్పములు అమృతమును భుజించి ఆమాట చెప్పరాదా. ఇక నీకు సంబంధము లేదని చెప్పి స్నానముచేసి రాగా అమృతము లేకుండెను. ఇంద్రుడు దొంగిలించుకొని పోయెను. గరుడా అమృత మెచ్చటరా యని సర్పములడుగగా నన్నడుగకుడు యిరు పురివి కావలియుంచి పోరాగా లేక నన్నయినను చూచుకొనవలయునని చెప్పరాదా. అని గరుడుడనెను. సర్పము లీమాటవినగనే దర్భలమీదపడి నాకినవి. వాటికి నాలుకలు రెండాయెను. అది గురుతుగ బ్రహ్మ పాములకు నాలుకలు రెండు చేసెను. దర్భకు వాసనయున్నదా తాకిన చెయికోయును అమృత స్పర్శచేత బ్రహ్మ ఆజాతికి గొప్పవస్తువని గౌరవము కలిగించెను అది శ్రాద్ధదినమున ఉప యోగింపబడును. శ్రాద్ధమనగా శ్రద్ధగా చేయునది. అమృతకలశము స్వర్గముచే రెను. గరుడుడు తల్లికి నమస్కరించి అమ్మా నీవు ఆశీర్వదించితివి. తండ్రి ఆహారమిచ్చెను. అమృతమును తెచ్చితిని. మనదాస్యము తీరెను దేవతలకు ద్రోహము లేక అమృతము స్వర్గము చేరెను. పాముల నాలుకలు చీలెను ఇకను యేమయినను చేయుదునా అనెను. ఇక నేమియును చేయవలదు చాలును అని వినత చెప్పెను. శౌనకాదులు-భాగతమును చెప్పుడన గరుడుని సంగతి చెప్పనేల. ఉగ్రశ్రవస్సు- సర్పముల శాపప్రకారమును, వినతయొక్క గౌరవము తగ్గిన సంగతిని, గరుడుడు తెన్నుగని విడుదల చేసికొనదలచి చేసిన కార్యమును చెప్పువారికి వినువారికి విహికాముష్మికములు స్వర్గసుఖము మోక్షము లభించును. అసంశయము. గరుడునికథ వినినను నామము నుచ్చరించినను చాలును. ధర్మ శాస్త్రమును కొంత యోచించి తల్లిమాటను వినక పోయిన సర్పములు అగ్నిలో పడవలసి వచ్చెను. జనమేజయుడు సర్పయాగము చేసెను. నేనును పోయియుంటిని. యాగము ముగిసెను.

(౨) ఆస్తీకుని చరిత్రము.

శౌ—సర్పయాగము మేల జరిగెను. అన్ని సర్పములును పడెనా ఎవరును వలదనలేదా. ఉ. అనేక సర్పములను అగ్నిలో వేయగా ఆస్తీకుడను బ్రాహ్మణుడు వచ్చి వలదనెను. నిలిపిరి. మంచియోచనగలసర్పములు బ్రతికెను. శౌ-సరి యాగము నిలిపిరా. ఆయా స్తీకుని సంగతి చెప్పుడు. అతడెవరు ఎట్లు పుట్టెను. ఉ. ప్రమతియను తనపుత్రునికి ఆస్తీక పురాణమును చెప్పెను. ఋరుచేత ప్రార్థింపబడి ప్రమతి చెప్పినటుల చెప్పెదను. శౌ. యరు యెవరు. ప్రమతి యెవరు. ఉ. బ్రహ్మకు భృగువు, భృగువుకు చ్యవనుడు, అతనికి

ప్రమతి, ఋతనికి రురు. రురుకు శునకుడు, శునకునకు శౌనకుడు కుమారులు. విశ్రా
శ్రావకుడు, శా. భృగుపుత్రునికి చ్యవనుడని పేరెల కలిగెను. ఉ- భృగువు భార్య పులోమ
అనునామె. భృగువు స్నానమునకు పోయియుండగా పులోముడను రాక్షసుడాయామెను
యీడ్వనారోభించి నాకు సంబంధమున్నది. నేను మొదట పెండ్లాడ దలచితిని అని
చెప్పగా యెవరెరుంగుదురని ఆమె అనెను. అగ్ని యెరుగును అని రాక్షసు డనగా ఆతడు
అగ్ని నడిగెను. అగ్ని ఔనవనెను. తోడనే వాడామెను యెత్తుకొనిపోయెను. ఆమె గర్భవతిగ
నుండెను. నాతల్లిని ఒకడు పట్టుటయా యని గర్భమందుండిన శిశువు క్రిందదిగెను.
కోటిసూర్యోదయమయినట్లు ప్రకాశించెను. రాక్షసుడు భస్మమాయెను. ఆబిడ్డకు చ్యవ
నుడు అనగా యెట్లుపుట్టాలయునో అట్లుగాని పుట్టినవాడని పేరు కలిగెను. రాక్షసుడు
అడవిలో పడిభస్మముకాగా పులోమ బిడ్డను యెత్తుకొని దైవమా యిట్లు కావలయునా,
అని యేడ్చెను. ఆమె బ్రహ్మదేవుని కోడలగుట చేత యిట్టివారింట బడితినని ఆమె నొచ్చు
కొనువని సమాధానపరచుటకై బ్రహ్మవచ్చెను. ఆమె కన్నీరు తుడుచుకొను
చుండెను. ఆమె యేడ్వగా ఆకన్నీరొక నది అయెను. బ్రహ్మదేవుడు దానికి వధూసర
నదియని పేరుపెట్టెను. విచారించగా ఆమె జరిగినది చెప్పెను బ్రహ్మదేవుడు అగ్నిని
పిలిచి నీవు రాక్షసునితో నట్లుచెప్పితివా యని అడిగెను. ఔనని అగ్ని చెప్పగా
వెర్రివాడా సత్యమున ప్రాణములకు హాని వచ్చునో అదియేను సత్యమని యెట్లు చెప్పవచ్చునా.
స్త్రీలవిషయమున నిజము చెప్పనము భార్యతోను సరసము చెప్పరాదు. భార్యతో సంక్రో
మముగ రహస్యము చెప్పిన యెల్లవారికి తెలియును అనర్థము వచ్చును. వివాహకాలమున
నిజము చెప్పరాదు. అట్లుచెప్పిన పెండ్లియే నిలువదు. ప్రాణాపద కలిగినపుడు అస
త్యము చెప్పవచ్చును. ఇది పాపము కాదు. నీవు సకల శాస్త్రములు తెలిసినవాడవు నీవలన
ధర్మశాస్త్రములు జరుగుచున్నవి. ఇట్టినీవు ఆయన లేనిపనులు చేసిన వానికి అడ్డపడక
యెత్తుకొని పోనీయ నగునా నీకు శాపమిచ్చెదను. నీవు యాగములకు ఉపయోగపడు
చుండుటయే గాక శవములను, అశుద్ధపదార్థములను భస్మము చేయవలయును. అగ్నీ
ఆబిడ్డ క్రిందపడకుండిన వాడామెను యేమిచేసియుండునో అని శాపమిచ్చెను. చింత
చేత అగ్ని అదృశ్యుడాయెను. ఇక హోమాసన మెక్కడిదని దేవతలు బ్రహ్మలో
చెప్పిరి. దేవతలారా అగ్నిని అగుపడ మనెదను అతడు శవములను దహించిననేమి,
అట్టి అగ్నికి హోమాసన మీయుడు. అతడు సర్వభక్షకుడయినను దోషములేదు అని
బ్రహ్మదేవుడు దేవతలతో చెప్పి, అగ్నినుద్దేశించి అగ్నీ నీవు సమర్థుడవు. నీకు దోషము
లేదు అనిచెప్పెను అట్లు పుట్టినవాడు చ్యవనుడు. అతని భార్య సుకన్య. వారికి ప్రమతి
పుట్టెను. అతనికి ఘృతాచియను భార్యయందు రురుపుట్టెను స్థూలకేశుడను ఋషి
తపము గావించుచుండెను. విశ్వావసు మేనకచేరగా నొక యాడుబిడ్డ పుట్టెను. వారా
శిశువును యీయాశ్రమమున వేసిరి. స్థూలకేశుడు నదీతీరమున బిడ్డను చూచి ఆశ్రమము

నకు తీసికొని పోయెను. ఆమె మహా రూపలావణ్యశాలినిగ నుండినందున ప్రమద్వర అనగా స్త్రీలలో హెచ్చైనదని ఆయన పేరుపెట్టెను ఆమెను రురు కిమ్మని ప్రమతి విశ్వావసు నడుగగా అతడు యిచ్చెదననెను. రురు,ఆమెయందు మిగుల మోహము గలవాడయి శీఘ్రమున వివాహము కావలయునని తలచి యుండెను. ప్రమద్వర చెలుల తోడ విహరించుచు ఒకచోట పాము ఉండుట తెలియక త్రొక్క ఆపాము కరువగా చచ్చిపడెను. అపుడు స్థూలకేశుడును యితర ఋషులును యేడ్వనారంభించిరి. రురు తనకిక నెవరును వలదని అడవికిపోయి దుఃఖించుచుండెను. ఇంద్రుడు పంపగా నొక దేవదూత వచ్చి సంగతిని విచారించెను.రురు సంగతిచెప్పి యేడ్చెను. ఏమికావలయునని దేవదూత అడుగగా ప్రమద్వర లేచిన బాగుగ నుండు నని రురు చెప్పెను. దానికి ఆయుస్సు లేదు. తండ్రి గొప్పవాడు. లేపుటకు న్యాయములేదు. నీఆయుస్సున అర్థమిచ్చితివేని అది బ్రతుకును అని దేవదూత చెప్పగా రురు ఉదకధారాపూర్వకముగ ఆయుస్సు నిచ్చెను. అతడు యిచ్చితినని చెప్పగనే ఆమె లేచినట్లు లేచెను. పెండ్లిచేసిరి. వారు సుఖముగ నుండిరి. నేను బ్రహ్మదేవుని సంతతివాడను. నాభార్యను పాము కరువ నగునా. సర్పముల జాతినంతయును నాశము చేసెదను అని రురు అట్లే చేయనారంభించెను. ఒకనాడొక వయసుచెల్లిన హానిచేయని నీటిపామును కొట్టపోగా నది నన్నేల కొట్టెద వనెను. అన్ని పాములను చంపివేయు చున్నానని రురు చెప్పగా, అటులా నన్నుమాత్ర మనుకొంటివి కారణమేమి నీవు తేజోమయుడవు. బ్రాహ్మణుడవు సువ్రతుడవు అనెను. ఒకపాము నాకు పరమ ప్రీతి పాత్రమైన స్త్రీయెడ అపరాధము చేసెను అని రురు చెప్పెను. ఇట్లు మాటలాడు చుండిరి.కొట్టలేదు. ఇంతలోపల పాము శరీరము పోయి పళపళ ప్రకాశించెను. నీవెవ రవని రురు అడుగగా నేనటుల కరచు పామునుగాను. నీభార్యను చంపినసర్పజాతిలో పుట్టినందున నాకును చావు వచ్చెనా. నాకు శాపము పోవుకాలము వచ్చెను. మంచి జన్మము వచ్చుకాలము ఆయెను. కావుననే మీయెదుట పడితిని అని పాము చెప్పెను. ఇంతలోపల శరీరముపోయి పళపళ ప్రకాశముతో ఆకాశమున నిలచి నీదర్శన భాషణ ములచేత యిటుల మంచిదేహము లభించెను. సర్పజన్మము పోయెనే అని స్తుతించెను. ముందు నీవెవరు అని రురు అడుగగా, నేను సహస్రపాదుడు అనువాడను. ఖగముఖుడు నేను స్నేహితులము.నాసఖుడు అగ్నిహోత్ర గృహములోనుండగా నేను కసవుతో చుట్టి పాము అంటిని. అతడు యేకాగ్రచిత్తుడై యుండగా పాముని వేసితిని. అతడు భయపడి మూర్ఛనొందెను. ఓరీ నీవిటు లేలచేసితివి. పాము అగు మనెను నేను కరచు పామును వేసితినా అనగా నీవును కరువని పాము అగు మని అతడనెను. ఖగముఖుడు జ్ఞానదృష్టిచేత చూచి నేను శాపమిచ్చితిని. పాము కావలెను. భృగువంశ ములో ప్రమతికి రురు పుట్టును. వారి దర్శనముచేత శాపవిమోచనమగును, అనిచెప్పెను.

ఖగముఖుడను మహర్షి చెప్పిన రురు నీవేను నీదర్శనముచేత దివ్యదేహము లభించెను.
నీఉపకారము. ఒక సంగతి చెప్పెదను వినుము. ఇకనీవాదు చంపకుము. జనమేజయుడు
పాములను హింసించుచుండగా, ఆస్తీకుడను బ్రాహ్మణుడు వచ్చి యీ అకార్య
మేమిరా వలదనెను. నీవు బ్రాహ్మణుడవుగ నుండి యిట్లు అకార్యము చేయు
కుము అని అతడనెను. ఆస్తీకు డెవడు అని రురు అడుగగా నాకు సావకాశము లేదు.
మీతండ్రి నడుగుము అని అతడు పోయెను. రురు తండ్రియొద్దకు వచ్చి సంగతిచెప్పి
సర్పయాగము సంగతి చెప్పు డనెను. సర్పములకు ఆపద యేర్పడగనే సర్పజాతిలో
పుట్టిన శేషభగవానుడు యోచించి వీరిని విడిచి భూమిని ధరించుటకు యేర్పడెను. తల్లి
యగు కద్రువ అకార్యము చేయుడని చెప్పెను. అందుకు సమ్మతించిన సర్పములకే
హానికలుగ లేదు. న్యాయమును చెప్పిన పాములకు కష్టము వచ్చెను. ఇందుకై సర్పము
లన్నియూ చింతించుచుండగా, యేలాపుత్రుడను వయసుచెల్లినపాము ఒక కథ చెప్పెద
ననెను. అకార్యమగుటచేత యీకార్యమును చేయుమని కొన్ని సర్పములు చెప్పినవి.
అట్టి వారికేల కష్టము వాటిల్లెనని దేవతలు బ్రహ్మనడిగిరి. భగవత్సంకల్పము. సర్పములు
అధికమాయెనని అట్లు యేర్పాటు చేసితిని అని బ్రహ్మచెప్పెను. కొన్ని సర్పములు
చెడ్డవిగ నుండును. కొన్ని మంచివిగ నుండును. యాగమునిన యోగ్యసర్పములు కూడ
పోవునే అని దేవత లడిగిరి. సర్పములన్నియు మడియువని తలపకుడు. అందుకు
పరిహార మేర్పడును. జరత్కారుడను మహర్షి ఆపేరుగల దానినే పెండ్లాడబోవు
చున్నాడు. ఆనాగకన్యకు ఆస్తీకుడను బిడ్డ పుట్టును. ఆమహాబ్రాహ్మణుడు పోయి
చెప్పును. యోగ్యసర్పములు బ్రతుకును అని బ్రహ్మచెప్పెను అని యేలాపుత్రుడు
చెప్పగా, సర్పములన్నియును వాసుకియొద్దకు పోయి, నీ చెలియలగు జరత్కారువు
జరత్కారుడను మహర్షికిమ్ము. పుత్రుడు కలుగునట. క్షేమము కలుగునట.
అనిచెప్పిరి: మిగుల సంతోషము. మనవారికి యిట్లు వచ్చెనే యని దుఃఖించుచుంటిని.
ఆయన కన్యను అడుగు వంతలోపలనే యిచ్చెదను అని వాసుకి చెప్పెను. జరత్కారు
అనగా కామాదుల కలిగించి హింసించు శరీరమును కృశింపచేయువాడని యర్థము.
వాసుకి వారిని వెతకుచుండెను. జరత్కారు బ్రహ్మచారి. ఆయనకు పెండ్లాడుటకు
యిష్టములేదు. సర్వదా వేదాధ్యయనము చేయుచుండును. సదా సంచారము చేయు
చుండును. ఆయనకు భయమే లేదు. నేను నాశరీరము దీని కేమివచ్చునో అని శరీరాభి
మాన ముండినకదా భయముండును. జాగ్రదవస్థలో భయము. స్వప్నములో కొంచ
ముండును. గాఢనిద్రలో పాము పైబడినను భయముండదు. భగవద్గీ 2 అధ్యా 4 శ్లో॥
చెప్పినటుల నారొుక్క అను మాత్రాస్పర్శపోయిన సుఖదుఃఖములు ఉండవు. నిద్రలో
వలె యితర కాలములందును భయముండరాదు. జరత్కారుడును అట్లే నిర్భయముగ
తిరుగుచుండెను. మనసా పెండ్లియును ఉత్సాహమైనను లేక జితేంద్రియుడై జితక్రోధుడై

సంచరించుచుండెను. అతడు తన పితృదేవతలను చూచెను. నాయనా మావంశమునకుండు నీవు పెండ్లాడవలదా అది అకార్యము కాదు. ఎచ్చటనైనను కన్యాన్వేషణము చేయుము అని వారు చెప్పిరి. గొప్ప సంవాదమైన పిమ్మట వారి ఆజ్ఞానుసారముగ పెండ్లాడుటకు జరత్కారు తీర్మానించుకొని సంచరించుచుండెను. వాసుకి అచ్చటచ్చట నుంచియుండిన సర్పములు వారిని కనుగొని వాసుకితో చెప్పిరి. భగవద్గీత 10 అధ్యా 28 శ్లో. సర్పములలో వాసుకి నేననియు, 29 శ్లో. నాగములలో ఆదిశేషుడు నేననియు, స్వామి చెప్పెను. ఒక తలగలవి సర్పములనియు, అనేక తలలు గలవి నాగములనియు రామానుజ భాష్యము. ఒక తలగల పాములలో శ్రేష్ఠుడైన వాసుకి జరత్కారు నుద్దేశించి ఓమహర్షీ నాచెలియ లున్నది. పరమ రూప లావణ్యశాలిని. ఆమెను తాము పెండ్లాడవలయును. సర్పములకు మేలు కలుగును. అంగీకరించవలయును. అని చెప్పెను. నీ చెలియలిని పెండ్లాడవలయునా. నీ చెలియలి పేరేమి అని జరత్కారు అడుగగా ఆమెపేరు మీపేరేను. మిగుల యోగ్యురాలు మహాతపస్విని మీకు తగినదేను అని వాసుకి చెప్పెను. సరి ఆదినాగకన్య సాధ్వి పెండ్లాడవలయును అని జరత్కారు తలచి నాకు వివాహేచ్ఛ లేదు. పితృదేవతల ఆజ్ఞచేత సమ్మతించుచున్నాను. నాకు ద్రవ్యార్జన చేయుటకు వలనుపడదు. మీయింటి అల్లుడుగను దానికి భర్తగను నుండెదనుగాని భోజన విషయము నాకు తెలియదు అది నీభారమేను అని చెప్పెను. మిమ్ము ఆమెను మీసంతతిని కాపాడెదను అని వాసుకి చెప్పెను. మరియొక సంగతి. నాకప్రియకార్యము చేసినచో విడిచి పోదును అని జరత్కారు చెప్పగా, అటులే చేయుడు. నేనామెకు చెప్పి సరిపరచెదను మీరిందుకు అంగీకరింపుడు అనిచెప్పి వాసుకి జరత్కారును చూపెను. కాంతా నిన్ను భరించునదంతయును నీయన్నరేను. నీవు నాకప్రియముగ నడిచిన నిన్ను విడుతును. అట్టి ఒక్క కార్యము సంభవించినను విడుతును అని ఋషి చెప్పగా ఆమె గడగడ వడకుచుండెను. మిగుల జాగ్రతతో నుండెదను. ఒక అప్రియమైనను జరుగదు. తాము వివాహమాడుడు అని వారు చెప్పగా మహాధర్మాత్ముడగు నతడు విధిప్రకారము పెండ్లాడి గృహస్థాశ్రమి యాయెను. పతి ఎట్టివాడైనను అతని దైవమని భావించి ఉపచరించవలయునని శాస్త్రము చెప్పుచున్నది. జరత్కారు వాస్తవముగ మహాసాధ్వి గాన శాస్త్రోక్తముగా నడుచును. అందునను భర్త ఆజ్ఞాపించినందున మిగులజాగ్రతతో నడచుచుండెను. ఒకనాడాయన శ్రమగనున్నదని భార్యతొడలో పరుండెను. సర్పముల పితృదేవతల కార్యార్థమై గర్భధాన మాయెను. ఇక శిశువు తనంతట జనించును. సర్పములను కాపాడును. దీనిని కట్టుకొని శ్రమపడనేల అని తలచి జరత్కారుడు శ్రమపడినట్లు చూపెను. అహా అవశ్యము పరుండుడు భాగ్యమని ఆమె చెప్పగా ఆయన భార్యతొడలో పరుండి నిద్రించుచుండెను. సూర్యాస్తమయ మగు కాలముకాగా, అయ్యో, యీయన మహా అనుష్ఠాని.

ఒక్కనాడును సంధ్యావందనాదులు తప్పలేదు. లేపకున్న దేమగునో అని జరత్కారు తలచి భర్తను లేపెను. లేపగా ఆయన నిదురలేచి భార్యను జూచి, జరత్కారూ! మన ఏర్పాటుప్రకారము నీవు యిచ్చట నొక క్షణమైన నుండ న్యాయములేదు. నీవు నాకు అప్రియకార్యము నొనర్చితివి. మిగుల పరిశ్రాంతుడనై మంచినిద్ర పోతిని. అట్లుండ నీవు లేప నగునా. ఆతప్పుకై నన్ను విచారించువాడు విచారించును. సూర్యాస్తమయ మగువరకు లేపవలదంటిని కదా. నేను లేచువరకు సూర్యాస్తమయ మగునా. అస్తమించ డని నిద్రించితిని. వానికి అంతధైర్యమా. నీకు నాయోగ్యత తెలియలేదు. అని పోవుటకు యత్నించెను. పోవలదు యిచ్చటనే ఉండు డనుటకు న్యాయములేదు. కాన జరత్కారు భర్తను వేడుకొనెను. నేను తమ మహిమ తెలియనిదానను. గర్భాధానము చేసిన బాగుగ నుండుననెను. జరత్కారు భార్యను పిలిచి గర్భమును స్పృశించి గర్భాధానము చేసితిని. గర్భస్థుడు మావారిని మీవారిని కాపాడు ననెను. మా అన్న తమ్ముల పట్టినది సంతతి లేకద. అదికావలెనే అని జరత్కారు అనగా నీవు గర్భము దాల్చితివని ఆయనచెప్పెను. అయినట్లు తోచలేదే యని జరత్కారు అనెను. నీ కడుపున బిడ్డ పుట్టిన మీవారికి క్షేమము కలుగునా యని ఆయన అడుగగా అందునకేకద పెండ్లియని ఆమెచెప్పెను. నీ కడుపున పరమ ధర్మాత్ముడును వేదవేదాంగ పారంగతుడును అగ్నివలె ప్రకాశుడును వేదాంతియు, మహాజ్ఞానియు నగువా డొకడున్నాడు. వానినందుకొని సకల కార్యములు నడుపుకొని క్షేమము నొందుడు అనిచెప్పి జరత్కారుడు పోయెను. మాటప్రకారము విడిచిపోయెనని యెంచి, వాసుకి చెల్లెలిని కాపాడుచుండెను. ఆమె గర్భము పెరిగి సంపూర్ణమై ప్రసవకాలమై ప్రసవమాయెను. మగశిశువు జనించెను. ఆబిడ్డను చూడగా మనుష్య శిశువుగా తోచలేదు. భయమును తొలగించునని తలచిరి. పితృదేవతలకు ఆనందము కలిగించువాడు. మాతృకుల సంరక్షకుడు. ఆబిడ్డకు ఆస్తీకుడని పేరుంచిరి. భార్య భర్తను ప్రార్థించగా అస్తియని ఆయన చెప్పెను. అస్తి (ఉన్నది) యని చెప్పబడి అనుగ్రహింపబడినవాడు గాన ఆస్తీకుడని పేరుపెట్టిరి. వారు వాసుకి యింట నుండిరి. దేవతాశిశువువలె తోచుచుండిన ఆబిడ్డకు దిన దినమునకును తేజస్సు వృద్ధియగుచుండెను.

అర్జునుని కొడుకగు అభిమన్యుని పుత్రుడు పరీక్షిన్మహారాజు. అతడు భగవంతునికి మిగుల ప్రీతిపాత్రుడు. అర్జునుని మనుమడు అభిమన్యుని కొడుకు అనగా స్వామికి ప్రీతిపాత్రుడవనేల. అనగా శుకుడు భాగవతమును చెప్పునపుడు నవమస్కంధము కడపట ఆయా అవతారములను చెప్పుచువచ్చి కృష్ణావతార సంగతి పదిశ్లోకములలో చెప్పి ముగించెను. అందరి సంగతులు విస్తరించిచెప్పి, మాస్వామి సంగతి సంగ్రహముగ చెప్పెదరా యని పరీక్షిత్తు అడిగెను. అదియేమి అన్ని యవతారములను చెప్పునపుడు ఊరకుండి కృష్ణావతారమును మాత్రము అధికముగ చెప్ప మనుచున్నావని శుకుడు అడుగగా, ఇది

ప్రత్యేకమైన సంగతి. ఈస్వామి మా పితామహులకు కావలసినవాడు. భీష్మద్రోణులను తిమితిమింగిలములతో గూడిన దుర్యోధనాదులను సముద్రమును కృష్ణుడను ఓడచేత అనాయాసముగ దూడకాలి అడుగుక్రింద నిలుచు జలమునువలె శ్రమలేక దాటిరి. అని పరీక్షిత్తు అనెను. వారు దాటిరి. నీకేమి యని శుకుడడుగగా నాకు వారికంటెను అధికము. పాండవులు పుట్టి పెరిగి కష్టపడి ఆయనవలన మేలొంది, వివేకముకలిగి స్వామియెడ ప్రీతిగలవారైరి. నన్ను గర్భములోనె కాపాడెను స్వామి. నాకు మిగుల స్వాంతము అని పరీక్షిత్తు అనెను. ధర్మరాజ పట్టాభిషేకానంతరము కృష్ణుడు తనపురమునకు బోవనెంచి ఉద్ధవ సాత్యకులతోడ రథమునెక్కి పయనమాయెను. పాండవుల వంశనాశనము చేయుటకై అశ్వత్థామ అస్త్రప్రయోగము చేసెను. గర్భిణియై యుండిన విరాటరాజు కూతురగు ఉత్తర ఆయస్త్రమును జూచి భయపడి తత్క్షణము పరుగున కృష్ణుని సమీపమునకు వచ్చి బాగుగ కాలియుండిన అస్త్రములు గర్భమున ప్రవేశించుటచేత గర్భమున నేమో వ్యాకులముగ నున్నదనియు గర్భస్థుడగు బాలుని రక్షింప నీవు వినా రక్షకులు లేరనియు, తన గర్భస్థునే పాండవులు నమ్మియున్నారనియు, అందుచేత నీవే కాపాడవలయు, ననియు కృష్ణుని వేడెను. ఉత్తరగర్భస్థుడగు శిశువును చుట్టిచుట్టి వచ్చు అస్త్రమును సర్వాంతర్యామియైన కృష్ణపరమాత్మ అడ్డపడుచు ఆశిశువుకు అంగుష్ఠమాత్రుడై, సుందర రూపుడై నీలమేఘచ్ఛాయుడై పీతాంబరధారియై ప్రకాశమానుడై దివ్యాభరణాయుధుడై దగ్గర మెలగుచు, సహస్రకిరణుడు మంచును బోగొట్టునట్లు ఆ బ్రహ్మాస్త్రమును నాశముచేసి ఆశిశువును రక్షించెను. తన్ను గాపాడ యత్నించినవాడెవ్వడని ఆగర్భస్థుడు పరీక్షించినందున ఆశిశువుకు పరీక్షిత్తని పేరు కలిగెను. ఈరీతిగ పరీక్షిత్తు భగవదనుగ్రహముచేత గర్భములో కాపాడబడి జన్మించి పెరిగి కలిని నిగ్రహించి రాజ్యమేలుచునపుడు, ఒకనాడు వేటకుపోయి అనేక దుష్టమృగములను సంహరించి ఒకజింక తప్పించుకొనిపోగా దాని వెదకుచుపోయి శమీకమహర్షిని జూచి మునీంద్రా జింక యెచ్చట పోయెనని అడుగగా ఆయన సమాధ్యవస్థలో నుండుటచేత బదులాడలేదు. పరీక్షిత్తు అందుచేత కోపముగలవాడై అతని మెడలో మృతసర్పమును వేసిపోయెను. అతని పుత్రుడు శృంగి యీసంగతి తెలిసి తన తండ్రిస్థితికై దుఃఖించి యిట్టి పాముచేతనే పరీక్షిత్తు ఏడుదినములలో మృతుడగునని శపించెను. శమీకుడీ సంగతిని విని తనపుత్రుడు దేవస్వభావమును నెరుగక యిట్టిదారుణ కృత్యము చేసినందుకును, పాండవుల మనుమడును చక్రవర్తియు, కలిని జయించినవాడును నగు పరీక్షిత్తునకు కలిగిన గతికిని చింతించి, జాగరూకుడై బ్రహ్మజ్ఞానమును సంపాదించుటకై పరీక్షిత్తుకీసంగతిని గౌరముఖునితో చెప్పిపంపెను. మహాత్ముల కపరాధము చేసి చచ్చుటకు వ్యథకలిగినను పరీక్షిత్తు తన మరణమునకు సంతోషించి కుమారుడగు జనమేజయునకు రాజ్యమొసగి తనకుగల ఏడుదినములను హరికథలతో గడపి సుదినములుగ నుండవల

యేమనియు, తన్ను ముందు కాపాడిన పరమాత్ముడే యిపుడును కాపాడగలడనియు నెంచి గంగాతీరమున జలమునందే దివ్యసౌధము కట్టించి యందు సర్వసంగ పరిత్యాగుడై ప్రాయోపవేశము చేసెను. ప్రాయోపవేశమనగా ఆత్మత్యాగముకొరకు నిద్రాహారములు విడిచి పడియుండుట. పరీక్షిత్తు ప్రాయోపవిష్టుడగుట నెరిగి పదునారు వేల ఋషులు తీర్థయాత్రచేసి అచటికి వచ్చిరి. భగవత్ప్రేరణచేత శుకుడును వచ్చి పరీక్షిత్తుచేత ప్రార్థింపబడి భాగవతము నుపదేశించి జాగరూకుడవై భగవద్ధ్యానము చేయుమని చెప్పి వచ్చియుండిన మహర్షులతోడ వెడలిపోగా, పరీక్షిన్మహారాజు ధ్యానము చేయుచు కూర్చుండి యుండెను. శృంగి శాపము ననుసరించు తక్షకుడు పోవుచుండెను. పోవునపుడు మార్గములో కశ్యపుని సంధించి యెచటికి పోవుచున్నావనగా, పరీక్షిత్తును కాపాడబోవుచున్నానని అతడనెను. నావంటివాని కరచిన కాపాడగలవా, నీశక్తి చూపుమనగా, తక్షకుడొక గొప్పవృక్షము కరచి భస్మముచేయగా, కశ్యపుడు మంత్రోచ్చారణచేసి వృక్షమును యెప్పటియట్లుచేసెను. తక్షకు డాశ్చర్యమొంది, అయ్యా ఆరాజు నీకు బంధువా కాపాడ కారణ మేమనగా కొంతద్రవ్యాశచేత గావబోవుచున్నానని కశ్యపుడనెను. తక్షకుడు రాజిచ్చు ధనముకంటెను అధికధన మిచ్చెదను, నాకార్యమునకు భంగముగ రావలదనిచెప్పగా, భగవత్ప్రేరణచేత కశ్యపుడు సమ్మతించెను. అర్జునుని మనుమడగు పరీక్షిత్తు యింకకాలము నుండరాదనియే భగవత్సంకల్పము. తక్షకుడు బ్రాహ్మణరూపముతో లోపలపోయెను. బ్రాహ్మణ సన్నిధానమున తన ప్రాణము పోవుట శ్రేయమనియెంచి, పరీక్షిత్తు ఆబ్రాహ్మణుడుతనయొద్దకు వచ్చుట కంగీకరించెను. కపటబ్రాహ్మణుడు పండునీయగా రాజు దాని వాసనచూచెను. ఆఫలమును ఛేదించుకొని యందుండి యొక చిన్నక్రిమి వెలుపలవచ్చెను. రాజు దాని త్రోయగా నది పెద్దసర్పమై యతని గరచి గొంతుకు చుట్టుకొనెను. తక్షకుని విషాగ్ని చేత పరీక్షిత్తుదేహము భస్మమైపోయెను. అపుడు పుష్పవృష్టిగురిసెను. దేవదుందుభులు శబ్దించినవి. అప్సరస లాడిరి. [illegible] పాడిరి. బ్రహ్మ దేవతలు మహర్షులు ఆశీర్వాదములు చేసిరి. ఆపరీక్షిత్తుకు మద్రవతియందు కలిగినవాడు జనమేజయుడు. మంత్రు లతనికి పట్టాభిషేకము చేసిరి. జనమేజయునికి కాశీరాజపుత్రికను వివాహము చేసిరి. ఆయన భార్యయగు వపుష్టతోడ గృహస్థాశ్రమిరై రాజ్యపరిపాలనము చేయుచుండెను.

ధౌమ్యుడను ఋషికి ఉపమన్యుడు, ఆరుణి, వేదుడు, అను ముగ్గురు శిష్యులుండిరి. వారు సరియైన శిష్యులు. శాంతుడనగా శిష్యుడు. ఛత్రమును స్వభావముగ గలవాడు. గురువుసహా మనుష్యుడే యగుటచేత అతనియందును దోషము లుండవా. గురువు అధికముగ చదివినవాడు. శిష్యుడు చదువనివాడు. గురువుయొక్క దోషములను గమనించరాదు. భగవద్గీత 14 అధ్యా॥ 20 శ్లోకమట్లు పరమాత్మప్రస్తవము. అని టీకకెక్కిన [illegible]

వాడు. వాని చెప్పినట్టి ఆచార్యునియొద్ద శుశ్రూష చేయుచుండవలయును. సర్వదా శ్రవణము చేయుచుండవలయును. అగుణములుండిన విచారించరాదు. అజ్ఞానాంధకారమును పోగొట్టుమని వచ్చితివి. అది తగ్గిన పోవచ్చును అని తలపవలయును. అట్టివానికి రెట్టిది అనాయాసము. ధౌమ్యునియొక్క ముగ్గురు శిష్యులలో నొకడగు వేదుడు జ్ఞాని. అతనికి శిష్యులుండిరి. వారిలో నొకడు ఉదంకుడు. అతడు గురుదక్షిణ నిచ్చెద ననెను. వలదని గురువనగా విద్యఫలించదని శిష్యుడనెను. వేదుడు భార్య నడుగగా ఆమె పౌష్యరాజభార్య కమ్మలను అడిగెను. ఉదంకుడు రాజింటికిపోగా రాజదర్శనమాయెను. ఏమికార్యార్థమై వచ్చితిరని రాజడుగగా ఉదంకుడు సంగతిచెప్పెను. సరి అంతఃపురమునకు పోయి తీసికొనుడని పౌష్యుడనగా అతడు ఆమెదగ్గర పోయెను. దర్శనము కాకుండెను. అతడు రాజుతో చెప్పగా అశుద్ధముగ వచ్చితిరా యనెను. ఒకదాని నోట వేసికొని ఆచమనము చేయలేదని ఉదంకు డనెను. (ఇందుచేత ఆచారమున జాగ్రతతో నుండవలయు ననియు, పతివ్రతా స్త్రీలు మహాత్ములకంటెను హెచ్చనియు తెలియుచున్నవి.) ఉదంకుడు శుచిగాపోయి అడుగగా ఆమె కుండలములను తీసి యిచ్చెను. అయన వానిగొని పోవునపుడు జలస్పర్శకయి పోగా తక్షకు డాకుండలములను పాతాళమునకు తీసికొని పోయెను. ఉదంకుడు తన దండకాష్ఠముతో భూమిని త్రవ్వుచుండగా యింద్రు డాతని గురుభక్తికి మెచ్చి వజ్రాయుధమును కొనలో చెక్కెను. ఆయన పాతాళమునకు పోయి సర్పములను స్తుతించెను. కుండలములు రాలేదు. అతడపుడు గురుపాదస్మరణ చేయగా అశ్వముమీద నొకపురుషుడు వచ్చి సంగతి నడిగెను. ఈయన సంగతిచెప్పి రేపటిదినము చేరవలయున నెను. వచ్చిన పురుషుడు గుఱ్ఱమునోట ఊదుమనగా ఉదంకుడట్లే చేసెను. అశ్వము నోటినుండి అగ్నిజ్వాలలు పొగయును వచ్చెను. ఇంద్రసఖుడును వృష్టికి అభిమానియునగు పర్జన్యుడు సహాయము చేసెను. పాములకు నిప్పు పొగ యనిన సరిపడదు. అగ్ని పాతాళమును కాల్చగా కుండలములు తెచ్చియిచ్చిరి. రేపటిలోపల పోయి చేరమని అతనికిలోచనగాయీగుఱ్ఱముమీద కూర్చుండి కన్నుమూసికొనుమని ఆపురుషు డనెను. ఉదంకుడట్లే చేయగా గురునింట పోయిచేరెను. నాడే వ్రతదినము. శిష్యుడు యింకను రాలేదు అనుచు శాపమీయబోవు చుండగా పోయిచేరెను. కుండలములను గైకొని అనుగ్రహించి పంపిరి. తక్షకుని వలన గదా యింత కష్టపడితిని వీనికి తగునట్లు చేయవలయును అని ఉదంకునికి తోచెను. తోచనే పోయి జనమేజయుని చూచి, దుష్టనిగ్రహము శిష్టపరిపాలనము చేయవలసినవాడు రాజుకదా. భగవద్గీత 3 అధ్యా॥ 2 శ్లో॥ వలె రాజు స్వధర్మమును చేయవలయును. ఇంద్రద్యుమ్న మహారాజు స్వధర్మమును విడిచి పరధర్మమయిన తపముగావించగా గజజన్మమెత్తెను. రాజా నీకు సకలకల్యాణగుణము లున్నవి. పితృభక్తిమాత్రము లేదు. తక్షకుడు మీతండ్రిని చంపెనుకదా. దానికి ప్రతిక్రియ చేయవలదా. అపుడే పితృఋణము తీరును

అనెను. ఏమిచేయవలయునని జనమేజయుఁ డడుగగా తక్షకుని పట్టవలయును. శిక్షించ వలయును అని ఉదంకుడు చెప్పెను. రాజు మంత్రుల నడుగగా వారు పరీక్షిన్మహా రాజు యొక్క సంగతినంతయు చెప్పిరి. మీరిచ్చట నుండరె తక్షకునికిని కశ్యపునికి జరిగిన సంవాదమును అటుపైని సంగతియును మీకెట్లు తెలిసినని రాజడుగగా మీరడుగునది యుక్తమైనమాట. తక్షకుని విషముచేత ఆచెట్టు పడునపుడు కట్టెలు కొట్టుకొనుటకై ఒకమనిషి ఆచెట్టుమీద నుండి మృతినొంది మరల వృక్షముతోడ లేచెను, అతడే సంగతి చెప్పెను అని మంత్రు లనిరి. సరి మంత్రులారా సర్పసత్రమును తయార్పర చుడు అని రాజనెను. జనమేజయుని పితృభక్తి, ఉదంకుని కోపము, కద్రువుయొక్క శాపము, చేరి సర్పయాగమునకు కారణమాయెను. పదునార్గురు ఋత్విక్కులు జాగ్రతతో నుండిరి. వేదవ్యాసుడు మొదలగువారు వచ్చియుండిరి. మంత్రలోప తంత్రలోపములు లేక యాగము చేసిరి. వారు నేతిని అగ్నిలో వేయలేదు. స్వాహా అనగా సర్పములు వచ్చిపడును. హనుమంతుడు లంకను కాల్చినప్పటివలె అన్నా తమ్ముడా అనుచు వేదిలో పడుచుండినవి. అన్ని సర్పములును పడెను. వాసుకితో చేరిన సర్పములు కొన్ని మిగిలి యుండెను. ఈసంగతిని వాసుకి ఆస్తీకునితో చెప్పగా నతడు యిక తామసించరాదని తలచెను. సాక్షాత్ వామనమూర్తి బలిచక్రవర్తి యాగమును నిలుపుటకు పోయినట్లు ఆస్తీకుడు మామతో చెప్పి పోయెను. మహాతపస్వి. బ్రహ్మచారి. ఈయనపోగనే కూర్చుండుడనిరి. స్తోత్రమునకు మించిన యుక్తిలేదు. యాగమునకు యితడే తగినవాడు. ఋత్విజులారా యేమిమంత్రము తంత్రము అని ఆస్తీకుడనెను. శుకాదులను అగ్నిని స్తుతించిరి. శక్తియగుటచేత వారివారికి తగినట్లు స్తుతించెను. ఎల్లవారును సంతుష్టులైరి. ఇతడు రాగా అందరికిని ఆనందమాయెను. ఇతని స్తోత్రములు అర్థములతో గూడి యున్నవి. విని యాగము చేయుదము. సదస్యులారా అగ్నిభగవానుడే యీయన. ఇతడు బాలుడు కాడు. బాలునివలె తోచుచున్నాడు జ్ఞానవృద్ధుడు అని జనమేజయు డనగా అట్లే తలపవచ్చును సందేహములేదు అని సదస్యు లనిరి. ఇట్టివారు రాగా మీకేమి కావలయునని వారినడిగి వారు కోరిన దిచ్చి అటుపిమ్మట యాగము జరుగవల యునని జనమేజయుడనగా యెల్లవారును సమ్మతించిరి. దశరథుడును అట్లే చేసెనుకదా. మీకేమి కావలయునని వారు ఆస్తీకుని నడుగగా చేయుచున్నది యీయాగమనరాదని అతడనెను. అట్లేకానిండని వారనిరి. ఆస్తీకుడు అపుడేమియు అడుగలేదు. మరల ఆరంభించిరి. చిన్నచిన్న పాములు పడుచుండెను. ఈచిన్న పాములేనా తక్షకుని నేల పిలువలేదు అని జనమేజయు డనెను. తక్షకుడు యింద్రునికి మిగుల కావలసినవాడు. మిగుల స్నేహితుడు. కావున వాడు యింద్రునితో చెప్పెను. నీకు సహాయము చేసిన యెడల నేనే పడవలసి వచ్చును అనిచెప్పి యింద్రుడు తక్షకుని మాటకట్టి యుంచు కొనెను. వీరు మంత్రమును యెక్కించుచుండిరి. ఇతరసర్పములు వచ్చుచుండెను గాని

తక్షకుడు రాలేదు. నాతండ్రియగు పరీక్షిత్తును చంపిన తక్షకునికొరకేకదా మంత్రము. ఆమంత్రమును చెప్పుడని జనమేజయుఁ డనగా, మహారాజా, అతడు సర్పసమూహమున లేడు. ఇంద్రునియొడిలో నున్నాడు అని వారు చెప్పిరి. ఋత్విక్కులారా యింద్రునితోఁ బడునట్లు మంత్రము చెప్పుడు యిరువురును వచ్చి పడవలయును అని జనమేజయుఁ డనెను. ఇంద్రునిమీద మనకు ద్వేషము లేదు. అతని విడిపించవలయును అని వారనగా అటులయిన యింద్రుని విడుచునట్లు మంత్రమును వేయుడని జనమేజయుడు చెప్పెను. ఇంద్రుడు విడుచునట్లుండలేదు. అభయప్రదానము చేసెను అని వారనిరి. పిమ్మట జనమేజయుని యిష్టానుసారముగ యింద్రుడును తక్షకుడు రావలయునని మంత్రమును చెప్పిరి. వారు అగ్నిజ్వాలకు మీఁదుగ వచ్చి నిలిచి చూచిరి. మరియొకసారి మంత్రము చెప్పిన పడుదుమని యింద్రుడు తలచి, తక్షకా నిన్ను రక్షించుటకు నావలనకాఁ నేరదు పొమ్ము అనిచెప్పి వాని విడిచి పోయెను. మంత్రముయొక్క శక్తి యట్టిది. ఇంద్రుడు విడిచిపోయిన పిమ్మటను తక్షకుడు సరిపరచుకొనుచుండెను. ఏలపడలేదని జనమేజయుఁ డనగా మంత్రమును చెప్పుచుండిరి. తక్షకుడు అడుగడుగుగ పడుచుండెను. ఇక ఒక్క మంత్రము చెప్పిన పడునట్లుండెను. మంత్రమును చెప్పుడని జనమేజయుఁ డనగా, ఓరీ భయపడకుము నిలువుమని ఆస్తీకుడు తక్షకునితో చెప్పి, జనమేజయా వరమిచ్చెదనంటివే యిచ్చెదవా అనెను. అహా అటులేయని అతడు మనఃపూర్వకముగ చెప్పెను. పిమ్మట యీయి వనరాదు అని ఆస్తీకు డనగా లేదని జనమేజయుఁ డనెను. ఈసర్పసత్రమును నిలుపవలయును అని ఆస్తీకు డనెను. తక్షకునికయి యాగమొనర్పగా వాడు రాకున్నాడు. ఈయన యాగమును నిలుపుమనుచున్నాడే అని జనమేజయుడు తలచి యిదేమి కోరిక. ధనమా వేరేదయిన కోరుడనెను. నేనడిగినది యిచ్చెద ననలేదా. వీరందరును సమ్మతించలేదా. కావలసినదేకదా యీయవలయును. ఇక ఒక సత్యమైనను పడరాదు. ఏమి! యాగమును నిలిపెదవా లేదా అని ఆస్తీకు డనగా నిలిపెదను. ఈతక్షకుడు విరోధి వీనిమాత్రము అని జనమేజయుఁ డనగా కూడదు నిలుపవలయును అని ఆస్తీకు డనెను. ఇతడు మహానుభావుడు యిచ్చెదనంటిని. మిమ్మడుగగా యిచ్చెద 'మంటిరి. ఈయడుగ్న నేమగునో యిచ్చెదము అని యెల్లవారు చెప్పిరి. జనమేజయుడు సరియనెను. తక్షకుడు బ్రతికెను. సభ్యులారా ఋత్విక్కులారా వచ్చినకార్య మాయెను అని చెప్పి ఆస్తీకుడు పోయెను. తల్లికిని మామకును నమస్కరించి యేమియో చేసితిని. యాగమును నిలిపితిని అనగా వారు ఆశీర్వదించిరి. ఆస్తీకుని దలచిన సర్పభయములేదు. ఆయుర్వృద్ధి పాపక్షయ మగును. ఈతని సంగతిని ప్రమతి రురుకు చెప్పెను. దానిని శౌనకాదులకు ఉగ్రశ్రవస్సు చెప్పెను. నేనాయాగమునకు పోయియుంటిని. భారతకథ జరిగెను. వింటిని. అని చెప్పగా దాని మాకు చెప్పుడు. భారతమును చేసిన వేదవ్యాసుని కథచెప్పి పిమ్మట భారతమును చెప్పుడని శౌనకాదులు అడిగిరి.

(4) వేదవ్యాసుల జననము.

సూతపౌరాణికుడు ప్రస్తావనవశమున గరుడవిజయము, జనమేజయ సర్పయాగము, ఆస్తీకోపాఖ్యానములను చెప్పి మహాభారతమును చెప్ప నారంభించెను. ప్రథమమున కర్త, ప్రతిపాద్యమాహాత్మ్యమును. తెలిపి పిమ్మట భారతకథను చెప్పవలయునని శౌనకాదులు కోరినందున వేదవ్యాసుల జననకారణమును సూతపౌరాణికుడు తెలుపు చున్నాడు. పూరువంశమున వసుమహారాజు పుట్టి త్రైలోక్య విఖ్యాతుడై చేదిదేశమును పాలించుచుండెను. ఉపరిచరవసునను నామాంతరముగల యితడు ఒకసమయమున ఇంద్ర పదవిని కోరి ఉగ్రతపము గావించుచుండెను. ఇంద్రుడు దాని చూచి వెరచి తపోభంగము గావించుటకై ఘనప్రయత్నములుచేసి ప్రయోజనము లేకపోగా తానే స్వయముగవచ్చి మిగుల ప్రార్థించి నాయింద్రపదవిని మాత్రము కోరకుము. నేను నిన్ను భూమికి యింద్రునిగజేసి సకల సుఖముల నిచ్చెదను. పిమ్మట స్వర్గమునకు వచ్చి నాతోగూడి అనేక సుఖముల ననుభవించి మోక్షమునకు పోవచ్చును. ఐతే అన్ని సంపదలు కలిగియు నావలె ఆకాశమున సంచరించుటకు వలనుపడదు. కావున అట్లుసంచరించుటకు మనుష్య మాత్రులకు తగనిదియు దేవతలకుమాత్రమే తగినదియు నైన ఒక విమానము నిచ్చెదను అనిచెప్పి సమ్మతిపరచి పోయెను. ఆకాశమున సంచరించుటచేత ఉపరిచరుడని యతనికి పేరు కలిగెను. అతనికి యేవురు పుత్రులుండిరి. ఇట్లుండగా వారిరాజ్యమున కోలాహల పర్వత మొకటి యుండెను. దానినుండి శుక్తిమతియను నది ప్రవహించుచుండెను. ఈరెంటియందును ఆత్మలుండుటచేత స్త్రీశబ్దముచేత చెప్పబడు నదిని చూచి పురుష శబ్దముచేత వ్యవహరింపబడు పర్వతము మోహించి కొంతతొలగి నదిని అడ్డగించి తన గుహాద్వారముగుండ నదియొక్క జలమును లోపలికి తీసికొనెను. అప్పుడా రెండిటికిని సంగమము కలిగెను. నదిలో జలము రానందున జనులకు శ్రమకలిగి రాజుతో మొర పెట్టిరి. రాజు మర్యాదగ పిలిచినను నది వెలుపలరానందున నిజస్థితి నెరిగి భగవద్ధ్యానముచేసి పర్వతమును తన్నగా అది పగిలెను. నది యెప్పటియట్లు ప్రవహించెను. లోకక్షేమము కలిగెను. ఈరెంటి సంగమమువలన అమానుషభోగముచేత సద్యోగర్భము కలిగి ఒక్క కుమారుడును కుమారితయును పుట్టిరి. రాజు ఆకుమారుని తన సేనాధిపతిగ చేసికొనెను. ఆకుమారిత మిగుల సుందరవతిగ నుండెను. గిరికి పుట్టినదగుటచేత గిరికయను పేరును గలిగిన ఆ స్త్రీని రాజు వివాహమాడి ఆమెతో సకలభోగముల ననుభవించుచుండెను. ఇట్లుండ ఒకసమయమున మహారాజు ఋషుల అజ్ఞమీద వనవిహారము చేయబోయెను. అదినము భార్య ఋతుస్నాతయై యుండుటచేత మరలి వచ్చునట్లు నిశ్చయించి పోయెను. తలచినట్లు వచ్చుటకు వీలుపడక పోయెను. ఆయన మహాధర్మమార్గ నిరతుడు. వ్రతాది కాలములును, పర్వకాలములును, జ్వరాదిరోగములును, అసందర్భములును ఉపేక్షించి

నప్పుడుతప్ప తక్కినకాలములందు ఋతుస్నాతయైన భార్యయందు గర్భాధానము చేయనివానికి భ్రూణహత్యాదోషము సంభవించునని యెరిగినవాడగుటచేత లోకమోహితయైన గిరికను మనసా తలచిరి. తోడనే రేతస్స్ఖలితయాయెను. రేతస్సు క్రింద పడిన గొప్పనరకము సంభవించునని వేదమున చెప్పబడి యుండుటచేత తనతపోబలముచేత పశుపక్ష్యాదులు స్వాధీనముగా నుండుటచేత ఒక డేగను పిలిచి తనవీర్యమును నొక కిస్లయమందుంచి తనభార్యకిమ్మని పంపెను. ఆడేగపక్షి యమునానదిమీదుగ ఆకాశమున పోవుచుండగా మరియొక డేగపక్షి దానియొద్ద మాంసపిండ మున్నదని తలచి ముక్కుతో పోరి ఆవీర్యమును క్రిందత్రోసెను. బ్రహ్మశాపముచేత మత్స్యరూపమును పొందియుండిన అద్రికయను అప్సరస ఆవీర్యమును భుజించి గర్భముదాల్చెను. రాజు వేటాడివచ్చి వీర్యము చేరలేదని భార్యవలన తెలిసి నాభారము తీరినది. నాకు ప్రాప్తము లేదు అనిచెప్పి సుఖముగ నుండెను. మత్స్యమునకు ప్రసవకాల మాసన్నమాయెను. భగవత్సంకల్పమువలన ఆమత్స్యము చెంబడివాండ్రచేత చిక్కెను. వారు దాని తేజస్సును చూచి ఆశ్చర్యపడి గర్భమును ఛేదించిరి. అందొక మగశిశువు ఆడుశిశువు కనుబడెను. వీరిని సాకుటకును మనము యోగ్యతలేనివారముగ నున్నాము. అమూల్యవస్తువులు రాజుకు చేరవలయును, కావున మనము వీరిని ఉంచుకొనరాదు అని చెంబడివాండ్రు తలచి ఆబిడ్డలను రాజుకు సమర్పించిరి. రాజు ఆశిశువులను జూచి వీరెవ్వరో గొప్పమహాత్ముడైన రాజువీర్యమునకు బుట్టినవారుగ దోచుచున్నారు. మిగుల పురోభివృద్ధికి రాగలరు అనితలచి మత్స్యగర్భమున బుట్టిన వాడగుటచేత మత్స్యుడని వానికి పేరుపెట్టి పెంచి వానికొక రాజ్యము నిచ్చి రాజుగ జేసెను. ఆదేశమునకు మత్స్యదేశమని పేరుకలిగెను. ఆదేశమునే క్రమేణ విరాటరాజు పాలించెను. ఆ స్త్రీశిశువు మత్స్యగర్భవాసముచేత అధిక దుర్గంధముగ నుండెను. రాజు ఆదుర్గంధమును సహించలేక దాశరాజును పిలిచి, దుర్గంధము మీకు సహజమగుటచేతను, మీనుగర్భమున పుట్టుటచేత మీకు స్వంతమగుటచేతను, మీరే యీశిశువును పెంచుకొనుడని యిచ్చెను. దాశరాజు సత్యవతి లేక మత్స్యగంధియను ఆకన్యను తన సహజధర్మమైన ఓడనడపుకార్యమున నియమించెను. ఇట్లుండగా నొకదినము పరాశరులు అచటికి వచ్చి, ఆవలిగట్టు చేర్చుటకు నీకెంత ధనమీయవలయునని అడిగెను. స్వామీ తమరు మిగుల ఘనులుగ తోచుచున్నారు. ధనముతో పనిలేదు. పడవనెక్కిన అగట్టుచేర్చెదను అని చెప్పి వారినెక్కించుకొని పడవను నడుపుచుండెను. నది నాల్గుమైళ్ళ వైశాల్య ముండునదగుటచేత మధ్యకొంత సావకాశముండెను. ఆసమయమున అణువులో నణువై మహత్తులో మహత్తై ప్రకాశించు పరమాత్మయొక్క సంకల్పమువలన తలవంచుకొని పోవలసిన మహాత్ముడైన పరాశరునివంటివారికి వివేకము పోయి ఆకన్యను చూచి మోహించి శృంగారముగ మాటలాడ నారంభించెను. మహాత్మా' మీరు యిట్లు మర్యాదలేక మాటలాడ తగదు.

మీయొక్క యోగ్యతకు నాతో పరిహాసము తగునా యని అనేకవిధముల చెప్పెను. నాకు భగవత్ప్రేరణచేత అమాటవినక కన్యా! నీయందు నాకు మోహము కలిగియున్నది. నేను కర్తుమకర్తుమన్యథా కర్తుం శక్తియుతుడను. నాకోర్కెను నెరవేర్చితివేని నీవు శ్రేయస్సును పొందుదువు. లేకపోయినయెడ చెడిపోవుదువని బెదిరించెను. మహాత్మా! మీరు చాల గొప్పవారని చెప్పుకొనుచున్నారే. అటులైన నాపూర్వజన్మమెట్టిది. నాకేల యిట్టి దుర్గంధము కలిగెను. చెప్పగలరా యని కన్య అడిగెను. అహా చెప్పగలను, నీవు పూర్వము బర్హిషదులను పితృదేవతలయొక్క మానసకన్యవు. అచ్ఛోద అను పేరుగల దానవు. ఒక సమయమున ఆకాశమున అద్రికయను అప్సరసతోకూడి సంచరించుచుండిన ఉపరిచరవసువు యొక్క విమానము జూచి వీరిరువురును నాకు తలిదండ్రులు కారాదా యని ఆపేక్షించితివి. పితృదేవతలిది యెఱిగి మనుష్యయోనిలో పడుదువని శపించిరి. వారి శాపప్రకారము, బ్రహ్మదేవుని శాపముచేత మత్స్యముగ నుండిన, అద్రికగర్భమున జనించితివి. మత్స్యగర్భవాసమువలన దుర్గంధము కలిగినది అని పూర్వజన్మవృత్తాంతమును పరాశరులు స్పష్టముగ చెప్పెను. ఇది అపూర్వవిషయము. ఇట్టి త్రికాలజ్ఞానము కలవారైనను, భగవద్గీత 3 అధ్యా 39 శ్లోకమట్లు కామోద్రేకముచేత జ్ఞానముయొక్క శక్తి తగ్గినవారై, నా ప్రభావము తెలిసికొనక నా యిక సమ్మతింపుము అని నిర్బంధించెను. సత్యవతి కొంతయోచించి వారి తపోబలాదులను వెరచి వారి అభీష్టమును నెరవేర్చక పోయిన అనర్థము సంభవించునని తలచి సమ్మతించి నదీతీరమున వేలకొలదిజనులు చూచుచుండగా నెట్లు సంపర్కపడుదనెను. పరాశరులు—అందుకై నీవు భయపడకుము. తపోబలముగల నాకదియొక గొప్పకార్యముగాదు. ఎవరికిని తెలియకుండునట్లు కారుచీకటిని కల్పించెదను. సత్యవతి—మహాత్మా నాకు సమ్మతమే. వినుము స్త్రీకి కౌమారమున తండ్రియు యౌవనమున భర్తయు వృద్ధాప్యమున పుత్రుడును రక్షకులుగ నుందురనియు, ఒకప్పుడును స్వాతంత్ర్యము లేదనియు శాస్త్రము చెప్పుచున్నది. లోకానుభవమును అట్లేయున్నది. నేనుమాత్రము స్వతంత్రించి తండ్రియాజ్ఞలేక యీకార్యము నెట్లు చేయవచ్చును. ప- ఆవిషయమున యోచింప పనిలేదు. ఇది అపూర్వసంగతి. నాయాజ్ఞవలన శాస్త్రోల్లంఘనము చేయుము. నీతండ్రికి తెలియకుండునట్లును నీకన్యాత్వము చెడకుండునట్లును అనుగ్రహించెదను. స- నాకన్యాత్వము చెడకుండ కాపాడుదురు. నామీద మిగులదుర్గంధముండుటచేత మీరు సహించలేరని తలచెదను. ప- అదింత నీకుమాత్రముకాదు నాకును ముఖ్యమైనదేను. నీదుర్గంధముపోయి సుగంధము కలుగవలయునని వరమిచ్చెదను. పరాశరులిట్లు చెప్పగనే ఆకన్యమీద ఘుమఘుమ వాసనకలిగి యోజనపర్యంతము వ్యాపించెను. అందుచేత నామెకు యోజనగంధియని పేరుగలిగెను. ఆకన్య యమునానదిమధ్య దీవిలో సుఖముగ నుండుటకు సమ్మతించెను. (భారతమున లేనియొక అపూర్వవిషయము తెలుపబడుచున్నది. సత్యవతి చెప్పిన ప్రకారము

ఆమె తండ్రి యాజ్ఞ లేక అంగీకరించినయెడ అది గాంధర్వవివాహమగును. ఈవిధి క్షత్రియులకు తగినదే కాని బ్రాహ్మణులకు తగదు. అందుచేత ఈకన్యను నెవరికైనను యిచ్చి వేసి గైకొనిన మంచిదని పరాశరులు తలచిరి. అమహాత్ముని తలపును పితృదేవతలెరిగి వసిష్ఠుని బిలిచి మీరు అరుంధతి యాజ్ఞవల్క్యులతోడ పోయి ఆవివాహమును విధివత్తుగ జరిపిరండని చెప్పి, ఉపరిచరమహారాజును బిలిచి పూర్వము జరిగిన సంగతియంతయును తెలిపి నీవీర్యమునకు బుట్టినదగుటచేత నీకన్యను దానముచేయుము అనిచెప్పి పంపిరి. అందరును యమునానదిగట్టుచేరి పరమసంతోషముతో వసిష్ఠులవలన విధ్యుక్తముగా వివాహము జరిపించి పోయిరి. (నారాయణుని పుత్రుడగు బ్రహ్మయొక్క పుత్రుడు వసిష్ఠుడు. అతని పుత్రుడు శక్తి. శక్తిపుత్రుడు పరాశరుడు. గొప్పవంశస్థులగు పరాశరులవంటివారు భగవత్ప్రేరణవలన ఆకన్యను చూచి మోహించి తండ్రిసంకల్పమునకు పుత్రుడు సహాయముచేయనో యనినట్లు మన్మథుడు పంచబాణములను వేయగా తాత్కాలిక వివేకము చెడి క్షణసుఖమునకై తన తపఃఫలమును వ్యయపరచి గాఢాంధకారమును కల్పించి యమునానది దీవిలో ఒక క్షణకాలము సుఖముగ నుండెను. ఇది అమానుషవ్యాపారమైనందున సద్యోగర్భముకలిగి వేదవ్యాసులు జనించిరి. వీరు సాక్షాత్ నారాయణాంశజులు. కాబట్టి పంచమవేదమైన భారతమును రచించకలిగిరి. ఇట్టివీరు బిడ్డగ పాలు త్రాగుచుండుటకు సమయముకానందున పుట్టగనే యేడుసంవత్సరముల బాలుడుగ కనుబడెను. సత్యవతి పరాశరానుగ్రహమున తోడనే కన్యాత్వమును పొంది కొడుకును స్పృశించెను. నీవు యౌవనభావమును పొంది నన్ను కనినపుడు తల్లిగనుంటివి. ఇపుడు కన్యాత్వమును పొంది దాశరాజు కూతురుగ నున్నావు కావున తల్లివి కావు, నను తాకకుము, అని వ్యాసుడు చెప్పగా, సత్యవతి చింతతో పరాశరులను జూచెను. పరాశరులు పుత్రుని బిలిచి నీకు తల్లిభావము లేకపోయినను నేను ఉపభోగించిన వస్తు వగుటచేత నాకై గౌరవించుమని చెప్పెను. వ్యాసులు తండ్రియాజ్ఞను శిరసావహించి సత్యవతిని అమ్మా యని బిలిచి నమస్కరించి నీవు కన్యాత్వమును పొందియుండుటచేత మేమిరువురమును యిచటనుండుట యుక్తముకాదు. పోయి వచ్చెదము. మాయెడబాపునకై చింతింపకుము నీ వెపుడు తలచిన అపుడువచ్చి నీవుచెప్పినకార్యమును నెరవేర్చి నిన్ను సంతోషపరచెదను అనిచెప్పి తండ్రితోడ తపసునకు పోయెను. ద్వీపమును అయనముగ గలిగినవారగుటచేత ద్వైపాయనులనియు, కారుచీకటిలో పుట్టినవారగుటచేత కృష్ణద్వైపాయనులనియు, వేదవిభజన చేసినవారగుటచేత వేదవ్యాసులనియు, నామములను గలిగినవారైరి. వారు తపముగావించుచుండగా ఘృతాచియను అప్సరస తన నిజరూపములో వచ్చుటకు భయపడి ఒక చిలుకరూపములో వచ్చి యెదుట నిలిచియుండెను. వ్యాసులు దానిని జూచి దివ్యదృష్టివలన అప్సరసయని యెరింగి గమనించి చూడగనే రేతస్ఖలితమాయెను. ఆయింద్రియమును ఆచిలుక భుజించి గర్భముదాల్చి మహాను

భావులైన శుకబ్రహ్మర్షిని ప్రసవించెను. ఇట్టి మాహాత్మ్యముగల వేదవ్యాసులచే రచింపబడిన మహాభారతమును, కేవల భగవన్ముఖముద్వారా వచ్చినదిగా, నెరిగి శ్రద్ధాభక్తులతో నిరహంకారులై నమ్మకతో వినినవారు ఐహికాముష్మికసుఖములను పొందుదురు.

(౫) యయాతి మహారాజు చరిత్రము.

శ్రీ మహాభారత వంశక్రమమునకు మూలము బ్రహ్మ. అతనిపుత్రుడు అత్రి. అతని కొడుకు చంద్రుడు. చంద్రునికి తారయందు బుట్టినవాడు బుధుడు. బుధునిపుత్రుడు పురూరవుడు. అతనికి ఆయుస్సు. అతనికి నహుషుడు. అతని పుత్రుడు యయాతి. ఈ మహానుభావుని వంశములో చేరినవారే శ్రీకృష్ణమూర్తి మొదలగు కౌరవ,పాండవాదులు. ఆయయాతి మహారాజు శుక్రాచార్యుని కూతురైన దేవయానియందు యదు తుర్వసు అను యిరువురు పుత్రులను, రాక్షసరాజైన వృషపర్వుని కూతురైన శర్మిష్ఠయందు ద్రుహ్యువు అనువు పూరువు అను ముగ్గురుపుత్రులను బడసెనని వైశంపాయనాచార్యులు చెప్పగనే, యిది అసంభవముగ నున్నది. బ్రాహ్మణునికన్యను క్షత్రియుడెట్లు వివాహమాడవచ్చును. అందునను భగవద్గీత 10 అధ్యా 37 శ్లోకమున శుక్రాచార్యులు తనవిభూతులలో నొకరుడని భగవంతుడు చెప్పుకొనెను. అట్టిగొప్పవారి పుత్రికను క్షత్రియుడు వివాహమాడుట యెట్లుసంభవించెనో తెలియగోరెదనని జనమేజయ మహారాజు అడిగెను. వైశంపాయనాచార్యులు చెప్పదొడగిరి. రాజా వినుము. శుక్రాచార్యులు రాక్షసగురువైనందున రాక్షసులు దేవతలచేత చంపబడినపుడంతయును మృతసంజీవని విద్యచేత బ్రతికించుచుండెను. ఆవిద్యయొకటి మాత్రము దేవగురునియొద్ద లేనందున దేవతలందరును కూడి ఆవిద్యనెటులైనను సంపాదించుకొనుమని తమ ఆచార్యులతో చెప్పిరి. దేవతలారా: యిదివరకు దేవగురువని నేనెంతో గౌరవముగ బ్రతికి యిపుడు శుక్రాచార్యునొద్దకు పోవుట యుక్తముకాదు. మీకోర్కె ప్రకారము విద్య గ్రహించుటకై నాపుత్రుడగు కచుని బంపెదను అని బృహస్పతి వారితో చెప్పి తనపుత్రునికి అజ్ఞాపించెను. కచుడు తండ్రియాజ్ఞ ప్రకారము శుక్రాచార్యులయొద్దకు పోయి నమస్కరించి అంగిరస పౌత్రుడను విద్యార్థినై వచ్చియున్నాను. అంగీకరింపవలయును అని కోరెను. అసురగురువు ఆవిషయమై కొంతయోచించి మృతసంజీవని కొరకు వచ్చియుండునని తలచి ఆవిద్య వీరికిచ్చినటులైన నాకు గొప్పకీర్తి కలుగును. దానివలన నావారికి కొంత నష్టము కలుగునేమో, అయినను జయాపజయములు సంజీవనియందు లేవు. ఆత్మానం పుత్రనామాసి యన్నట్లు దేవగురువుకు ప్రతినిధిగా వచ్చియున్న యితనికి విద్యనేర్పి గురువగుట గౌరవము అనితలచి కచుని తనయింటనుండుటకు అనుజ్ఞనిచ్చెను. కచుడు గురుపుత్రికయైన దేవయాని మెచ్చుకొనునట్లు గురుకులవాసము చేయుచుండెను. **ఏవిధముచేసినను స్త్రీలను** మెప్పించుట చాలకష్టము. అట్లుండినను కచుడు తన ప్రీతిపాత్రయైన కూతురి

వినయమున సేవయు పరిచర్యకు శుక్రాచార్యులు మెచ్చి అతడు తన ప్రతిపక్షిగ నుండి నను తన పుత్రునిగ భావించెను. అసురులు ఆస్థితిని జూచి యీగొప్పవిద్య శత్రులకు చేరువట్లున్నది. కావున వీని చంపవలయును అని తలచి కచుడు గురుని పశువులను అడవిలో మేపుచుండగా అతని జంపి ఆమాంసఖండములను వృకాది మృగములకు పంచిపెట్టిరి. రాత్రి కచుడు యింటికి రానందున అతడులేక భుజింపనని దేవయాని మొండిపట్టు పట్టెను. శుక్రాచార్యులు దివ్యదృష్టివలన చూచి రాక్షసులకార్యముగ నెరిగి వాడు మృగముల కాహారమై జీర్ణమాయెనని పుత్రికతో చెప్పెను. అట్లైన నేను చచ్చెదనని దేవయాని హఠముచేసెను. గురువు పుత్రికావాత్సల్యముచేత వాని బ్రతికింప దలచి మృతసంజీవనిమంత్రమును జపించెను. తోడనే ఆ పశు మృగముల గర్భములను చీల్చుకొని మాంసపిండములన్నియు నొక్కటిగ చేరి కచుడు సజీవుడై యెదుటవచ్చి నిలిచెను. మరికొన్నిదినములకు రాక్షసులు అసూయచేత కచుని సన్నముక్కలుగ జేసి సముద్రమున కలిపివచ్చిరి. శుక్రాచార్యులు మరల మృతసంజీవని జపించగనే యెచ్చటెచ్చటనో యుండిన ముక్కలన్నియు నొక్కటిగ చేరి కచుడు లేచి వచ్చెను. ఇటు రెండుపర్యాయములు ఫలించక పోగనే యీపర్యాయము సంజీవనికిగూడ పాత్రము కాకుండ చేయవలయునని తలచి అసురులు వాని భస్మముచేసి మద్యములో కలిపి గురువుకు యిచ్చిరి. మరల శుక్రాచార్యులు మృతసంజీవనిని జపించగనే లోపలనున్న భస్మమంతయును ఒక్కటిగచేరి కచుడు జీవముగలవాడై పలుకరించెను. కచుడు తనగర్భములో చేరియుండుటకు శుక్రాచార్యులు చాల ఆశ్చర్యమొంది నీవెట్లు నాకడుపున జేరితివని యడిగెను. లోపలనున్న కచుడును హే! దేవా! నన్ను భస్మముచేసి మద్యములో కలిపి మీకిచ్చిరని చెప్పెను. శుక్రాచార్యులకు యెట్లుచేయుటకును తోచక కూతురిని పిలిచి కచుడు జీవించవలయుననిన నాగర్భమును చీల్చుకొని రావలసియున్నది. అందుచేత నేను మృతి నొందుదును ఇందు నీకేది సమ్మతమో చెప్పుమని అడిగెను. దేవయాని తండ్రీ! అట్లుచేయరాదు. మనము ముగురమును క్షేమముగ నుండునట్లు చేయుడని ప్రార్థించెను. శుక్రాచార్యులు పుత్రికావాత్సల్యముచేత, కదా! నీయదృష్టము బాగుగ మున్నదని చెప్పి లోపలనున్న వానికి మంత్రోపదేశము చేసెను. ఆమంత్రబలముచేత వాడు గర్భమును చీల్చుకొని వెలుపలవచ్చెను. శుక్రాచార్యులు మృతినొందెను. దేవయాని హాయని యేడ్వనారంభించెను. కచుడపుడు గురుపుత్రీ! భయపడకుము. మీరు ఉపదేశించిన విద్యచేతనే వారిని బ్రతికించెదను అని సమాధానపరచి ఆమంత్రమును జపించి గురువును సజీవునిగ చేసెను. కొంతకాలము సుఖముగ నుండిరి. వచ్చినకార్యము అయినందున కచుడు పోయివచ్చెదనని గురునియొద్ద అనుజ్ఞగైకొని బయలుదేరగా దేవయాని అడ్డగించి పలికెను. దేవయాని— నన్ను వివాహమాడక యెట్లు పోవచ్చును. ఈ యభిప్రాయము చేతనేకదా నిన్ను ఆపదలనుండి కాపాడితిని. నీవు బృహస్పతిపుత్రుండగుటచేత

అవశ్యము మాతండ్రి నన్ను నీకు నిచ్చును. విధిపూర్వకముగ నన్ను వివాహముచేసికొని పొమ్ము. అని నిర్బంధించెను కచుడు- దేవయానా నీవు కన్యవు. నేను బ్రహ్మచారిని. మన మిరువురమును బ్రాహ్మణులమే యగుదుము. వివాహము చేసికొనవచ్చును. ఐతే నీవు నాకు సహోదరి యగుటచేత ఆవిషయము నాకు సమ్మతముకాదు. దే- నీతండ్రి నీక గురువు. నాతండ్రి నాకు గురువు. సంగతి యిట్లుండగ నేనెట్లు నీకు సహోదరి నగుదును. క- కనినవాడును, ఉపనయనము చేయించినవాడును, విద్యచెప్పినవాడును, అన్నము పెట్టి కాపాడినవాడును, భయము దీర్చినవాడును తండ్రులని చెప్పబడుదురు. ఇట్టి యైదుగురు తండ్రులలో విద్యాదానము చేసినతండ్రి నీతండ్రి. తెలిసికొనుము. ఇది సాధారణవిధి. మరియొకసూక్ష్మమున్నది. సహోదరులనగా ఒకగర్భమునుండి వచ్చినవారని కదా అర్థము. ఆప్రకారము నేను నీతండ్రిగర్భమున కొంతసేపుండియు వాసము చేసితిని. అందుచేత సహోదరుడ నైతిని. ఏగర్భమునకదా నేను లేనని యందువేమో. నీవును వేదమున చెప్పబడియుండునట్లు తండ్రిగర్భమున మూడుమాసములుండి పిమ్మట రేతోద్వారా తల్లిగర్భము చేరితివి. ఇందుచేత యేకగర్భవాసులమైన మనము వివాహమాడుట సరికాదు. దే- నేను చెప్పకుండక పోయిన నీవు బ్రతికి మంత్రోపదేశమును బడసి యుందువా. ఇందుకేనా వేనింద్యమపడినది. కొంతైనను ఉపకారస్మృతిలేక యిపుడు వేదాంతమును పలుకుచున్నావా. ఇదిసమయము. క-దేవయాన మన మిరువురమును గొప్పవారిబిడ్డలమై యుండి శాస్త్రమును మీరి నడచుట న్యాయముకాదు. నీవు బాగుగ యోచించి చూడుము. దే- నాకోర్కెను విఫలము చేయుచున్నావు కాన నాసహాయముచేత మాతండ్రియొద్ద గ్రహించినవిద్య నీకు ఫలించక పోవలయునని శాపమిచ్చుచున్నాను. ఇట్లు దేవయాన శపించగనే రాక్షసులు చేసిన హింసకంటెను గొప్పగ బాధించుటచేత కచునికి కోపము వచ్చెను. నీవు నన్ను కామించినది గొప్ప తప్పిదము. అంతకంటెను నేను చెప్పిన హితమును గమనించక కామవేగముచేత బుద్ధిచెడి శపించితివి. నేనును ప్రతిశాపమిచ్చెదను. నీకు నీజాతిలో భర్తయేర్పడక తక్కువజాతిలో యేర్పడును. దే- ఎట్లైనను నీకు సంజీవనివిద్య లేకపోయినదికదా. క- నాకు ఫలించదనిమాత్రము నీవాక్కునవచ్చెను. నాకు లేకపోయినను నాశిష్యులకు ఫలించనిమ్ము. చాలును. నాకార్యమైనది. నావంటి బ్రాహ్మణుడుమాత్రము నీకు భర్తకాజాలడు. అనిచెప్పి కచుడు స్వర్గమునకు పోయెను. దీనికి కచదేవయాన ఉపాఖ్యానమని పేరు. దేవతలు కచునివలన జరిగిన సంగతులను తెలిసికొని పరమానందభరితులై, ఒకనితో పోవునట్లుకాక పలువురికి లభించునట్లు అగుట పరమోపకారమని తలచి అనేకులు ఉపదేశమొందిరి. మృతసంజీవని లభించినందున రెండుపక్షములును సమమాయెను. అట్లుండగాను. రాక్షసులు ఒకయంతస్థు తక్కువగనే యుండవలయునని ఇంద్రుడు అసూయపొంది శుక్రాచార్యులు బహుసూక్ష్మబుద్ధి గలవారగుటచేత శిష్యులకు మంచియుక్తులు చెప్పుచుందురుగాన వారికిని రాక్షసులకును విరోధము

కలిగించిన మనకోరిక ఫలించుననని అనుపయుక్తయోచన సేయుచు కాలము నెదురు చూచుచుండెను. ఒకసమయమున శుక్రాచార్యుల కూతురైన దేవయానయును, రాక్షస రాజుకూతురైన శర్మిష్ఠ మొదలగు రాక్షసకన్యలును కూడి కుబేరుని చైత్రరథమును బోలిన ఉద్యానవనమునందు జలక్రీడ సలుపుచుండిరి. ఆసమయముచూచి ఇంద్రుడు వాయు రూపముగవచ్చి గట్టునందుంచి యుండిన వారి వస్త్రములను ఒక్కటిగ కలిసిపోవునట్లు చేసి పోయెను. అప్పుడా స్త్రీలెల్లరును సాంబశివునితోడ ఆకాశమార్గమున వృషభా రూఢుడై పోవుచున్న శివుని జూచి యవమానముగ వస్త్రములు కట్టుకొనపోయిరి. శర్మిష్ఠ గురుతు తెలియక దేవయానచీరను గట్టుకొనెను. దేవయాన యహంకారపూరితయై శర్మి ష్ఠనుజూచి, ఓసీ! మీతండ్రి మొదలగువారు మా తండ్రికి శిష్యులు గావున నీవు నాయను మాచీరకును నమస్కరింపవలసి యుండగా నాచీరగట్టుకొనుట తగదు అనిచెప్పి ఆమె కట్టుకొనిన చీరనిడ్చెను. శర్మిష్ఠ అప్పుడు తెలియకచేసిన కార్యమునకై కోపింపక మన్నిం పుమని వేడెనుగాని దేవయాన వినలేదు. మాతండ్రిని మీతండ్రి అర్ఘ్యపాద్యాదులచేత సత్కరించుచున్నాడుగాని మాతండ్రి అట్లు చేయుటకదా. అనేక రాక్షసులును వారికి ప్రభువైన మీతండ్రియు మాతండ్రికి అంజలిబద్ధులై గౌరవించుచున్నారు. నీవు యైశ్వర్య ముచేత నట్టి పూజార్హుని పుత్రికనైన నాచీరను కట్టుకొంటివి అని పూర్వమువలెనె ముష్కరముగ నడిగెను. అందుకు శర్మిష్ఠ నీతండ్రి పూజ్యుడైనను యాచించి స్తోత్రముచేసి బిచ్చము తీసికొనువాడు. మాతండ్రి దానమిచ్చుప్రభువు. అని నిజమైన సంగతిని చెప్పగా దేవయానకు మరింతకోపమువచ్చి, [illegible] మీతండ్రి బ్రతుకుచున్నాడు అని నిందించెను. శీల, తపో, జ్ఞాన, వృద్ధులు ధనవృద్ధునికంటెను శ్రేష్ఠులవారే యగుచున్నారు అట్లగుటచేత శర్మిష్ఠ తాను కట్టుకొనియుండిన వస్త్రమే కాక తనవస్త్రమునుగూడ తీసికొని దేవయానను పాడుబావిలో పడద్రోసి సఖులతోడ తనయింటికి పోయెను. దేవయాని స్త్రీయగుటచే చిన్నదై వివస్త్రయై అరచినను వినవట్టి బావిలో పడియుండెను. శుక్రుడు తనపుత్రిక సఖులతోడ నాడపోయెనని యెంచి యుండెను. రాజపుత్రికగు శర్మిష్ఠ తనయుపద్రవము యొక్క తెరయెనను యీసంగతిని శుక్రునికి తెలుపలేదు. అప్పుడు దేవయాన తనస్థితికి చింతించి వారియాపదను తప్పించుకొనినపక్షమున తండ్రితోడ చెప్పి మొత్తుకొనుచు బ్రతుకనచ్చునుగాని యిక శిష్యుల ఆశ్రయము అక్కర లేదని యెంచి యీయాపదను తప్పించుటకు ఆపద్బాంధవుడగు పరమాత్ముడే సమర్థు డగుటచేత నీవే రక్షింపవలయునని భగవంతుని ప్రార్థించెను. దుష్టమృగసంచారమునకు భయపడుచు అటునిదప్పులను శ్రమపడుచు హృషీకేశుని ధ్యానించుచు, తానున్న స్థలమున నుండియు దుష్కర్ములను సహా నివసించియుండిన బాధను చూచుచుండుటచేత తన్ను రక్షింపు మని భగవంతుని వేడుచుండెను. అణువులో నణువై మహత్తున మహత్తై సర్వత్రవసిం చియుండు పరమాత్మ తాను దయాళువగుటచేత కథారంభమున చెప్పిన యయాతిమహా

కలిగిన మర్యాద చాలును. ఇక నీకును నాకును పొసగదు. నేను ఊరువిడిచి పోయెదను. మీరు సుఖముగ నుండుడు అనిచెప్పి పోవుచుండెను. వృషపర్వుడు గురుపాదములంబడి మహాత్మా యీరీతుల చెప్పరాదు. నేను మిమ్ము పురోహితుడని యెంచలేదు. సమస్త భాగ్యములకు యజమానులని యెంచియున్నాను. నన్ను వేరుగ భావింపరాదు అని ప్రార్థించెను. నీవు చెప్పునది నిజమైయున్న నాపుత్రిక యొక్క మన్ననను వేడుము అని శుక్రాచార్యులు చెప్పిరి. ఏప్రకారము చెప్పినను చేయుటకు సిద్ధుడనైయున్నాను. నాప్రార్థనను తెలిపి ఆమెను పిలుచుకొనిరావలయును అని వృషపర్వుడు కోరెను. శుక్రుడు నాసంగతిని పుత్రికకు తెలుపగా ఆరాజుమాట నెట్లు నమ్మదగును. రాజులు సమయోచితముగ మాటలాడుదురు. ఆరాజుమాట స్పష్టమైనట్లైతే అతడే యిచటికి వచ్చి యున్ననను కోరవలయును. అటులగాకున్న నేను రాను అని దేవయాని చెప్పెను. శుక్రాచార్యులు మగలపోయి వృషపర్వుని పిలుచుకొనివచ్చెను. అతడు గురుభక్తిచేత తన గౌరవమును పాటింపక గురుభక్తియే ముఖ్యమైనదని తనసమస్తపరివారము ముందు గురుపుత్రికి సాష్టాంగముగ నమస్కరించి క్షమాపణ కోరెను. దేవయాని అందుకు తృప్తిచెందక వృషపర్వుని జూచి నీవిూవ నాకు న్యాయములేదు. అపరాధమైన నీకూతురువచ్చి క్షమాపణ కోరవలయును. రాజపుత్రిక అను గర్వముచేత చేసినకార్యమునకై నేవు సఖులతోడ నాకు దాసికావలయును. అందుకు సమ్మతించుపక్షమున యిచట నిలువుము. లేకున్న పొమ్ము అని ప్రతినముగ పలికెను. శుక్రాచార్యులపుడు వృషపర్వునిముఖము చూడగా ఆచార్యా ? యనుమతింపుము. నాపుత్రిని మన్నింపవేడు మనెదను. నీ తిరుగుగురుని వివాహము కానివారుగ నున్నాను. వివాహము అయినపుడు తెరుతెరుగ పోవుదునుకదా అపుడా యెంచినట్టియుటుల జరుగును. నాపుత్రిని యిచారించి చెప్పుడు అనికోరెను. శుక్రాచార్యులు పుత్రికను అడుగ శర్మిష్ఠ శిష్యుని జూచి నాకూతురు యొక్క వివాహమైయెప్పటికి పోవునో నీకూతురు అదినే వివాహమాడి అచటికి పోవలయును. అచట ఆమెతో సమానురాలైయుండక దాసియై యుండవలయును. నాకూతురు యిటులకోరుచున్నది అని చెప్పెను. ఇది నేను చెప్పు మాటకాదు. గొప్పతనము. నాకూతురు మనోభావము నెరింగి వచ్చెదను అనిచెప్పి వృషపర్వుడు శర్మిష్ఠయొద్దకు పోయి అమ్మా ! పిల్లలాట ముదిరి అనర్థమునకు వచ్చెను. నీయభిప్రాయమేమి తెలుపుము అనెను. తండ్రీ ! నీవు చింతింపకుము. నావలన కలహమేర్పడి గురుశిష్యులకు మనస్తాపము కలిగి నీవు నశించిపోవునటుల ఘటిల్లించగా నేను చూచి సహింపగలనా. ఇందుకేనా నేను నీగర్భమున బుట్టితిని. నీక్షేమము నే కోరుదాననగుటచేత సర్వసుఖములను త్యజించి యిపుడే మనఃపూర్వకముగ నేయుమంది సఖులతోడ దాసినయ్యెదను అనిచెప్పి శర్మిష్ఠ తండ్రిని సంతోషపరచి దేవయానియొద్దకుపోయి నమస్కరించి యిచటగాని, నీవుపోయినచోటగాని నేయుమంది సఖులతోడ నీ న్మమ

సరించెదను. కోపమువానుము. నాతండ్రియొక్క ముఖ్యశిష్యు చెప్పినదానను తోడు.
సత్యముగా చెప్పుచున్నాను. అని శపథము చేసెను. అంత దేవయాని సంతుష్టురాలై
పురమునకువచ్చి దాసీత్వమును పొందియున్న శర్మిష్ఠతో పూర్వమువలెనే స్నేహముకలిగి
సుఖముగ నుండెను. ఇట్టుల కొంతకాలము గడచిన పిమ్మట దేవయాని సఖులతో
గూడిన శర్మిష్ఠతోకూడి వనవిహారమునకు పోయి మునుపటి చోటుననే విహరించుచుం
డెను. ఆసమయమున యాదృచ్ఛికముగా యయాతిమహారాజు అచటికివచ్చి వారిని
చూచి, అంత దేవయాని రాజుకూతురుచేత పాదసేవ చేయించుకొనుచుండుటను
చూచి మునుపటి దుస్థితి పోయి యిప్పుడిట్టి ఐశ్వర్యము కలుగుట చూడగా
భగవద్వ్యాపారము అత్యంతవిచిత్రమైనదని ఆశ్చర్యపడెను. దేవయాని రాజును గుర్తించి
లేచి మర్యాదచేసి మునుపటి పాణిగ్రహణము చెప్పి తన్ను వివాహము చేసికొనవల
యునని కోరెను. ఆహా దేవయానీ! యిట్టుల చెప్ప మిక్కనగులను. దైవికముగ నదల
నిచ్చుట వచ్చెచేరలనే యాని రాజు చెప్పెను, నీవు బ్రాహ్మణపుత్రిక యగుటచే వివా
హము సంభవముకాదని మునుపే తెలిపినగాని అట్టిదానమై నిర్బంధము చేయకుము.
దే- రాజా నాకావిషయము తెలియును. నీ నాకిపుడు ప్రసిద్ధిచెందిన శుక్రాచా
ర్యుని పుత్రికగా నున్నదానను వంటలాడినారు ననుకొంటిరా. ఒక కారణ
మును బట్టి యేనిట్లు పలుకుచున్నాను. యయా- ఏమికారణము. దే- కచునిశాపమువలన
నాకు బ్రాహ్మణభర్త యేర్పడడు. కనుక రక్షకుడగు క్షత్రియుడే నాకు భర్త
కావలయును. అట్టి క్షత్రియులలో నీవ గొప్పవాడవుగను మాటచేత నిన్నుప్రార్థించు
చున్నాను. యయా- నీవు శాపముకలదు క్షత్రియుని కోరదవు. బ్రాహ్మణకన్యను వివాహ
మాడుట నాకు న్యాయముకాదు. మీతండ్రి తెలిసినపుడు నాకు భయమగుచున్నది.
కావున నీవు మరియొకనిని వరింపుము దే- మాతండ్రి సంతోషపూర్వకముగ నిచ్చునప్పుడు
మీకు భయమేల. యయా- పాము విషము, శస్త్రాస్త్రములు, ఒక్కరినే చంపును.
బ్రాహ్మణునికోపము సకలమును దహించును. కావున నాకు భయము పుట్టుచున్నది.
రాజాయిట్టుల చెప్పగనే మహాపురుషా యోగ్యమైనదని అంగీకరింపవలయునని దేవయాని
ప్రార్థించెను. యయాతి జాలిపొందినదే యాకార్యమును ప్రవేశించెను. మీతండ్రి
వచ్చి మనఃపూర్వకముగ నిచ్చినయెడల అంగీకరించెదనని చెప్పెను. తోడనే దేవయాని
పూర్ణికను పంపి అతిశీఘ్రముగ తండ్రిని రప్పించి తండ్రీ! న్యాయప్రకారము నాకు
బ్రాహ్మణభర్త యేర్పడడు. కనుక అప్రాప్తము నాకు లేకపోయినను క్షత్రియులలో
సాధారణమైనవాని పెండ్లాడుట ఒక గొప్ప చక్రవర్తిని వివాహమాడుట గౌరవమునకు
తగియుండును. అందుచేత వీరికి నన్నిచ్చి వివాహము చేయుము అని కోరెను. అది
న్యాయముగ నుండుటచేత శుక్రాచార్యులు యయాతిమహారాజునకు కన్యాదానముచేసి
శర్మిష్ఠయొక్క యొడంబడికను చెప్పి ఆమెను నీవే పెండ్లాడుము. ఐతే యప్పటివి

కలిగిన మర్యాద చాలును. ఇక నీకును నాకును పొసగదు. నేను ఊరువిడిచి పోయెదను. మీరు సుఖముగ నుండుము అనిచెప్పి పోవుచుండెను. వృషపర్వుడు గురుపాదములంబడి మహాత్మా యీరీతుల చెప్పరాదు. నేను మిమ్ము పురోహితుడని యెంచలేదు. సమస్త భాగ్యములకు యజమానులని యెంచి యున్నాను. నన్ను వేరుగ భావించరాదు అని ప్రార్థించెను. నీవు చెప్పునది నిజమేయైన నాపుత్రిక యొక్క మన్ననను వేడుము అని శుక్రాచార్యులు చెప్పిరి. ఏప్రకారము చెప్పినను చేయుటకు సిద్ధుడనైయున్నాను. నాప్రార్థనను తెలిపి ఆమెను పిలుచుకొనిరాగలరు అని వృషపర్వుడు కోరెను. శుక్రుడాసంగతిని పుత్రికకు తెలుపగా ఆరాజుమాట నెట్లు నమ్మదగును. రాజులు సమయోచితముగ మాటలాడుదురు. ఆరాజుమాట దృఢమైనట్లైతే అతడే యిచటికి వచ్చి మన్ననను కోరవలయును. అట్లుగాకున్న నేను రాను అని దేవయాని చెప్పెను. శుక్రాచార్యులు మరలపోయి వృషపర్వుని పిలుచుకొనివచ్చెను. అతడు గురుభక్తిచేత తన గౌరవమును పాటింపక గురుభక్తి కలవాడై నమ్రస్వభావుడై సమస్తపరివారము ముందు గురుపుత్రికి సాష్టాంగముగ నమస్కరించి క్షమాపణ కోరెను. దేవయాని అందుకు తృప్తిచెందక వృషపర్వుని జూచి నీమీద నాకు కోపములేదు. అపరాధయైన నీకూతురువచ్చి క్షమాపణ కోరవలయును. రాజపుత్రిక అను గర్వముచేత చేసినకార్యమునకై వేయురు సఖులతోడ నాకు దాసికావలయును. అందుకు సమ్మతించుపక్షమున యిచట నిలువుము. లేకున్న పొమ్ము అని ప్రకారముగ బలికెను. శుక్రాచార్యులపుడు వృషపర్వునిముఖము చూడగా ఆచార్య! నాయపరాధము. నాపుత్రిని మన్నింపవేడుమాడెదను. నీ రిరువురును వివాహము కానివారుగ నున్నారు. వివాహము అయినపుడు నీకు సేవకురాలుగ పోవునుగదా అపుడు యీనిబంధన యెట్లుల జరుగును. మీపుత్రిని విచారించి చెప్పుడు అనికోరెను. శుక్రాచార్యులు పుత్రికను అడుగ దేవయాని శిష్యుని జూచి నాకూతురు యెవని వివాహమాడి యెచ్చటికి పోవునో నీకూతురును అతనినే వివాహమాడి అచటికే పోవలయును. అచట ఆమెతో సమానురాలైయుండక దాసియై యుండవలయును. నాకూతురు యిటులకోరుచున్నది అని చెప్పెను. ఇది నేనుచెప్పు మాటకాదు. గొప్పవిషయము. నాకూతురు మనోభావము నెరింగి వచ్చెదను అనిచెప్పి వృషపర్వుడు శర్మిష్ఠయొద్దకు పోయి అమ్మా! పిల్లలాట ముదిరి అనర్థమునకు వచ్చెను. నీయభిప్రాయమేమి తెలుపుము అనెను. తండ్రీ! నీవు చింతింపకుము. నావలన కలహమేర్పడి గురుశిష్యులకు మనస్తాపము కలిగి నీవు నశించిపోవునటుల ఘటిల్లించగా నేను చూచి సహించగలనా. ఇందుకేనా నేను నీగర్భమున బుట్టితిని. నీక్షేమమునే కోరుదాననగుటచేత సర్వసుఖములను త్యజించి యిపుడె మనఃపూర్వకముగ వేయుమందిసఖులతోడ దాసినయ్యెదను అనిచెప్పి కన్యక తండ్రిని సంతోషపరచి దేవయానియొద్దకుపోయి నమస్కరించి యిచటగాని, నీవుపోయినచోటగాని వేయుమంది సఖులతోడ నిన్నను

సరించెదను. కోపమువానుము. నాతండ్రియొక్క ముఖప్రీతికై చెప్పినదానను కాను. సత్యముగా చెప్పుచున్నాను. అని శపథము చేసెను. అంత దేవయాని సంతుష్టయై పురమునకువచ్చి దాసీత్వమును బొందియున్న శర్మిష్ఠతో పూర్వమువలెనే స్నేహముకలిగి సుఖముగ నుండెను. ఇట్లుల కొంతకాలము గడచిన పిమ్మట దేవయాని సఖులతో గూడిన శర్మిష్ఠతోకూడి వనవిహారమునకు పోయి మునుపటి చోటుననే విహరించుచుండెను. ఆసమయమున యాదృచ్ఛికముగా యయాతిమహారాజు అచటికివచ్చి వారిని చూచి, అందు దేవయాని రాజుకూతురుచేత పాదసేవ చేయించుకొనుచుండుటను చూచి మునుపటి దుర్గతి పోయి యింతలో నింత యైశ్వర్యము కలుగుట చూడగా భగవద్వ్యాపారము అతివిచిత్రమైనదని ఆశ్చర్యపడెను. దేవయాని రాజును గుర్తించి లేచి మర్యాదచేసి మునుపటి పాణిగ్రహణవిషయము చెప్పి నన్ను వివాహము చేసికొనవలయునని కోరెను. ఆహా దీనిబారినుండి యెట్లుల తప్పించుకొనగలను. దైవికముగ మరల నిచ్చట వచ్చిచేరితినే యని రాజు చింతించి, నీవు బ్రాహ్మణునిపుత్రిక యగుటచే వివాహము సంగతముకాదని మును నే తెలిపితిని గాన అన్యాయమై నిర్బంధించకు మనెను. దే— రాజా నాకాపనియము తెలియును. ఉన్నా కవి యని ప్రసిద్ధిచెందిన శుక్రాచార్యుని పుత్రికగా నుండి కనీస వివేకములేక మాటలాడుచు ననుకొంటిరా. ఒక కారణమును బట్టియే నిర్బంధించుచున్నాను. య— ఏమి కారణము. దే— కచునిశాపమువలన నాకు బ్రాహ్మణభర్త యేర్పడడు. కనుక రాజవంశసుజాతుడైన క్షత్రియుడే నాకు భర్త కావలయును. అట్టి క్షత్రియులలో నీవు గొప్పవాడవుగ నుండుటచేత నిన్ను ప్రార్థించుచున్నాను. య— నీవు శాపముకల క్షత్రియుని కోరెదవు. బ్రాహ్మణకన్యను వివాహమాడుట నాకు న్యాయముకాదు. మీతండ్రి తెలిసినపుడు నాకు భయమగుచున్నది. కావున నీవు మరెందరైనను వరింపుము దే— మాతండ్రి మనఃపూర్వకముగ నిచ్చునపుడు మీకు భయమేల. య— పాముకన్నను, శస్త్రాస్త్రములు, ఒక్కొకరిని చంపును. బ్రాహ్మణునికోపము సకలమును నశింపచేయును. కావున నాకు భయమగుచున్నది. రాజాయిట్లుల చెప్పగనే మహాపురుషా యెట్లైనను నన్ను అంగీకరింపవలయునని దేవయాని ప్రార్థించెను. యయాతి జాలిపొంది నేనే యీకార్యమున ప్రవేశించను. నీతండ్రి వచ్చి మనఃపూర్వకముగ యిచ్చినయెడల అంగీకరించెదనని యనెను. తోడనే దేవయాని పూర్ణికను పంపి అతిశీఘ్రముగ తండ్రిని రప్పించి తండ్రీ! న్యాయప్రకారము నాకు బ్రాహ్మణభర్త యేర్పడడు. కనుక ఆప్రాప్తి నాకు లేకపోయినను క్షత్రియులలో సాధారణమైనవాని పెండ్లాడుట కంటె ఒక గొప్ప చక్రవర్తిని వివాహమాడుట గౌరవమునకు తగియుండును. అందుచేత వీరికి కన్నిచ్చి వివాహము చేయుము అని కోరెను. అది న్యాయముగ నుండుటచేత శుక్రాచార్యులు యయాతిమహారాజునకు కన్యాదానముచేసి శర్మిష్ఠయొక్క యెడ బడికను చెప్పి ఆమెను నీవే పెండ్లాడుము. ఐతే యుదరని

పెండ్లాడినను సకల సుఖములు దేవయానియందు అనుభవించవలయును. శర్మిష్ఠను అన్న వస్త్రాదు లిచ్చుమాత్రము కాపాడుము. దానితో యేకాంతమున మాటలాడుటయు స్పర్శించుటయు కూడదు. ఉపభోగమున కేమాత్రమును ఉపయోగించుకొనరాదని చెప్పెను. శర్మిష్ఠ పరమసాధ్వి యగుటచేత ఆ బ్రాహ్మణుని మాటలకు కోపించుకొనక చక్రవర్తిభార్య యను పేరైనను పొందినదికదా యని సంతోషముతో దేవయాని యయాతి మహారాజులతోడ పోయి ఊరుచేరెను. యయాతిమహారాజు దేవపట్టణమును బోలిన తనపట్టణము ప్రవేశించి దేవయానిని పట్టపురాణిగ చేసి ఆమెయు పుత్రుని పొంది శర్మిష్ఠను ఊరవెలుపల పూదోటలో నుంచెను. వస్తుతః రాజుకు శర్మిష్ఠయందు అధిక ప్రీతి యుండినను దేవయానికి వెరచి అనాథయైన శర్మిష్ఠను ఊరవెలుపల నుంచియుండెను. ఇట్లుండ కొంతకాలమునకు దేవయాని గర్భవతియై యదు తుర్వసులను కనెను. శర్మిష్ఠకు అన్నవస్త్రాదులకు కొదువలేక రాజు చాలమర్యాదలతో కాపాడుచుండినను రాజపుత్రి పరాధీనయై కామభోగవిహీనయై యుండుటయు దానితోడి దేవయానికి పుత్రభాగ్యము కలిగినదని తెలిసి తన దుర్గతిని దలచి దుఃఖించి పుత్రసంతానమే కావలెనని నిశ్చయించుకొని యుండెను. దైవసంకల్పమున నొకనాడు దేవయాని లేక రాజు ఆవనికి వచ్చెను. శర్మిష్ఠ పరమసంతోషముతో ఎదుర్కొనివచ్చి అంజలిచేసి మిగుల వినయముతో పుత్రోత్పత్తి యగునట్లు అనుగ్రహింపవలయునని ప్రార్థించెను. లోకములో సాధారణమైన స్త్రీలయందే స్త్రీలు సకల సుఖములను అనుభవించుచున్నారు. నేనన్ననో కోటీశ్వరభాగ్యశాలినియైన ఇట్టి భూమండల చక్రవర్తి యైనవారిని వివాహమాడి మాటలాడుటకైన స్పర్శించుటకైన లేక ఊరవెలుపల పడియున్నాను. ఇది మీయొక్క దోషముకాదు. దేవయాని శుక్రాచార్యుల దోషమును కాదు. నాపాపము అని నొచ్చుకొనెను. రాజు మిగుల పశ్చాత్తాపమునొంది నీతో సుఖపడుటకు నాకు అవకాశము లేదు. నీకోరిక న్యాయమైనదే. కాని దేవయానికి వెరచుచున్నాను అనెను. మహాత్మా! మీకు తెలియని విషయముకాదు. పరిహాసములందును, మాటదాగనందున స్త్రీలయొద్దను, వివాహకాలములోను, ప్రాణాపదయందును, సర్వధనాపహారమందును, అబద్ధము చెప్పవచ్చునని శాస్త్రములు చెప్పియుండుటచేత స్త్రీతో అబద్ధముచెప్పి తప్పించుకొనవచ్చునని నాకు తోచుచున్నది. పిమ్మట తమచిత్తము. నాభాగ్యము అని శర్మిష్ఠ అనెను. రాజుకు అది మంచి యుక్తిగ తోచినందున యేకాంతముగ వచ్చియున్నాము మంచిసమయము అనితలచి అపూదోటలో ఆమెకోర్కెను నెరవేర్చి నగరుకు పోయెను. ఎచటికి పోయియుంటిరని దేవయాని విచారించగా శర్మిష్ఠయొద్దకు పోలేదని రాజు చెప్పెను. కొన్నిదినములకు శర్మిష్ఠకు ద్రుహ్యుడను పుత్రుడు కలిగెను. దేవయాని యీసంగతి విని రాజుపై సందేహించి శర్మిష్ఠయొద్దకుపోయి వివాహకాలములో నొకవిధముగ నేర్పాటు జరిగియుండెగా ఏకులముల సంతానము కలిగెను నిజముగ దెలుపుము అని యడిగెను. శర్మిష్ఠ బుద్ధిశాలి యగుటచేత తనభర్తయును

రాజర్షి యేకదా యనితలచి ఆమ్మా యిచటి కొక ఋషి వచ్చియుండెను. ఈయుగ
ధర్మము ననుసరించి నాయొక్క కామపూర్తి చేయవలయునని వారిని కోరితిని. వారి యను
గ్రహమువలన యీసంతతి కలిగెను. ఇదిసత్యము అనిచెప్పెను. భర్తయొక్క సంబంధము
లేక మహర్షివలన యిష్టపూర్తి గావించుకొనుట మంచికార్యమేను అనిచెప్పి దేవయాన
పోయెను. వారుకపడినంతనుండ రాజు యెప్పుడెప్పుడు సమ్మదమందుచుండుటచేత శర్మిష్ఠకు మరియును
అణువు పూరువు అను యిద్దరు పుత్రులు కలిగి మొత్తమున ముగ్గురు పుత్రులైరి, ఇందు
వలన అనూయపడువారికి ఫలముగానక్కర యని తెలియుచున్నది. కావున మరియును
యిద్దరు పుత్రులు కలుగుటను దేవయాన విని క్రోధముతో శర్మిష్ఠయింటికి పోయెను.
దాసియగుటచేత శర్మిష్ఠ సకల మర్యాదలు చేసి నిలిచియుండెను. ఏకీయిద్దరు పుత్రులు
యేటుల కలిగిరని దేవయాన అడుగగా మునుపు నేను తెలిపియుండిన ఋషియనుగ్రహ
మున మరల వీరు కలిగిరని శర్మిష్ఠ చెప్పెను. రాజు మనసున భయపడుచుండెను.
దుష్టస్త్రీలను వివాహమాడినవారికి యిట్టివని తెలియుచున్నది. దేవయాన తన
భర్తతో సమానముగానుండిన ఆముగ్గురు బిడ్డలను చూచి సందేహించి వారిని దగ్గరపిలిచి
లాలించి మీయమ్మ యెవరని యడిగి వారు శర్మిష్ఠను జూపగా మీతండ్రియెవరని మరియు
నడిగెను. వారు ఆమెతో నిచ్చిన యయాతిమహారాజును చూపి యితడే మాతండ్రి
యనిరి. అంత దేవయాన మహాగ్రహముతో శర్మిష్ఠను గాంచి ఋషియని కొంకితివే
యేమిసంగతి యని కోపించెను. నీవు ఋషికార్యమనుగావించు ఋషులనందరిని
గౌరవించుటచేత రాజును కూడ మహాభాగ్యములు గల ఋషులకంటెను హెచ్చుగు
చున్నాడు. ఆగ్రహమునకు మాసిన రాజ్యమున్నది. యోగ్యులైన రాజులను ఋషులనియే
చెప్పవలెను. రాజ్యసంబంధముండుటవలన రాజు యని వ్యవహరింపబడుటచేత వీరిని
ఋషియని చెప్పితిని విచారింపకుమని యనిచెప్పి శర్మిష్ఠ తప్పించుకొనెను. దేవయాన
రాజుపై ఆగ్రహముగలదై నాకిష్టములేనట్టియు మాతండ్రి వలదనినట్టియు కార్యమును
చేసితివి. ఇక ఒకక్షణమైన నిచట నిలువను. మాతండ్రి కీసంగతిని తెలిపి యేమిచేయిం
చెదనో చూడుమని బయలుదేరెను. ఏమియనర్థము గునోయని వెరచి మీతండ్రియొద్దకు
పోకుమని రాజు దేవయాన పాదములు పట్టుకొనెను. ఎంతవేడుకొనినను దుష్టస్వభావ
యగుటచేత దేవయాన వానిని విదలించుకొని తండ్రియొద్దకు పోయెను. శుక్రునివలనే
తనకు యెట్టి యనర్థము మూడునో యని యయాతియును ఆమెవెంట బోయెను.
దేవయాన అటుల పోయి తండ్రికెదుట యేడ్చి, తండ్రీ నాకు యిద్దరు పుత్రులను నాదా
సికి ముగ్గురు పుత్రులను అనుగ్రహించిన యీరాజును విచారింపుమని చెప్పెను. ఆమె
రాజపుత్రియగుటచేత కామము స్వాభావికమేకదా యని శుక్రాచార్యులు తనకూతురికి
బుద్ధిచెప్పవలసియుండగా పుత్రికావాత్సల్యముచేత బుద్ధిచెడి నేరస్థునివలె నిలిచియున్న
రాజుపై ఆగ్రహించి యిట్టి అకార్యమును చేయవగునా యని యడిగెను. మహాత్మా!

పెండ్లాడినను సకల సుఖములు దేవయానయందు అనుభవించవలయును. శర్మిష్ఠను అన్న వస్త్రాదు లిచ్చిమాత్రము కాపాడుము. దానితో యేకాంతమున మాటలాడుటయు స్పర్శించుటయు కూడదు. ఉపభోగమున కేమాత్రమును ఉపయోగించుకొనరాదని చెప్పెను. శర్మిష్ఠ పరమసాధ్వి యగుటచేత ఆబ్రాహ్మణుని మాటలకు కోపించుకొనక చక్రవర్తిభార్య యను పేరైనను పొందితినికదా యని సంతోషముతో దేవయాని యయాతి మహారాజులతోడ పోయి ఊరుచేరెను. యయాతిమహారాజు దేవపట్టణమును బోలిన తనపట్టణము ప్రవేశించి దేవయానను పట్టరాణిగ చేసి ఆమెయు త్తరువును పొంది శర్మిష్ఠను ఊరివెలుపల పూదోటలో నుంచెను. వస్తుతః రాజుకు శర్మిష్ఠయందు అధికప్రీతి యుండినను దేవయానకు వెరచి అనాథవలె శర్మిష్ఠను ఊరివెలుపల నుంచియుండెను. ఇట్లుండ కొంతకాలమునకు దేవయాన గర్భవతియై యదు తుర్వసులను కనెను. శర్మిష్ఠకు అన్నవస్త్రాదులకు తక్కువలేక రాజు చాలమర్యాదతో కాపాడుచుండినను రాజపుత్రి పరాధీనయై కామభోగవిహీనయై మరియు దానితోడ దేవయానకు పుత్రభాగ్యము కలిగి నదని తెలిసి తన దుర్గతిని దలచిదుఃఖించి భగవంతుడే గతియని నమ్మియుండెను. దైవసంకల్పమున నొకనాడు దేవయానలేక రాజు అచటికి వచ్చెను. శర్మిష్ఠ పరమసంతోషముతో యెదుర్కొనివచ్చి అంజలిచేసి మిగుల ఆశపతో పుత్రోత్పత్తి యగునటుల అనుగ్రహింపవలయునని ప్రార్థించిలోకములో సాధారణమైన భర్తలయందే స్త్రీలు సకల సుఖములను అనుభవించుచున్నారు. నేనన్ననో కోటిమన్మథాకృతియైన అఖండ భూమండల చక్రవర్తియైనవారిని వివాహమాడి మాటలాడుటకైన స్పృశించుటకైన లేక ఊరివెలుపల పడియున్నాను. ఇది మీయొక్క దోషముకాదు. దేవయాన శుక్రాచార్యుల దోషమును కాదు. నాపాపము అని నొచ్చుకొనెను. రాజు మిగుల పరితాపమునొంది నీతో సుఖపడుటకు నాకుఅపేక్షలేదు. నీకోరిక న్యాయమైనది. ఐతే దేవయానకు వెరచుచున్నాను అనెను. మహాత్మా! మీకు తెలియని విషయముకాదు. పరిహాసములందును, మాటలాగనందున స్త్రీలయొద్దను, వివాహకాలములోను, ప్రాణాపదయందును, సర్వధనాపహారమందును, అబద్ధము చెప్పవచ్చునని శాస్త్రమున చెప్పియుండుటచేత స్త్రీతో అబద్ధముచెప్పి తప్పించుకొనవచ్చునని నాకు తోచుచున్నది. పిమ్మట తమచిత్తము. నాభాగ్యము అని శర్మిష్ఠ అనెను. రాజుకు అది మంచి యుక్తిగ తోచినందున యేకాంతముగ వచ్చియున్నాము మంచిసమయము అనితలచి ఆపూదోటలో ఆమెకోర్కను నెరవేర్చి నగరుకు పోయెను. ఎచటికి పోయియుంటిరని దేవయాన విచారించగా శర్మిష్ఠయొద్దకు పోలేదని రాజు చెప్పెను. కొన్నిదినములకు శర్మిష్టకు ద్రుహ్యుడను పుత్రుడు కలిగెను. దేవయాన యీసంగతి విని రాజుపై సందేహించి శర్మిష్టయొద్దకుపోయి వివాహకాలములో నొకవిధముగ నేర్పాటు జరిగియుండగా నీకెట్లుల సంతానము కలిగెను నిజముగ చెలుపుము అని యడిగెను. శర్మిష్ట బుద్ధిశాలి యగుటచేత తనవర్తయును

రాజర్షియేకదా యనితలచి అమ్మా యిచటి కొక ఋషి వచ్చియుండెను. ఈయుగ ధర్మము ననుసరించి వారియొక్క కామపూర్తి చేయవలయునని వారిని కోరితిని. వారి యనుగ్రహమువలన యీసంతతి కలిగెను. ఇదిసత్యము అనిచెప్పెను. భర్తయొక్క సంబంధము లేక మహర్షివలన యిష్టపూర్తి గావించుకొనుట మంచికార్యమేను అనిచెప్పి దేవయాన పోయెను. వాదుకపడినందున రాజు అపుడపుడు వచ్చుచుండుటచేత శర్మిష్ఠకు మరియును అణువు పూరువు అను యిద్దరు పుత్రులు కలిగి మొత్తమున ముగ్గురు పుత్రులైరి. ఇందువలన అసూయపడువారికి ఫలములేకున్న యని తెలియుచున్నది. సవతికి మరియును యిద్దరు పుత్రులు కలుగుటను దేవయాన విని భర్తతోడ శర్మిష్ఠయింటికి పోయెను. దాసియగుటచేత శర్మిష్ఠ సకల మర్యాదలు చేసి నిలిచియుండెను. నీకీయిద్దరు పుత్రులు యెటుల కలిగిరని దేవయాన అడుగగా మునుపు నేను తెలిపియుండిన ఋషియనుగ్రహమున మరల వీరు కలిగిరని శర్మిష్ఠ చెప్పెను. రాజు మనసున భయపడుచుండెను. దుష్టస్త్రీలను వివాహమాడినవారిగతి యిట్టిదని తెలియుచున్నది. దేవయాన తన భర్తతో సమానులైయుండిన అముగ్గురు బిడ్డలను చూచి సందేహించి వారిని దగ్గరపిలిచి లాలించి మీయమ్మ యెవరని యడిగి వారు శర్మిష్ఠను జూపగా మీతండ్రియెవరని మరియు నడిగెను. వారు ఆమెతోడ వచ్చిన యయాతిమహారాజును చూపి యితడె మాతండ్రి యనిరి. అంత దేవయాన మహాఆగ్రహముతో శర్మిష్ఠనుజూచి ఋషియని బొంకితివే యేమిసంగతి యని కోపించెను. వీరు ఋషికారా తపముగావించు ఋషులనందరిని గాపాడుటచేత రాజుకు అందరి తపోభాగములు చేరి ఋషులకంటెను హెచ్చుగుచున్నాడు. ఆశ్రమమునకు మారుగ రాజ్యమున్నది. యోగ్యులైనరాజులను ఋషులనియే చెప్పవలెను. రాజ్యసంబంధముండుటవలన రాజర్షి యని వ్యవహరింపబడుటచేత వీరిని ఋషియని చెప్పితిని విచారించుకొనుము అనిచెప్పి శర్మిష్ఠ తప్పించుకొనెను. దేవయాన రాజుపై ఆగ్రహముగలదై నాకిష్టములేనట్టియు మాతండ్రి వలదనినట్టియు కార్యమును చేసితివి. ఇక ఒకక్షణమైన నిచట నిలువను. మాతండ్రికీసంగతిని దెలిపి యేమిచేయించెదనో చూడుమని బయలుదేరెను. ఏమిఅనర్థమగునోయని వెరచి మీతండ్రియొద్దకు పోకుమని రాజు దేవయానపాదములు పట్టుకొనెను. ఎంతవేడుకొనినను దుష్టస్వభావయగుటచేత దేవయాన వానిని విదిలించుకొని తండ్రియొద్దకు పోయెను. శుక్రునివలనే తనకు యెట్టి యనర్థము మూడునో యని యయాతియును ఆమెవెంట పోయెను. దేవయాన అటుల పోయి తండ్రికెదుట యేడ్చి, తండ్రీ నాకు యిద్దరు పుత్రులను నా దాసికి ముగ్గురు పుత్రులను అనుగ్రహించిన యీరాజును విచారింపుమని చెప్పెను. ఆమె రాజపుత్రియగుటచేత కామము స్వాభావికమేకదా యని శుక్రాచార్యులు తనకూతురికి బుద్ధిచెప్పవలసియుండగా పుత్రికావాత్సల్యముచేత బుద్ధిచెడి నేరస్థునివలె నిలిచియున్న రాజుపై ఆగ్రహించి యిట్టి అకార్యమును చేయవగునా యని యడిగెను. మహాత్మా!

ఒక్క విన్నపము. నేను మునుపే యీస్త్రీని వివాహమాడనని చెప్పియుంటిని. ఇది నన్ను నిర్బంధించి మీచేత చెప్పించినది. మీవాక్యములను వేదవాక్యములుగ నెంచి యేబది యేఁడు దేశపురాజులు నాకు సేవకులై యుండగా నేను మీపుత్రికి సేవకుడనై అంతఃపురమునందుంచి యెంతో గౌరవముగను మీకొఱకు కాపాడుచు మీకూఁతురికొఱకును శర్మిష్ఠను అనాథగ యేసుఖములేక పూఁదోటలో నుంచితిని. ఒకసమయమున శర్మిష్ఠ మిగుల ప్రార్థించినందున యెట్టులైనను భార్యయగుటవలన కామపూర్తిచేయని యెడల ధర్మలోపము కలుగునని యెంచి మీయభిప్రాయము దేవయానను అధికముగ మాత్రము గౌరవింపవలెనని యుండునని తలచి దానియిష్టపూర్తి చేసితిని. నిజము. ఆయిదుసమయములలో అబద్ధము చెప్పవచ్చునని శాస్త్రముండుటనుబట్టి దీనియొద్ద తప్పించుకొనుటకై కల్లలాడితిని. ధర్మమార్గమునందు రాజులను ఋషులని చెప్పుటచేత ఋషియను గ్రహమని శర్మిష్ఠ చెప్పినది. నీకూఁతురితో నుండునట్టుల అందట సుఖముగ నుండుటలేదు. ఇది సత్యము. నీకూఁతురు మహాదుష్టయని యెఱుగవలయును. శర్మిష్ఠను మిగుల దూషించి నిచ్చినది. నాకు అవమానముగ నున్నది. నూఱుపర్యాయములు యీతప్పును మన్నింపుమని పాదములు పట్టుకొని ప్రార్థించినను వినక క్రోధముచ్చి వచ్చి మీకు కోపము కలిగించినది. ఇందు నాతప్పేమున్నది అట్లు తప్పుగ నుండినను కర్తుమకర్తుమన్యథా కర్తుం శక్తియుతులగు మీరు మన్నించి కాపాడవలయును అని రాజు ప్రార్థించెను. రాజా నీవు సత్యసంధుడవు పాపభీరుడవు అనితలచి శర్మిష్ఠను ఉపభోగమునకు ఉపయోగించుకొనరాదని స్పష్టముగ చెప్పియుండగా అందుకు విరుద్ధముగ నడిచి సమాధానముల చెప్పుచున్నావు. నీవెన్ని సమాధానములు చెప్పినను దోషి వేయగుచున్నావు. నాకూఁతురితోడ భోగముల ననుభవించుచుండియును తృప్తిలేనంత యౌవనము కలిగియున్నావు. కాన నీయౌవనము పోయి వృద్ధాప్యము వచ్చుగాక యని శుక్రాచార్యులు శపింపగా తోడనే రాజునకు వృద్ధాప్యము ప్రాప్తించి కాలుచేతులు తలయు వడకనారంభించెను. రాజు నిలువఁజాలక మాటలాడలేక యుండెను. అహా శుక్రుని శక్తియు భగవద్ధ్యానయోగశక్తియు నెంత ప్రభావము కలిగియున్నవి. యయాతి శుక్రుని పాదములంబడి నేను రాజునుకదా! యికను నెంతకాలమో సుఖపడవలదా. శర్మిష్ఠసుఖములు పోవుట దేవపుత్రికి సుఖములు నహా అంతములేకదా యని విన్నవించెను. దేవయానయు అహంకారముతగ్గి యిదితనకు గొప్ప ఆపదగ తలచి తండ్రిపాదములంబడి యేడ్చెను. శుక్రాచార్యులు అల్లునిజూచి నిచ్చునపుడు కోటిమన్మథాకృతివై వచ్చితివే యిపుడు యిటులయితివే యని దుఃఖించెను. శాపమిచ్చినవారికే దాని విముక్తిచేయు శక్తియుండునని యయాతి పలుకగా శుక్రాచార్యులు నానృతం ఋషిభాషితం అని యుండుటచేత శాపమును త్రిప్పుటకు వలనుపడదు. నీవృద్ధాప్యమును నెవరైనను గైకొనునెడల నీవు యౌవనవంతుడ వగుదువు అని యనుగ్రహించి నాపుత్రికతోడ సుఖము లనుభవింపుమనియును చెప్పి యుంటిటితో

మూరకొండెకే భగవానుడా నినునమ్మితిని నిను నమ్మువాడు చెడడు. కాన నాయల్లుని శాపము నెక్కడైనను పరిగ్రహించునటుల చేయుము అని ప్రార్థించెను. యయాతి తన పట్టణమునకు పోయి కామోపభోగములందు తృప్తికలుగలేదు వృద్ధాప్యమును మార్చుకొని యౌవనమును పొందుదు అని దేవయాని తొందరపరచుచుండుటచేత యితరులెవ్వరును యీకార్యమును చేయరని తలచి తనపుత్రులైన యదువు తుర్వసువు అనువారిని పిలిచి తనశాపము నంగీకరింపుడని అడిగెను. వారు సమ్మతింపలేదు. అందుచేత నీవు రాజ్యహీనుడవయ్యెదవని యయాతి యదువునకు శాపమిచ్చెను. ఆకారణము వలననే యదువంశమున బుట్టిన మనస్వామికి (శ్రీకృష్ణమూర్తికి) కిరీటాధిపత్యము లేకపోయెను. అటులె ద్రుహ్యువు అనువు అను వారును శాపగ్రస్తులైరి. పిమ్మట శర్మిష్ఠపుత్రుడును కడపటివాడును అగు పూరుడను కొడుకును జూచి బిడ్డా నాకింకను విషయవాంఛ తీరలేదు. నీవు నావృద్ధాప్యము ననుభవింపుచుంటివేని నేను నీయౌవనమును యింకకొన్ని దినములు అనుభవించి మరల నీకే యిచ్చెదనని చెప్పెను. అపుడతడు తండ్రీ నీభావమెరిగి నీ వడుగుటకు ముందె వృద్ధాప్యము నాకిమ్మని యడుగకుండ నీవడిగిన పిమ్మట సమ్మతించుటకు నాకు దుఃఖముగ నున్నది చెప్పకయే చేయువాడు ఉత్తముడు. చెప్పి చేయువాడు మధ్యముడు. చెప్పిన తిట్టుకొనుచు చేయువాడు అధముడు, చెప్పినను చేయనివాడు పుత్రుడు కాడు. మలమూత్రములటుల వెలువడినవాడు. మీవృద్ధాప్యమును నేను అనుభవించెదను అనిచెప్పగ నే యయాతి తన యౌవనమును పొందెను. అటులపొంది వేయు సంవత్సరములు దేవయానితోడ సుఖము లనుభవింపుచుండి ఒకనాడు బాగుగ యోచించి అగ్నికి అహారమిడదలచిన ఊరునే ప్రమింగును. కామమునకు విషయము లీయదలచిన ముగింపలేదు. కామమును వివేకముచేత అణపవలయును. మన్మథుని యొక్క, యింద్రియములయొక్క బల మేమనవచ్చును భగవద్గీత 2 అధ్యా 60 శ్లో. అటుల ప్రయత్నించుచుండినను ప్రమాదములైన యింద్రియములు బలాత్కారముగ నీడ్చుచుండును. అని తలచి పుత్రుడనిన వీడే పుత్రుడని యెంచి కడసవాడైన పూరునకు తన సమస్తరాజ్యము నిచ్చి ముసలితనమును తాను తీసికొని పరమవిరక్తినిపొంది భార్యలతోడ వనమున కేగి ఉగ్రమైనతపము గావించుచుండెను. పిమ్మట దేవలోకమునకు పోయి భగవద్గీత 9 అధ్యా 20 శ్లో.వలె స్వర్గసుఖము ననుభవించుచుండిరి. ఒకదినము దేవేంద్రుని జూచుటకై రాజు పోయియుండగ ఇంద్రుడు వారిని చాలగౌరవించి ఆసనమిచ్చి మీరు మిగుల ఘనులు. మీయటుల భూమిలోను స్వర్గములోను కీర్తినొందినవారు లేరు. మీతో సమానులు దేవమనుష్యాదులలో లేరని తలచెదను.అనిచెప్పెను. ఏమో స్తోత్రము చేయుచున్నారని యెంచక యయాతిమహారాజు అహంకారమును పొంది మీరుచెప్పినది నిజము. దేవ మనుష్య యక్ష కిన్నర గంధర్వాదులలోను నాకు సమానులు లేరని చెప్పవచ్చుననెను. అతనియహంకారమునకు ఇంద్రునకి కోపమువచ్చి మనయెదుటనే యిటుల

అహంకరించువాఁడు యెంతపనియైన చేయును. కావున బుద్ధివచ్చునటుల చేయవలయును అని తలచి రాజా! నీవు బ్రహ్మవంశములో చేరినవాఁడవనియు శుక్రాచార్యుల అల్లుడవనియు తలచి గౌరవముగ మాటలాడఁగా, నీకన్నను యెందరో మహాత్ములుండఁగా, నాతో సమానులు లేరని యహంకరించి పలికితివి. నీకు స్వర్గము తగదు. అహంకారఫలముగ భూమికి పొమ్మని త్రోసెను. క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి అనినటుల జరిగెను. కాన నెంతయధికారి ఆధిపత్యము లుండినను పెద్దలయెడ అపచారపడరాదని యెరుగవలయును. రాజు అటుల క్రిందపడునపుడు, ఇంద్రా, దేవ గంధర్వులలో నాసమానులు లేరనిచెప్పి వారిని అవమానపరచిన ఫలము ననుభవింపబోవుచున్నాను. పోయిన చోట సాధుసహవాసమాత్రము కలుగునటు లనుగ్రహింపుము అనికోరెను. అటుల యగుగాక యని ఇంద్రు డనుగ్రహించెను. రాజు క్రిందపడుచుండెను. ఒకచోట యయాతి రాజకుమారుఁడగు మాధవియనునామె కుమారులు అష్టకుఁడు ప్రతర్దనుఁడు వసుమనుఁడు శిబి అనువారుగురు యాగముచేయుచుండిరి. వారు ఆకాశమునుండివచ్చు దివ్యపురుషుని చూచి అధఃపతనమునకు చింతించి భూమిలో పడకముందే సంగతి విచారించి తెలిసికొని తమతాతకు పట్టియున్నగతము రానియ్యరాదని తలఁచి, జ్యేష్ఠుఁడైన అష్టకుఁడనువాఁడు అనేక శాస్త్రార్థములను పైనున్న దివ్యపురుషునితో మాటలాడి నాపుణ్యరాశిని నిచ్చుచున్నాను. అటులే పైకిపొమ్మని చెప్పెను. తక్కిన ముగ్గురును తమపుణ్యరాసుల నిచ్చి పైకిపోవుటకు కోరిరి. ఇట్టి బుద్ధిశాలురైన పౌత్రులతో గూడియుండుటే నాకు సుఖమని యయాతి మహారాజు చెప్పెను. అటులైన మే మచటికే వచ్చెదమని వారనిరి. తోడనే దేవలోకమునుండి ఐదు విమానములు వచ్చెను. యయాతి మహారాజు నలుగురు పౌత్రుల తోడ స్వర్గమునకు పోయి సుఖముగ నుండెను. ఈయయాతిరాజు చరిత్రము మహాపావనమైన దనియు, సకల శుభముల నిచ్చునదియనియు భాగవతములో శుకమహర్షి పరీక్షిన్మహారాజుకు చెప్పియున్నారు. ఆపదలో దౌహిత్రులే కాపాడినందున గుణముగల పుత్రికాపుత్రులలో భేదములేదని భావము. ఆపూరువు వంశమున దుష్యంతుఁడు పుట్టెను. అతనికి శకుంతలయందు భరతచక్రవర్తి కలిగెను. అతనివంశమున బుట్టినవారే కురు పాండవులగుటచేత భారతవంశమని ప్రసిద్ధిచెందినది.

(6) దుష్యంత మహారాజు చరిత్రము.

పూరువు తన తండ్రియైన యయాతిమహారాజుయొక్క వృద్ధాప్యమును తీసికొని అతని యనుగ్రహపాత్రుఁడాయెను. మహానుభావుఁడగుటచేత పూరువంశము వృద్ధియాయెను. పూరువంశతిలకుఁడై దుష్యంతుఁడు యేర్పడెను. అతఁ డావంశమున పదునేడవవాఁడు. నాలుగు సముద్రములకు నడుమ యేర్పడిన భూమికి రాజుగనుండెను. ఆదుష్యంతి మహా

రాజు రాజ్యపాలనము చేయుచుండుకాలమున అడవిమృగములు బాధింపగా ఋషులతనికి చెప్పిపంపిరి. రాజు చతురంగబలములతోడ బయలుదేరెను. రాజభటుల కోలాహలముగ వేటాడి మృగగణములను సంహరించి నిర్మూలముజేసెను. ఒక జింక దొరకక, పరుగెత్తెను. సింహవ్యాఘ్రములనే చంపశక్తిగల నాకు యీ యల్పమృగమును చంపశక్తి లేకపోవునా యని రాజు దాని వెంబడించెను. ఆజింక యీవనమునకు ఆవనమునకు బహుదూరము పోయెను. రాజు దాని తరుముచు పోయి సైన్యములకు దూరమయ్యెను. అశ్వారూఢుడై జింకను తరుముచు అడవిలోపోయి మాలినీనదిగట్టు చేరెను. ఆగట్టులో మహర్షుల ఆశ్రమము లుండెను. అచ్చట కులపతియగు కణ్వమహర్షి యొక్క ఆశ్రమముండెను. దుష్యంతునిచేత తరుమబడిన జింక, మహర్షులమధ్య సంచరించునదగుటచేత, పరిచయముగల ఒక ఆశ్రమమున దూరెను. అచ్చటనుండిన ఋషికుమారులు దుష్యంతు నుద్దేశించి మహారాజా యిది తాపసుల ఆశ్రమమున సంచరించు మృగము. సాత్విక స్థలమగు యిచట సంచరించు దీని చంపుట యొక్క కార్యమగునా. దీని పుణ్యమున యిట్టి స్థలమునకు వచ్చితివి. ఏల వచ్చితివని చింతింపకు మనిరి. రాజు మాలినీనదిని చూచెను. ఆ నదిని దర్శించినట్టులైన యెట్టిపాపికైనను మనసు హాయి యగును. మహానుభావుడగు దుష్యంతునికి హాయి కలుగదా. దీని యజమాను డెవరని అడిగి రాజు ఆశ్రమములో ప్రవేశించెను. కణ్వమహర్షి తన కూతురైన శకుంతలను ఆశ్రమమున నుంచి తీర్థయాత్రకు పోయియుండెను. అందుచేత ముందుభాగమున నెవరును లేకుండిరి. దుష్యంతుడు లోకరీతి ననుసరించి యెవరులోపల అని యడిగెను. మహాపురుషుడు గాన అతని గంభీర కంఠస్వరము ఆశ్రమము నిండెను. మొదటి యావరణమున నుండిన శకుంతల ఆమాట విని రాజర్షియో బ్రహ్మర్షియో దేవర్షియో యని రెండవఅంకణమునకు వచ్చెను. అట్టి స్త్రీ అదివరకు బ్రహ్మచే సృష్టింపబడలేదు. రూపవిషయమున మహాలక్ష్మియే. విశ్వమోహనాంగియగు ఆమె నారవస్త్రముల గట్టుకొని తాపసివేషధారిణియై వచ్చెను. లక్ష్మియే అటుల వచ్చునటుల తోచి యిట్టి రూప ముండునా యని రాజు ఆశ్చర్యరసమున మునింగెను. శకుంతల నార వస్త్రములు కట్టుకొనియుండినను శోభకలిగి యుండెను. అది ఆభరణముల వస్త్రముల శోభ కాదు. పాచి మధ్యయుండినను తామరపుష్పమునకు అందము తగ్గునా. దానివలన పాచికిసహా అందముకలుగును. మధ్యలో నలుపుండినను చంద్రునికి అందము తగ్గునా. అధిక ప్రకాశముగాన నారవస్త్రము కట్టియుండినను అందము చెడలేదు. అందముగు బిడ్డలకు నల్లచుక్క లుంపెట్టినను దృష్టిపరిహారార్థమని తోచును. శకుంతల రాజుకు అర్ఘ్యపాద్యాదులు యిచ్చెను. జలముండుటచేత శకుంతల అర్ఘ్యపాద్యములనిచ్చి, దీపందర్శయామి అను సందర్భమున దీపములేసందున, కొంచ మటుల కులుకగా పదివేల దీపములు మత్తాపులు ఉంచినట్లు వెలిగెను. (అని యొక కవి వర్ణించెను.) దుష్యంతుడు తలవంచి పూజల నందుకొనుచు కడకంటితో శకుంతలను పాదాదికేశపర్యంతము చూచుచుండెను. ఆశ్రమమున

నిట్టి స్త్రీ యుండునా? ఈమె ఆశ్రమమున పుట్టిన బాలికగ తోచలేదు. ఈఋషులమధ్య పుట్టునా అని ఆశ్చర్యపడుచు యీసంగతి తెలిసికొనియే పోవలయునని యెంచి, పోవలసినవాడు పోక కూర్చుండి యుండెను. దుష్యంతుడు కూర్చుండి యుండగా తాను పోవుట అతని అలక్ష్యము చేసినట్లు లగునని యెంచి శకుంతలయు పోక నిలిచెను. దేవ, బ్రహ్మ, రాజర్షులను తగు విధమున నుపచరించుటకు తెలియనిదానను, లోపముండిన మన్నింపవలయును, ఆశ్రమములం దున్నయెడల మా తండ్రి వచ్చును. అని శకుంతల రాజుతో నాజూకుగ చెప్పెను. దుష్యంతుడు అప్పటికిని పోలేదు. అపుడు వారికి క్రిందివిధమున సంభాషణ జరిగెను. దుష్యంతుడు– నీవు కణ్వుని కూతురగుదువా. శకుంతల– ఔను. దు– అదియే సందేహమగుచున్నది. నీతండ్రియగు కణ్వుడు బ్రహ్మచారియని వింటిని. నీవతని కెట్టుల పుట్టితివి. (అనగా శకుంతల సంగతి చెప్పకుండెను. వచ్చినవాడు పోక నన్నిట్టుల అడుగుచున్నాడు. అధిక ప్రసంగిగ నున్నాడు అనుకొనెను.) అపుడు. దు– చిన్నదానా అడుగువాడెవడు. అఖండ భూమండలమునకు చక్రవర్తియగు దుష్యంతుడని తెలిసికొనుము. (తలవంచియుండిన శకుంతల యిదేమి యిట్లడుగుచున్నాడు అని ప్రక్కకు తిరుగగా అదియొక అందముగ నుండెను. చిన్నదానా సంగతి చెప్పుమని రాజనగా, శకుంతల భయపడి అంజలిచేసి సమస్తలోకపాలురా యని చెప్పనారంభించెను.) శ– మహారాజా విశ్వామిత్రుడని వినియున్నారుకదా. దు– వినియున్నాను. శ– ఆయన తపమాచరించుచుండగా ఇంద్రుడు తనకు పదచ్యుతి కలుగునేమోయని భీతిల్లెను. తపమో మౌనమో వేదాంతమో యోగమో దేనినైనను చెడుపునది స్త్రీయగుటచేత అప్సరసను బంపెను. (రాజు యీమాటలు విని ఓహో అతడు మనవారిలో చేరినవాడేను. ఈమె తానొక ఋషిపుత్రియని చెప్పియుండిన పోవలసినవాడనే కదా అనుకొనెను.) దు– అటు పిమ్మట నేమిజరిగెను. శ– ఇంద్రుడు మేనకను పిలిచి విశ్వామిత్రునియొద్దకు పొమ్మనగా నామె ఉగ్రతప మాచరించు అతనికడకు పోజాల ననెను. ఇట్టివారిని చెరచుటకేకద మిమ్ము ఉంచుకొని యున్నాను పోయెదవా లేదా యని ఇంద్రుడనెను. మేనక తాను హావభావములను జూపునపుడు తనకు సహాయముగ మన్మథుని మలయమారుతమును బంపవలయునని కోరగా ఇంద్రుడు పంపెను. మేనక వారితోడ ఆడుచు పాడుచు వచ్చెను. తపమాచరించు అతనియొద్ద కెట్టుల పోగలను అతని కెట్టుల తపోభంగము గావింతును అని భయపడుచు మేనక దూరముగ నిలిచి వాద్యములకును పాటకును వచ్చియుండిన విశ్వావసు ప్రభృతులతోడ ఆడనారంభించెను. వారు పాడగా నీమె ఆడగా అసమయమున మన్మథుడు తన పంచ పుష్పబాణములను వేసెను. త్రిగుణములతో గూడిన గాలివీచెను. మోసపుచ్చుటకై వచ్చినవారుకావున వారు తమసామర్థ్యమును అధికముగ జూపిరి. వాస్తవమున వారు గొప్పవారేకదా. భగవంతుడును ప్రేరేపించెను. విశ్వామిత్రుడు కన్నులు తెరచెను. మేనక సమీపమునకు రాగా అతడామెను

మోహించెను అనిచెప్పి శకుంతల తనకథను నిలుపగా, దు- అప్పై తెలిసెను. తపోభంగము గావింపవచ్చిన మేనకకును విశ్వామిత్రునికిని పుట్టినదానా నీవు అటులైన నిచట యేల నున్నావు. శ- మేనక బిడ్డను కనవలయునని వచ్చియుండలేదు. తపోభంగము గలిగింప వచ్చినది. కాన నన్ను విడచి పోయెను. వారిద్దరును నన్ను త్రోసిపుచ్చి పోయిరి. దు- వీరికెటుల బిడ్డవైతివి. శ- కణ్వమహర్షి మాధ్యాహ్నిక స్నానార్థమై వచ్చి జ్ఞానదృష్టిచేత తెలిసికొని నన్ను తమ ఆశ్రమమునకు దీసికొనిపోయి దయతో రక్షించెను. కాన వీరిని తండ్రియంటిని. దు- నీపేరేమి. శ- శకుంతల. దు- ఆపేరెటుల కలిగెను. శ- నేను దిక్కులేనిదాననై పడియుంటిని. భగవత్సంకల్పముచేత బ్రతికితిని. ఆయువు ఉన్నది. పక్షులు రెక్కలతో కప్పి తేనె తెచ్చి నాకు పెట్టినవి. శకుంతం అనిచెప్పబడు పక్షులచేత కాపాడబడినందున తండ్రి నాకాపేరుపెట్టెను. దు- అతడు కన్నతండ్రి, ఇతడు రక్షించిన తండ్రి యంటివికదా. ఈసంగతియంతయు నీకెటుల తెలిసెను. శ- మీవంటి ఘనుడు వచ్చియుండి అడుగగా తండ్రిచెప్పెను. నేను ప్రక్కనుండి వింటిని. (శకుంతల యీరీతి తనకథను తెలుపగా రాజు కొంచెము నవ్వుకొనెను.) దు- బ్రాహ్మణబాలికవై యుండిన దోషమని యెంచితిని. సరి అట్టి విశ్వామిత్రుని కూతురిని దుష్యంతుడేకదా పెండ్లాడవలెను. నేనును అటులే తలచితిని. స్వర్గాదులలో నుండవలసిన రూపమేగాని యీలోకమున నుండదగినది కాదని తలచితిని. చిన్నదానా నీవు గాంధర్వవిధిచే నన్ను వివాహమాడ వచ్చును. నిన్ను కన్నది అప్సరస. తండ్రి రాజర్షి. నేను రాజర్షిని. కాన నన్ను పెండ్లాడవచ్చును. శ- పితారక్షతి కౌమారే యని యున్నదిగాన తండ్రి యిష్టానుసారముగ చేసిన బాగుగ నుండును. ఆయనకును అటులే యిష్టము. వారిని రానిండు దు- నన్ను పరిణయమాడుటకు మీతండ్రి రావలయు ననుచున్నావు. నీవు చెప్పునది సరియేను. వివాహవిధి యెనిమిది విధములుగ చెప్పబడి యున్నది. అందున నొకవిధము గాంధర్వము. వధూవరులు అన్యోన్యము కోరి చేసికొను వివాహము. మనమా విధిని అనుసరింపవచ్చును. శ- అదియంతయును నిజమేను. మీరు సమ్మతించితిరి. నేను రాజర్షి కూతురగుటచేత వివాహమాడవచ్చును. ఐతే తండ్రికి యిష్టముండునో ఉండదో. దు- పూర్వము గాంధర్వవివాహ మాడినవారిని వారితండ్రులు అంగీకరించి సంతోషించినటుల అనేక కథలందు వింటిని. కాన భయపడకుము. అనియిటుల దుష్యంతు డనగా, యిదేమి వచ్చినవాడు మరలిపోక నాకథ నడిగి గాంధర్వవివాహము చేసికొనుద మనుచున్నాడు. ఇంకను కొంత తామసమాయెనేని చేయి పట్టుకొనునేమో యని యోచించుచు శకుంతల బదులు చెప్పకుండెను. మరల దు- చిన్నదానా కామాతురుడనై యిట్లడుగుచున్నానని యెంచితివా. నిన్ను పిలుచుకొనిపోయి నాభార్యలతో జేర్చి నీపుత్రునికి రాజ్యమిచ్చెదను. రాజ్యమునకు అధికారమైన ఉంగరమిదిగో. అఖండ భూమండల సామ్రాజ్యమును నీచరణారవిందములందు సమర్పించెదను. శ- మహారాజా, ఇదేమి.

మాతండ్రి లేనిసమయమున సరససల్లాపములు ఇట్లాడతగునా. ఇటుల మాట్లాడుచుండిన నావంటి యువతులు ఏమనుకొందురు. దు- అరనిమిషమైన సహింపజాలను. నేను చక్రవర్తి నగుటచేత నాకు భయపడి యుండవలయునేమో యని తలపకుము. నాగోడ మీద నేత్రమునుంచి దాని మీద నీపాదములనుంచి నొక్కక పట్టెదను. రాజీరీతి చెప్పగా, నితడు చక్రవర్తి. మన్మథాకారుడు, ఏకాకియై చిక్కినాడు. వాస్తవమున నేనును రాజర్షియొక్క కూతురనై యున్నాను. క్షాత్రీయమైన విషయముగనే యున్నది. పెండ్లాడవచ్చును. ఇతడు ప్రార్థించుచున్నాడు. సకల సామ్రాజ్యముల సమర్పించెద ననుచున్నాడు. అనితలచి శకుంతల గాంధర్వవివాహమునకు సమ్మతించెను. వివాహము జరిగెను. శకుంతల తనకథను చెప్పి వివాహమాడుటకు సమ్మతించి తండ్రివచ్చువరకు నిదానింపుడనెను. ఋషివచ్చిన వాడునోరత మీదేమనునో యీడేరదో అతడు లేని సమయమున యీకార్యము చేసితిని. ఒకవేళ కణ్వమహర్షికి యీవివాహము యిష్టము లేకుండునెడ యెదుటనుండు నను జూచి శపించును. కాన ఆయన వచ్చునప్పటికి నేనిచ్చట నుండరాదు అనిదుష్యంతుడు యోచించి భయపడినవాడై అవసరకార్య ముండుటచేత పోయెదను. మరలవచ్చి నిన్ను పిలచుకొని పోయెదను. అని శకుంతలతో చెప్పెను. ఎన్ని దినములలో పిలచుకొని పోయెదరని శకుంతల అడుగగా మూడు దినములలోనని దుష్యంతుడనెను. అటులనిన యెన్నిదినములని ఆమె యడుగగా యిదిగో యీయుంగరము. ఇందు పొందుపరచియుండు దుష్యంత అను వక్షరములను ఒక్కొక దిన మొక్కొకటిగ యెన్నుకొనుచుండుము. అంతలోపల పిలచుకొని పోయెదను. అని చెప్పి రాజు శకుంతలయొక్క అనుమతిని పొంది ఆమెను దలచుచు పోయెను. శకుంతల దుష్యంతుని విరహమును సహింపజాలక అతడు చెప్పిన దినము లెటుల గడచునోయని తలచుచుండెను. మాటలులేక చింతతో తలచుచుండగా, దూర్వాసుడు అనేక శిష్యుల తోడ వచ్చెను. ఈమె లేవలేదు. ఉపచరించలేదు. కావున ఋషి ఆమెసమీపమునకు వచ్చి శకుంతలా యని ముమ్మారు పిలిచి నీకు రోగమా పలకవేమని కూర్చుండియున్నావే నీవేపురుషుని దలచి నన్ను జూడక కూర్చుండియున్నావో ఆపురుషుడు నిన్ను మరచుగాక. వేయిచెప్పినను వానికి నిన్ను జ్ఞాపకము ఉండరాదు అనెను. అప్పుడును ఆమెకు తెలియలేదు. దూర్వాసుడు శపించి పోవుచుండగా ప్రియంవద అనసూయలను వారు సంగతితెలిసి సాధారణ శాపము కాదని ఋషిపాదముల బడిరి. భర్త భార్యను మరచిన గతియేమి అని ప్రార్థించిరి. దూర్వాసునికి కృపరాగా నాశాపమేమో తప్పదు. అతడు సర్వథా కాదనినయెడల ఉంగరమును చూపుడు అనిచెప్పెను. ఈసంగతిచెప్పిన శకుంతల మూర్ఛనొందునని వారామెకు తెలుపలేదు. శకుంతలకు గర్భమేర్పడెను. శాపముచేత రాజామెను మరచెను. తీర్థయాత్రకు పోయియుండిన తండ్రి వచ్చెను. పూర్వము తండ్రివచ్చినతోడనే యెదురుగపోవు శకుంతల యిప్పుడు అట్లుపోలేదు.

కారణము తెలియక కణ్వుడు యోచించుచు ఆశ్రమద్వారములో పోగా అప్పటికిని రాలేదు. శకుంతలా యని పిలుచుచు లోపలపోయి గర్భమునుచూచి కులనాశము చేసినదని కోపమురాగా వాకిటికి వచ్చెను. శపించునని అశరీరవాణి భయపడి అఖండ భూమండల చక్రవర్తి లోకక్షేమమునకై గర్భాధానము చేసి పోయెను. వృక్షములో అగ్నియుండు నటుల పరమ పరిశుద్ధమైన శకుంతల గర్భమున ఒక మహాపురుషుడు అగ్నివలెనున్నాడు. వేరువిధముగ తలచిన యెడల మృతినొందుదురు. భూమికి అలంకారభూతుడైన దుష్యంతుడు మోహించి గర్భము నిచ్చిపోయెను. జాగ్రత్తగ కాపాడుము అనెను. శకుంతలను దుష్యంతుని కీయవలయునని కణ్వమహర్షికి అభిప్రాయ ముండెను. పేదవారిపిల్లను రాజు పెండ్లాడునో ఆడడోయని తలచెను. దుష్యంతుడని అశరీరవాణి పలుకగనే కణ్వమహర్షికి కోపము పోయి అమ్మా రమ్మా. నిన్ను యెవరికీయ దలచితినో వారికిచ్చుటకు వీలు పడదు. నామనసెరిగి అంతరాత్మ అట్లుచేసెను. మంచిచోట చేరితివి. మిగుల శ్రమపడి సంపాదించిన విద్యను అయోగ్యునికిచ్చిన ఫలించదు. యోగ్యశిష్యునికి యిచ్చిన విద్యవలె మంచిచోటున చేరితివి అనెను. ఓహో దుష్యంతుడువచ్చి గర్భాధానము చేసినటులున్నదని ధ్యానించగా అయనకు అంతయును తెలిసెను. ధర్మాత్మ. పురుషోత్తముడు. నీభాగ్యము. దైవము చేసెను. నీకై వానియెడ మిగుల సంతోషము గలవాడనైతినని కణ్వమహర్షి అనెను. గర్భము దినదినమునకును వృద్ధియాయెను. మునిబిడ్డ నారవస్త్రముల గట్టవలసియున్నదే విశ్వామిత్రునికి మేనకకు పుట్టినది. అఖండ భూమండలాధిపతియగు వానికి భార్యగనున్నది. లోకమున పేదలుసహా గర్భిణీస్త్రీకి అనేక ఉపచారములు సేయుదురు. ఈమె యెటుల సుఖపడవలయును. ఈమెను భర్తకడకు పంపెదను అచట సుఖము లనుభవింపగలదు అని కణ్వుడు తలచి అమ్మా నిన్ను నీభర్తయింటికి పంపెదను. అని శకుంతలతో చెప్పెను. అనేక కార్యము లుండుటచేత భర్త నన్ను మరచియుండునేమో భగవత్సంకల్పముచేత తండ్రి సమ్మతించెను. భర్తయొద్దకు పోయెదను అని శకుంతల అనుకొనెను. కణ్వమహర్షి శకుంతలతోడ నిద్దరు శిష్యులను గౌతమియను ముసలామెను బంపెను. శకుంతలను భర్తగృహమునకు బంపునపుడు అలంకరింపకయే పంపవలయునని తలచి కణ్వమహర్షి వృక్షమూలమున నిలిచి వనదేవతా యనగా నది చీర రవిక సొమ్ములు యిచ్చెను. కణ్వుడడుగగా వనదేవతలు తమకరములు తెలియువరకు చాచి యిచ్చిరి. కణ్వుడు శిష్యులనుజూచి శిష్యులారా రాజుతో నీమాట చెప్పుడు. వీరు మృగములవలె పెరిగినవారు. అచ్చట నడువవలసిన విధము వీరికి తెలియదు. కాన మెల్లగా చెప్పుడు. నేనతని క్షేమము నడిగినటుల చెప్పుడు. మహారాజా మేము పేదవారము. మాకు తపసే ధనము. నీవు దయచేసి పెండ్లాడితివి. మేమటుల చేయలేము. నీవు మహాచక్రవర్తివి. నీగొప్పతనమును మా పేదతనమును చూడగా నీవీమెను పెండ్లాడుటకు కారణము లేదు. మేమును బంధువులును నీతో చెప్పియుండిన యీ పెండ్లి కానేరదు.

మాసంబంధములేక దైవబలముచేత జరిగిన కార్యముగాన దైవమునకు యిష్టమని యీమెను స్వీకరింపుము. నీ స్త్రీలలో నొకతెనుగా చూచుకొమ్మనవచ్చునా యనిన దైవవ్యాపారము. మేము అడుగుటకు లేదు. కణ్వపుత్రియగుటచేత నీ మెను హెచ్చుగ చూడుమని నీవారు చెప్పవచ్చును అనిచెప్పుడనెను. ఆచార్యా నీవులేని సమయమున గర్భమును యిచ్చిపోయినవానితో మంచిమాటలు చెప్పవలయునా అని శిష్యులనగా, బాలులారా, నాకు కోపమురాదు అని కణ్వమహర్షి చెప్పెను. అది సరిపడదని శిష్యులనగా అటులైన యీశ్లోకమును గట్టిగ చెప్పుడని కణ్వుడనెను. కంఠస్వరమును మార్చుటచేత ఆశ్లోకార్థము యిట్లు మారుచున్నది. ఓమహారాజా, నేను పేదవాడను. నాకు యిల్లు వాకిలి లేదు. నీవీచిన్న దానిని అవమానింపరాదు నీవంటివారిని త్రిప్పుటకు నాకు శక్తియున్నది. మేము లేనిసమయమున నీవిటుల చేసినందున శాపమిచ్చుటకు నాకు తపసున్నది. ఐతే మాబిడ్డ నేనే యీకార్యము చేసితినని చెప్పెను. నాకీమెయందు ప్రీతియుండుటచేత మన్నించితిని. కణ్వపుత్రియగుటచేత యీమె నీ స్త్రీలలో నగ్రగణ్యురాలు. ఎచ్చటనో దొరకినదని తలచెదవా. నీకీమె స్వాధీనపడుటే తప్పగును. అజ్ఞానముచేత తెలియక సమ్మతించినది. రాజర్షి పుత్రికయేకద శాస్త్రవిరుద్ధము కాజాలదు. అనితలచి ఒప్పితిని. నీయదృష్టమెటులున్నదో. పిల్లను కనినవాడనగుటచేత యింతకుమించి చెప్పరాదు. నీ దురదృష్టమెట్లున్నదో అని కణ్వమహర్షి యిట్టి యర్థముగల శ్లోకమును శిష్యులకు చెప్పి శకుంతలను పిలిచి అమ్మా ఒకసంగతి చెప్పెదను. నీవు పెద్ద చక్రవర్తిని పెండ్లాడితివి. పట్టరాణి వగుదువు. వారివారిని గ్రోసిపుచ్చుటకు దలపకుము. భర్తను మర్యాదతో శుశ్రూషచేయుము. ప్రభువగు అతని కనేక పత్నులుందురు. సపత్నులతో జగడమాడకుము. భోగస్త్రీనైనను భర్తకు ప్రియముగాన ప్రియసఖీవృత్తి నుండుము. వారియెడ కోపము లెన్నకుము. భర్తకోపించిన నెదురాడకుము, భృత్యులతో వివేకముగ మాటలాడకుము. భాగ్యమున్నదని గర్వింపకుము. నేను చెప్పినట్లుండు స్త్రీయే కులస్త్రీయని హితోపదేశముచేసి భర్తగృహమునకు బంపెను. శకుంతల తండ్రికి నమస్కరించి యుత్తరువును పొంది అనసూయా ప్రియంవదలను కౌగిలించుకొని పోయివచ్చెదననెను. దూర్వాసునిమాట చెప్పిన పోననుననియు చింతించుననియు తలచి అక్కా— పోయి రమ్ము. సంతోషము. నీవు యెప్పుడువత్తువోయని నీభర్త యాశతో నుండును. ఐనను ఆనేక కార్యములలో నిను మరచేనేని నీయుంగరమును జ్ఞాపము అనిచెప్పి పంపిరి. ఊరిసమీపమున చక్రతీర్థముండెను. శకుంతల అందు దిగి కాలుచేతులను కడుగుకొనగా చేతియుంగరము పడిపోయెను. అది గంభీరపురుషుని ఉంగరము. ఈమెది చిన్న వ్రేలు. అందుచేత నీటపడెను. ఆమె ఆసంగతి నెరుగకయే పోయెను. శకుంతల ఋషికుమారులు గౌతమి వూరుచేరి రాజనగరువాకిట నిలిచి తమరాకను రాజుకు చెప్పిపంపిరి. ఒక ముసలియామెయు యిద్దరు ఋషికుమారులును ఒకస్త్రీయును వచ్చియున్నారని భృత్యులెరింగింపగా

రాజుకు జ్ఞాపకము లేనందున సభకు రమ్మనుడని ఆజ్ఞాపించెను. రాజస్త్రీయగుటచేత శకుంతల ముసుకు వేసికొని వచ్చెను. ఎవ్వరు సంగతియేమి విచారించుడని రాజనగా శిష్యుడు శకుంతలా యెవరు సంగతేమనుచున్నాడు నీముసుకు తీయుము అనెను. శకుంతల మేలిముసుకు తీయగా యెవరామెయని రాజడిగెను. నీభార్యయని శిష్యుడనెను. ఋషిస్త్రీగ నున్నది భార్యయెదవు అని రాజు చెంపలు వేసికొనెను. శకుంతలా నీవీయనకు అర్ఘ్యపాద్యాదులిచ్చి గాంధర్వవివాహము చేసికొంటివా లేక సుఖము లనుభవించుదమని యిటుల చెప్పుచున్నావా యని శిష్యుడనగా రాజు మోసము చేయుచున్నాడని ఆమె చెప్పెను. శకుంతలాదుష్యంతుల కిటుల సంభాషణ జరిగెను. శ— రాజా మరచితివా నన్ను పెండ్లాడలేదా. దు— ఆడలేదు. ఎచ్చట పెండ్లాడితి ననెదవు. శ— మాలినీతీరమున. దు— నాకు జ్ఞాపకము రాలేదు. శ— నేను నీకు ఉపచారము చేయలేదా. వివాహమాడుటకు మాతండ్రి రావలయు ననలేదా. నీవు గాంధర్వవివాహము చేసికొనవచ్చు ననలేదా. దు— నాకు జ్ఞాపకమునకు రాలేదు. ఓరాజా ఈశ్వరప్రీతిగా పెండ్లాడి లేదనెదవా. నీధనముయొక్క క్రొవ్వు అని శిష్యులనగా, ఓరీ సేవకా వీరిని అవల తరిమివేయుము. నాకు ఆశ్రమముగాని సుఖము లనుభవించుటగాని స్మరణకు రాకున్నది. అని దుష్యంతుడనెను. వారెన్ని విధములనో చెప్పిరి కాని, దు— నీవు యెంత చెప్పినను నాకు జ్ఞాపకము రాకున్నది. అందముగ నున్నదని వివాహమాడువాడను కాను. శ— నాగతేమి. దు— నాకు జ్ఞాపకము రాలేదు. నేను పెండ్లాడినది వాస్తవముగ నుండినేని యింతఅందమైన నిన్ను వదలుదునా. గర్భముతో నున్నావు. రాజస్త్రీ నీవిమాటను నమ్మి నిన్నుంచుకొనుటకు మనసు వచ్చునా. నాకు స్మృతికలుగుటకు దేనినైన చూపుము అనగా శకుంతల ఉంగరమును చూపింపదలచి తనచేతి వ్రేలు చూచుకొని శ— మీరు ఉంగరము వేసితిరి. అది కానకున్నది. దు— ఓహో నీవుచెప్పిన అబద్ధమున కిది వ్యాఖ్యానమా. అహా చదివి తేరినవారికైని యిట్టి చమత్కారముండదు. ఏమియు తెలియని స్త్రీకిని మిగుల బుద్ధియుండును. ఆడుకోకిల గ్రుడ్లుపెట్టి పెంచుటకష్టమని ఆగ్రుడ్లను కాకిగ్రుడ్లలోన నుంచును. కాకి వాటిని పిల్లలు చేయును, వసంతకాలము రాగనే అవి పారిపోవును. పక్షికే యిట్టిబుద్ధియుండ మనుష్యుల విషయము వచింపవలయునా. శ— నీకు ధనము క్రొవ్వుచేత జ్ఞాపకములేదు. నాకు జ్ఞాపక మున్నది. అందుచేత నేను పోను. నీవు చేసినకార్యము సర్వసాక్షియైన స్వామికి తెలియదా సూర్యచంద్రులు అహోరాత్రములు ధర్మదేవతలు యముడు దేవతలు పంచమహాభూతములు యెరుగరా. భాగ్యములేని నీకిట్టి భార్య దొరకునా. లోకములో మనుష్యునికి గృహస్థాశ్రమములో భార్య యుండవలయును. ఆమె యింటియోగక్షేమములను చూచుకొనుటయందు గట్టిదిగ నుండవలయును ధర్మప్రజావతియు భర్తయందు ప్రాణ ముంచినదిగను నుండవలయును, పతివ్రతయు అర్ధశరీరిగను నుండవలయును. భార్య ధర్మార్థకామములను కూడ ననుభవిం

చునది. పురుషుడు కడతేరవలయునన్న భార్యయొక్క యనుకూల్య ముండవలయును. భార్యగలవానికే సకలము జరుగును. వాడే గృహస్థు డనబడును. అనుకూలవతియు పతివ్రతయు నగుభార్యయే భార్య. నే నెంత చెప్పినను పొమ్మనెదవు. ఎంతక్రొవ్వురా, తెలిసినవారు నిన్ను క్షమించరు. అన్యాయముగ చెడెదవు. దుష్యంతుడీమాటలు విని శాస్త్రజ్ఞులను పిలిపించి: అయ్యా నేనీ స్త్రీని పెండ్లాడితి ననుచున్నది నాకు జ్ఞాపకము రాకున్నది. ఈ స్త్రీ సమయోచితముగ మాట్లాడుచున్నది. ఈమెమాటలు విని అంగీకరించిన యెడ, వారలపు నిజమాయెనేని, పరస్త్రీని నుంచుకొనిన పాపము వాటిల్లును. అది యన్నది నిజమైనచో భార్యను త్యజించిన దోషము వచ్చును ఈ రెండు దోషములలో నేది గొప్పది యని యడిగెను. జ్ఞాపక ముదయించినయెడ నుంచు కొనుము లేకున్న విడువుము అని పండితులు బదులు చెప్పగా, దుష్యంతుడు వారిని పొమ్మనుడని యాజ్ఞాపించెను. భృత్యులు అటులే వారిని తరిమివేసిరి. కణ్వమహర్షి శిష్యులు శకుంతల నుద్దేశించి, అమ్మా నీవు యీ కార్యమును రహస్యముగ చేసితివి. నీవును అతడును మంచివారేను. వానిమాట నిజమాయెనేని నీవు వ్యభిచారిణి వగుదువు. ఆశ్రమమునకు రాకుము. నీకు యీసంగతి జ్ఞాపకమున్నదికదా. అటులుండిన ఇచ్చట వాకిటనుండక వారువేరు యెంగిలితిని బ్రతుకుము. అందున దోషములేదు. ఇక నీ యిష్టము అనిచెప్పి పోయిరి. తోడవచ్చినవారు పోగా శకుంతల, అయ్యో, నాగతి యిటులాయెనే తండ్రి పంపెను. వారు విడిచి పోయిరి. భర్త వదలెను. గతియేమియని భగవంతుని ప్రార్థించెను. ఈశ్వరా యేమి పాపము చేసితినో యిట్టి మహాపాపిని పెండ్లాడితిని. నీకే రక్షింపుము. స్వామీ లోకమున తల్లిదండ్రులు అన్నదమ్ములు బంధువులు గతి కారు. పతియే గతి. అతడే యిటుల త్రోయ నేమిసేయవగును. ఏమియు తోచకున్నది. ఏచ్చటు పోదు నేమిసేయుదు. భయపడకుమని రక్షింపను నీవే. ఇందరు పాతకులుండగ సాక్షి యెవరనుచున్నాడు. తలపగ నే ద్రౌపదిమానమును వస్త్రములిచ్చి కాపాడలేదా తరణాన్న మాత్రమున చక్రిముచే బంపి కరిరాజును గావలేదా. తలచిన్న మాత్రమున స్తంభమునుండి ప్రహ్లాదుని కావలేదా. శరణన్న మాత్రమున విభీషణునకు పట్టాభిషేకము చేయలేదా. వారికి కోపమురాగా నెవ్వరడ్డము. ఉచితముగ నడచువాడు సుఖపడును. భగవంతునికి వ్యతిరిక్తముగ నడుచువాడు నాశనమగును. అని గట్టిగ బలికెను. రాజు మాటలు విని ఆపద కలిగిన యొక స్త్రీ యనుకొనెదను. అపుడామెయందు దయకలుగదా. అది చెప్పునది నిజమయిన నేను నాశనము కావలసినదేకద అని తలచి, పురోహితుని బిలిచి, అయ్యా నాకు ముందుపుట్టువానికి చక్రవర్తి లక్షణము లుండునని జ్యోతిష్కులు చెప్పియుండిరి. ఈ స్త్రీకి జనించువాడు అట్టి లక్షణయుక్తు డాయెనేని ఉంచుకొందము, లేకున్న త్రోసివేయుదము అనెను. శకుంతల ప్రసవించువరకు తనయింట నుంచుకొనుటకై పురోహితుడామెను పిలుచుకొని పోవుచుండగా నదివచ్చెను. శకుంతల

తనకెందు చేతులెత్తి, ఈశ్వరా! విశ్వామిత్రునికిని మేనకకును పుట్టి, రాజును పెండ్లాడి ప్రసవించుటకు చోటులేక యిటుల పోవలసెగా యని హా యని యేడ్వగా పటిచ్చుమని ప్రకాశము కలిగెను. బ్రాహ్మణుడు కనుమూసి తెరచునంతలో శకుంతల కానకపోయెను. మేనకవచ్చి ఆమెను యెత్తుకొని పోయెను. రాజీసంగతిని నేను జ్ఞాపకములేక వదలితిని. ప్రసవమునకై మేనక పిలచుకొనిపోయి యుండు నేమో యనుకొనెను. పిమ్మట ఒకానొక చెంబడివాడు ఒక చేపనుబట్టి తెరుగగా అందొక ఉంగర ముండెను. శకుంతలచేతియుంగరమే యది. దాని నాచేప మ్రింగెను. చెంబడివా డాయుంగరమును అంగడివీధికి తెచ్చి అమ్మపోగా అధికారులు వానిబట్టి విచారణకు తెచ్చిరి. ఆయుంగరము బల్లమీద ఉంచబడెను. రాజాయుంగరమును జూచి శకుంతలాయని తన సర్వస్వము పోయినటుల పడెను. రాజు అభిమానమును విడచి క్రిందపడి పొరలి మంత్రిని పిలిచి జ్ఞాపకమువచ్చెను. ఎల్లస్థలములలోను పారాయణము పూజలు అర్చనలు చేయుడు అనెను. ఒక అలయమైనను విడువక ఆరాధనలు చేయించిరి. ఎవరు సమాధానము చెప్పినను రాజు వినలేదు. భార్యను పరిత్యాగముచేసిన మహాపాపిష్ఠుడనని భగవంతుని ప్రార్థించెను. భగవద్భాగవతారాధనము చేయుచు శకుంతల క్షేమమును విచారించుచు ఉండగా ఇంద్రుని యొద్దనుండి జాబువచ్చెను. ఇంద్రసారథియైన మాతలి వచ్చెను. దేవాసురయుద్ధ మారంభమాయెను. నీవు మహా వీర ధీర శూరుడవు. నాస్నేహితుడవు సహాయము చేయవలయును అని వ్రాయబడి యుండెను. దుష్యంతుడు జాబునుకన్నుల నద్దుకొని శిరసావహించి సభ్యులయొద్ద అనుమతిపొంది మంత్రులతో చెప్పి రథమునకు ప్రదక్షిణ నమస్కారములుచేసి కూర్చుండి పోయి యుద్ధ మొనర్చి ఇంద్రుని ఆశీర్వాదములను అనుమతినిపొంది వచ్చుచుండగా హేమకూట శిఖరము పళపళమని తెలిసెను. ఆప్రకాశమునుజూచి దుష్యంతుడు అదేమని మాతలినడిగెను. మాతలి తిరిగి అంజలిచేసి అది హేమకూటపర్వతము. ఆశ్రమమున్నది. అదితితోగ కశ్యపుడున్నాడు. ఏ ఇంద్రుని అనుమతిని శిరసావహించి మీరు పోతిరో ఆ ఇంద్రుని, దేవదైత్యుల కన్నతండ్రి తపమాచరించుచున్నాడు. అనిచెప్పగా దర్శనము చేసినయెడల అనుగ్రహము కలుగునేమో గతి కలుగదా యని తలచి దుష్యంతుడు మాతలినుద్దేశించి మార్గములో నుండగా దర్శింపక పోనగునా చూచి పోదము అనిచెప్పెను. మాతలి ఆశ్రమద్వారములో రథమును నిలిపెను. దుష్యంతుడు రథము దిగి అంగవస్త్రమును నడుముకు చుట్టుకొని అంజలిచేసికొని పరమాత్మధ్యానముచేయుచు లోపల పోయెను. రాజు అచ్చట నొకబాలుని చూచెను. వాడు తల్లిపాలు త్రాగుచుండిన ఒక సింహపుపిల్లను తనతోడ నాడుకొనుటకై యెంత సేపురమ్మ అనుచు దాని వెండ్రుకలను పట్టి యీడ్చుచుండెను. రాజు నిలచెను. మన్మథాకృతిగ నుండిన అబిడ్డ తనవీర్యమునకు పుట్టినవాడగుటచేత ముద్దుపెట్టుకొనవలయుననితోచి వీడు యెవరిబిడ్డయో వీనికిని నాకును సంబంధములేదు. వీనిచూచిన నాకు యింతసంతోషముగ

నున్నది. కన్నవారి కెంతసంతోషముండునో. ఏమహాపురుషుడు కనెనో. ఆమహాపురుషుని కెంత ఆనందమో యని ఋషిస్త్రీలను జూచి అవ్వలారా యీబిడ్డ యెవరివాడని అడిగెను. ఆమహాపాపి పేరేల? చెప్పరాదనిరి. నాకుమించిన పాపి యుండడని రాజు తలచి తల్లిపేరడిగెను. ఆ దౌర్భాగ్యపేరేల భర్తవిడువగా నిచ్చట నున్నది శకుంతల యట అని తపస్విని చెప్పెను. అటులా అని దుష్యంతుడు ఆబాలుని యెత్తి ఆలింగనము చేసి ముద్దుపెట్టుకొని పరమానందమొందెను. తోడనే శకుంతలా రమ్ము రమ్ము నీభర్త వచ్చెను అని తపస్విని పిలచెను. రాక్షసులును అసురులును బాలుని హింసింపకు రక్షా తలపుతో కణ్వుడు బాలునికొక తీగను రక్షగకట్టియుంచెను. తలిదండ్రులును ఆయాశ్రమవాసులును ఋషులుమతప్ప యితరులు బాలుని తాకరేని ఆతీగ పామై వారిని కరచును కనుకనే దుష్యంతుడు బాలునెత్తుకొని క్షేమముగ నుండగా శకుంతలభర్తయని తపస్వి తెలిసికొనెను. శకుంతల రాగా రాజు ఆమెకు నమస్కరించి ఆలింగనము చేసికొని, శకుంతలా నీవు యెంతో చెప్పితివి. ధనమదాంధమున నిను మరచితిని. భగవద్భాగవతాపచారములనహా చేసితిని. నీవు పతివ్రతవు. నీవు దుఃఖించితివేని నా కులమే నాశనమగును. మన్నించితి నను అని వేడుకొనెను. నాథా జ్ఞాపకముండి మీరు అటుల చేయలేదు. ధర్మాత్ములగుటచేత ధర్మమునకు వెరచితిరి. నాదౌర్భాగ్యముచేత అటుల మరచితిరి. ఏపాపి శాపమో. మీయందు దోషములేదు అంతె గొప్పమాట చెప్పరాదు అని శకుంతల భర్తపాదముల బట్టుకొనెను. కణ్వుడు అదితి సకల ఇంద్రాది దేవతలు వచ్చిచేరిరి. శకుంతలయు దుష్యంతుడును నమస్కరించిరి. నీభర్త దేవేంద్రుని యట్లును నీవు ఇంద్రాణివలెను నీకొడుకు జయంతుని యటులను యుండుముగాకయని కణ్వుడు ఆశీర్వదించెను. కణ్వముని కీసంగతి తెలిపించుడని దుష్యంతుడు కోరగా, రాజా! నావలెనే అతడును జ్ఞానముచేత తెలిసికొనెను. దూర్వాసునిశాపముచేత మరచెనని నాకు కోపమురాలేదు. ఆయనకును అటులే. ఆయనే శపించియుండినన నాశనమై యుండవా. ఆయనకు జరుగబోవుసంగతి తెలియును. నీవు ఊరకిపొమ్ము. మీయిరువురికిని యింతకు మించిన కష్టము ఉండదు. ఒకటెగ చేరితిరే. అది ఆపద్బంధువైన స్వామికటాక్షము. పెద్దల అనుగ్రహమునకు పాత్రమయినయెడల సుఖము కలుగును, ఆగ్రహమునకు పాత్రమయినయెడల నాశనము కలుగును. పోయి రమ్మని కణ్వుడనెను. బాలునికి మహర్షులగు మీరు పేరు పెట్టితిరి. నేనేమి పేరు పెట్టుదునని దుష్యంతుడడుగగా సింహవ్యాఘ్రాదులను కొట్టినందున సర్వదమనుడని మేము పేరు పెట్టితిమి. నీవు భరతుడని అనగా లోకమును భరించువాడని పేరుపెట్టుమని కణ్వుడు చెప్పెను. దుష్యంతుడు అటులేచేసెను. దుష్యంతుడు భరతునికి పట్టముగట్టి కులపరంపరప్రకారము తపము గావింప పోయిరి. భగవద్భక్తికి యెంతప్రభావమని దేవతలు పుష్పవృష్టిచేసి స్తుతించిరి.

(7) భీష్మాచార్యుల జననము.

భారతమునకు పాండవులు ముఖ్యపురుషులు. కావున వారికథ చెప్పవలసినది అవశ్యకము. కురుపాండవులకు మూలపురుషుడు భీష్ముడుగాన అతని జననము చెప్పబడుచున్నది. భీష్ముడు సాధారణ పురుషుడు కాడు. అతనికి అనేక కల్యాణగుణము లున్న వినుట అటులుండనిండు. త్రిమూర్తులకు సహా లేని యొకగుణ మున్నది చీమ మొదలు బ్రహ్మవరకు స్త్రీచాపల్యములేని ప్రాణి లేదు. త్రిమూర్తులకును ఉన్నది. ఎంత గొప్ప వారగుటచేత లీల అందురు. స్వప్నమందును తలపని పరమ జితేంద్రియులు హనుమంతుడు భీష్ముడు అను యిరువురేను. మరియొకరికి అగుణము వచ్చునా. అట్టి మహానుభావుడును పాండవుల మూలపురుషుడును అగు భీష్మాచార్యులకథ నిరూపింపబడుచున్నది. సాక్షాత్ శ్రీరామచంద్రునివంశమునకు మూలపురుషుడు యిక్ష్వాకువంశములో మహాపురుషుడు మహాభిషుడు అనువాడు. అతడు శాపముచేత శంతనుడై పుట్టి భీష్ముని కనెను. సముద్రుడు గంగాపతి. అతడు భార్యతోడ గలసి సంభ్రమముతో కదలి వచ్చెను. భగవద్గీత 3 అ 21 శ్లోకమట్లు తాననుష్ఠించి చూపవలెనని బ్రహ్మదేవు డాసమయమున పర్వకాలస్నానము చేసి గట్టున అనుష్ఠానమునకై కూర్చుండియుండెను. పెద్దవాడు ఉన్నాడనియైన తలపక సముద్రుడు పోర్లి బ్రహ్మదేవుని అనుష్ఠానమును చెరచి పోయెను. బ్రహ్మకు కోపమువచ్చి, సాగరుడా! నేనున్నాననియైనను తలపక ప్రాకృతులయటుల చేసితివి. నీకు రెండుమారులు మనుష్యజన్మము రావలయును. నీవాచరించిన కార్యమునకు మనుష్యుడుగనే యుండవలయునని చెప్పియుండవలయును. రెండు జన్మములంటివేని అనిచెప్పి, గంగా! అతడు మనుజుడై యుండునపుడు నీవుమనుష్యస్త్రీగా నుండవలయును అనెను. నేనటుల పోరలేదని గంగచెప్పగా సరి. అటులైన ఒక్కటే జన్మమెత్తుము. వీని రెండవజన్మమున వీనికి భార్యవుకమ్ము అని శపించెను ఇటుల బ్రహ్మచేత శపింపబడ్డిన సముద్రుడు ఇక్ష్వాకువంశములో మహాభిషుడను రాజుగా పుట్టెను. అని పురాణాంతరమున నున్నది. దానిని చేర్చుకొనవలయును. మహాభిషుడు రాజ్యపాలనము చేయుచుండునపుడు బ్రహ్మలోకమున సభకూడెను. ఉత్తరము రాగా యీరాజును పోయియుండెను. సకల దేవతలును, సకల దేవర్షులును, రాజర్షులును, బ్రహ్మర్షులును వచ్చియుండిరి. మహాభిషుడును ఆసభయందుండెను. అందరిని ఒకస్థలమున సేవించుటకై సకల దేవస్త్రీలును గంగ మొదలగు నదులును పోయియుండిరి. గంగ నదులలో గొప్పది స్మరించిన వినిన స్పర్శించిన త్రాగిన సకల పాపపరిహార మగును. నూరుయోజనముల దూరమునుండి గంగ గంగ గంగ యనినను సకల పాపములు తొలగిపోవును. విష్ణులోకము లభించును. అశ్వమేధ సహస్రములు వాజపేయశతములు

ఒక్క గంగాస్నానమునకు పరరావు. నారదు డొకసారి గంగగట్టున నిలిచి నమస్కరించి స్నానముచేయక రయే పోబోయెను. ఏల స్నానమాచరించక పోయెదవని గంగ అడుగగా అమ్మా దర్శించితిని. మోక్షఫలము కలుగును. అందుకు స్నానమావశ్యకము లేదు. దర్శనమే చాలును. మోక్షముకంటెను మీది ఫలముండిన చెప్పుము అని పోబోయెను. నారదా ఫలము లభించెను. నాకట్టిమహిమను స్వామి యిచ్చెను. ఆ నేరులు పాపులు స్నానముచేసి వారిపాపమును నాలో విడుచుచున్నారు. ఆపాపము పోవుటకై నీవు స్నానము చేయుము అని గంగ చెప్పగా నారదుడు స్నానము చేసెను. అట్టిగంగ స్త్రీలమధ్య కూర్చుండి జరుగుచుండిన విషయములను గమనించుచుండగా గాలివీచి పైట తొలగెను. ఇపుడు చూడరాదని అందరు తలవంచిరి. శాపమున మహాభిషుడుగ పుట్టియుండిన సముద్రుడు చూచువచ్చునని చూచెను. ఆహా! తనభార్యయైన నేమి. ఇచ్చట చూడనగునా. వాడచట అటులాయెను ఇచ్చటసహా యిటుల ప్రవర్తించుటయా యింకను శపించవలయును అని బ్రహ్మకు తోచెను. సముద్రరాజు గంగాపతి కావున యితని శపించరాదు యిపుడే త్రోసివేయవలయును అని తలచి బ్రహ్మదేవుడు మహాభిషుని పిలిచి అదిరేమి అంతకామవికారమా. ఇపుడే పొమ్ము అనిచెప్పి లేపి పంపెను. మరియు గంగను పిలిచి పొమ్ము వాడు రెండవజన్మము నెత్తబోవుచున్నాడు. పొమ్ము. అదిరేమి గాలికొట్టగా తొలగిపోవునట్టి స్థితియుండా పైటనుంచుకొనుట. అంత అజాగ్రతనా. ఇరువురును పొండి అని పంపెను. రాజు రెండవజన్మమెత్తుటకై యోచించెను. ఎచట పుట్టుదమని భగవంతుడు యోచించి దశరథుని గర్భమున బుట్టదలచినటుల మహాభిషుడు ప్రదీపమహారాజు కొడుకుగ పుట్టదలచి పోయెను. గంగాదేవి బ్రహ్మశాపమును పొంది ఈశ్వరా నీపాదములో ఉత్పన్నమైన దానను కానా దర్శన స్పర్శనముచేత పావనినైన నేను మనుష్యస్త్రీ కావలయునా అని దుఃఖించుచు వచ్చెను. లోకములో నొక్కటియును శాశ్వతము కాదు నేను విద్వాంసుడను ధనికుడనే అని తలపరాదు. భగవద్గీత 5 అధ్యా 8, 9, శ్లోకములలో చెప్పబడినట్లు చూచుట వినుట మొదలగు పనులును కార్యములును భగవదనుగ్రహముచేతనే జరుగుచున్నవి. గంగాదేవివంటివారి సంగతే అటులుండ నిక సామాన్య మనుష్యులసంగతి యెంతమాత్రము. భగవత్సంకల్పము కార్యము జడచిన పిమ్మట నే తెలియును. వానిసంకల్పము యిటులున్నదని తెలియదు. ఎవ్వనికో యేసుఖమో కష్టమో యెపుడో యెటులవచ్చునో తెలియదు. జ్ఞానులలోను, బంధువులలోను మిగుల హెచ్చైనవాడును సమీపమున నుండువాడును అగు బ్రహ్మకును అతని సంకల్పము తెలియదు. గంగ పోవుచుండగా అష్టవసువులు యెదురుగ వచ్చుచుండిరి. ఈమె దుఃఖించుటకంటెను హెచ్చుగ వారు దుఃఖించుచు వచ్చుచుండిరి. గంగను చూచిరి. వారి కిట్లు సంభాషణ జరిగెను. వసువులు— గంగా! ఏకాకివై యెచట పోయెదవు. గం— మీరెచట పోయెదరు వ— ఏమమ్మా ఖిన్నురాలవుగ నున్నావు. గం—

నేను మనుష్యస్త్రీగ కావలసియున్నది. మీరేల దుఃఖములో నున్నారు. వ- మేమందర
మును మనుష్యులమై పుట్టవలయును. అమ్మా నీకెవరు శాపమిచ్చిరి. గం- బ్రహ్మ. వ-
అమ్మా నీవు రేమితప్పు చేసితివి. గం- నేనేమియును చేయలేదు. సాధర్త విలాసముతో
నుండెను. బ్రహ్మను అవమదించెను. పురుషుని నిమిత్తమై శాపము వచ్చెను. వ- మాకు
స్త్రీనిమిత్తమై వచ్చెను. గం- మీసంగతి చెప్పుడు. వసిష్ఠుడు మహానుభావుడు కదా.
అచటకి అష్టవసువులు వచ్చిరి దేవ, బ్రహ్మర్షులు సేవింపవలసిన ఆశ్రమమది. అచటికి
అష్టవసువులు రాగా వసిష్ఠుడు వారికి అర్ఘ్యపాద్యా ద్యుపచారములు చేసెను. కామ
ధేనువు వచ్చినవారికి మర్యాదచేయుచుండగా ఆయన పర్ణశాలలో గుప్తుండియుం
డెను. బ్రహ్మణులు వత్తురు వారిని ఉపచరించవలయునే అని వారువారు కోరునది ఇచ్చు
కామధేనువును వసిష్ఠుడు ఉంచుకొనియుండెను. దానితో వసువుల నుపచరించెను.
వారిలో కడపటి వసువు ప్రభాసుడు అనువాడు. వానిభార్య వరాంగి. అది కామ
ధేనువును చూచి భర్తనుపిలిచి మనయింటను గోవులున్నవే ప్రయోజనమేమి. దీనివలె
ఉపకరించవుకదా. కాన మనము దీని తస్కరించుకొని పోవుదము అనిచెప్పెను. ఓసీ!
మనము సేవింపవచ్చితిమి. ఇట్టి కార్యము చేయవచ్చునా మరియు నిట్టిమాట చెప్పిన
నిన్ను విడుతును అనిచెప్పవలదా. భార్యమాట వేదముగ నెంచి అటులే కానిమ్మని వసు
వనెను. ఈ కామధేనువు యెందుకని తక్కినవసువులడుగగా, ఉసీనదేశాధిపతి ఉసీనుడు
అతని కూతురు జితమతి. అది మంచియావు నడిగెను. నాసఖియగు దానికీకామధేను
వును తీసికొని పోవలయును అని నాభార్య అనుచున్నదని కడపటి వసువు చెప్పెను.
కానిమ్ము అటులే చేకొనిపొమ్ము. మేము కావలి యుండెదము అని తక్కిన సప్తవసువు
లనగా అతడటులే చేసెను. కామధేనువు అఱవగా వసిష్ఠుడు చూచెను. గోవు అగుపడ
కుండెను. అష్టవసువులు తస్కరించుకొనిపోయిరేమో యని తలచుటకును న్యాయము
లేను. కావున ఆయన యోగదృష్టిచేత చూడగా జరిగిన సంగతియంతయును తెలిసెను.
వారిమీద నేరమేర్పడెను. దేవకోటిలో చేరినవారు. వారిట్టి దుష్టకార్యము చేయవచ్చునా,
భార్యకై యిటుల చేయువారు మనుష్యులు. వీరును మనుష్యులై పుట్టవలయును అని
వసిష్ఠులు అనగా వసువులు ముందు నడువలేక పోయిరి. ఆవు సహా నిలిచెను. వారు మరలి
వచ్చి వసిష్ఠుని పాదములం బడ్డిరి. మేమేమి నేరయుదుము, ఆనేరము వాడు చేసెనని సప్త
వసువు లనగా నేనేమి నేరయుదును నాభార్యచేయుమనెనని అష్టమవసు వనెను. భార్య
చెప్పగనే ఆకార్యము చేయనగునా. అందునను స్థలమును యోచించవలదా. (దొంగతన
మే అకార్యము. దాని పోలీసుస్టేషనులో వెన్నెలలో పట్టణములో చేయుటకును,
సామాన్యస్థలములో చేయుటకును భేదములేదా.) మీకు మనుష్యజన్మము రావలయు
నంటిని. వచ్చును. మీరు చేసిన నేరములో హెచ్చుతగ్గు లున్నవి. అందునకు తగునట్లు
ఫల మనుభవించవలయును. వసువులారా! మీరు యేడ్గురును ఒక్కొక సంవత్సర మెం

కొన్ని కరుగ పుట్టి తోడనే మృతినొందుదుము. ఓరీ! అష్టమవసువా నీవు మనుష్యుడవై పుట్టి బహుకాలముందువు. భార్యయనిన అంత మాధుర్యమా. నీకాజన్మమున భార్యాసుఖమే లేకపోవలయును. వరాంగీ! నీభర్తనీకింత చనువిచ్చినాడనికదా అర్జించుచున్నావు. నీకు మనుష్యజన్మము రానిమ్ము. నీకు భర్తయే లేకపోవలయును. వాని మరణము నీవలన కలుగును. అని వసిష్ఠుడు వారివారికి శాపమిచ్చెను. వసువులు పైన తెలుపబడ్డిన తమ కథను గంగాదేవితో చెప్పి, అమ్మా యెచ్చట పుట్టవలయునో యని తలచియుంటిమి. మాభాగ్యము. నీవు మనుష్యస్త్రీగ కాబోవుచున్నావుకదా. నీ గర్భమున బుట్టెదము. స్వల్పశాపముగల యేడ్గురిని పుట్టగనే గంగలో వేయుము. ఎనిమిదవవాని మాత్రము వేయకుము. మా అందరిని గర్భమున ధరింపుము. నీ కడుపున పుట్టినటులైన మనుష్యజన్మము వచ్చినటులను ప్రాయశ్చిత్తమైనటులను అగును. మరియొకచోట పుట్టము అని యామెను ప్రార్థించిరి. ఎటులైనను మనుష్యస్త్రీ కావలసియున్నది. మనుష్యదంపతులము కావలయునని యేర్పడెను. మీరు మహానుభావులు. పుత్రులకనినటులను మీరకి ఉపకారమొనర్చినటులను అగును అని తలచి గంగాదేవి వారిప్రార్థన నంగీకరించెను. చంద్రవంశమున ప్రదీపుడను రాజు తపముగావించుచుండెను. భర్త యెచ్చట పుట్టునో అచ్చట భార్య కావలయునను తలపుతో గంగ మనుష్యస్త్రీయై వెతకుచుపోయి ప్రదీపుని చూచి త్వరితముగ వచ్చి కుడితొడపై కూర్చుండెను. ప్రదీపుడు కన్ను తెరువగా ఆమె పళపళమని ప్రకాశించుచుండెను. భార్య యెడమతొడయందును బిడ్డ కుడితొడయందును కూర్చుండవలయునని విధి. గంగ కుడితొడపై కూర్చుండగా నీవు నాకు భార్యవగుటకు భగవత్సంకల్పములేదని ప్రదీపుడనెను. ఎటుల తెలిసెనని గంగయడుగగా కార్యము వలన తెలిసెనని అతడనెను. నన్ను అంగీకరింపుమని ఆమె యడుగగా అటులకాదు. నాకోడలుగ చేసికొనెదను నాకు పుత్రుడు పుట్టబోవుచున్నాడని ప్రదీపుడనెను. నిజము. త్వరపడి కుడితొడలో గూర్చుంటిని. మీకు పుత్రుడు కలిగి వివాహమునకు యోగ్యుడు కాగా వచ్చెదను. అనిచెప్పి గంగ అంతర్ధానమొందెను. ప్రదీపుని తపస్సు ముగిసెను. ప్రదీపుడు భార్యతో కూడెను. గర్భధానమాయెను. వానికి మహాభిషుడు శంతనుడుగా పుట్టెను. ఆదంపతులు ముసలివారు తపోబలముచేతను భగవత్సంకల్పముచేతను పుత్రుని బడసిరి. సంతతిలేక ఆవంశము శాంతమై ముగియుగా అపుడు పుట్టినవాడగుటచేత అతనికి శంతనుడని పేరు. అటుల శంతను చక్రవర్తి జనించెను. అవసరపడి కుడితొడలో గూర్చుంటినే బిడ్డ పుట్టవలయునే శాపము శీఘ్రముగ ముగియవలయునే అష్టవసువులకు త్వరగ సహాయము చేయవలయునే అని గంగాదేవి భగవంతుని ప్రార్థించుచు గూఢయై వచ్చి ప్రదీపుడు తపమాచరించుచుండగా చూచి స్వామీ శీఘ్రకాలమున కొడుకును కలిగించుము అని భగవంతుని ప్రార్థించుచు పోవుచుండెను. ప్రదీపునికి పుత్రోత్సవ మాయెను కదా ఆబిడ్డ శుక్లపక్ష చంద్రుని యటుల

పెరిగి యౌవన వంతుడాయెను. ప్రదీపుడు కొడుకు నుద్దేశించి, తండ్రీ ఒకతె వచ్చి నా తొడలో కూర్చుండి, నాకు భార్యయగుటకు కోరెను. నాకు పుత్రుడు పుట్టగా కోడలివి కమ్మంటిని. మిగుల సుందరి. పరిశుద్ధగా నుండును. చూచిన యెడల కేవల శుద్ధసత్వమయ మగునే. మిశ్రసత్వముపోయి శుద్ధసత్వము కలుగును. నిన్ను చూచెనేని అంగీకరించును అని చెప్పెను. రాజు శూరుడు. వేటాడుచుండెను.

అందునను భార్య దొరకుననగా అడుగడుగునకును వేటకు పోవుచుండెను. గంగయు వెతకుచుండెను. ఇతడుగనే యీండవచ్చునని సమీపమునకు వచ్చెను. శంతనుడు ఆ స్త్రీని పాదాది కేశపర్యంతము చూచెను. మిగుల సౌందర్యవతిగ నుండెను. మనసు శుద్ధసత్వమయమగునని తండ్రిచెప్పెనే అటులాయెను. అంగీకరింపవలయును అని శంతను డామెను ప్రీతితో జూచెను. ఈయువతి ఋషిస్త్రీయో లేక దేవ, అసుర గంధర్వస్త్రీయో తెలియకున్నది. మనుష్యుని కూతురైన నిట్టి అమానుష స్థలమున నిర్భయముగ సంచరించునా. నాగకన్యకగా నుండనోపు. వైదిక బ్రాహ్మణుడగు బ్రహ్మ దీని సృష్టించియుండడు. చంద్రుడును మన్మథుడును అందమైనవారు. వారు సృష్టించి యుండవలయును. అందమైన స్త్రీని నేను చేసెదను నేను చేసెదను అని వారు వాదము చేసి, ఎలకు మనము ప్రత్యేక ప్రత్యేకముగ సృష్టించినటులైన భేదము తెలియజాలదు. అర్ధభాగ మొక్కొకరు చేసినయెడల కన్నులు మొదలగు అవయవములందు లోపముండిన స్పష్టముగ తెలియును అని నిష్కర్ష చేసికొని అటులే యిరువురును రెండుభాగములుచేసి బంగారు త్రాటితో చేర్చికట్టియుందురు. ఈకాంత అటుల సృష్టింపబడినటులున్నదని శంతను డాశ్చర్యమొంది ఆమె నుద్దేశించి పలికెను. శం— కన్యా నన్ను పెండ్లాడెదవా నాకు భార్యవయ్యెదవా. గం— మీరెవరు. శం— నేను ప్రదీపుని పుత్రుడను. శంతనుడను. ఒకానొకతె మాతండ్రి తొడలో కూర్చుండెనట ఆకన్యయే అయిన శ్లాఘ్యముగ నుండును. నన్నంగీకరింపుము. గం— నేను అంగీకరించుటకు సిద్ధముగ నున్నాను. మిమ్ము సుఖపెట్టెదను. నేను చేయుకార్యము మంచిదో చెడ్డదో యేలచేసెదవని అడుగరాదు. నన్ను అడ్డగించరాదు. దూషించరాదు. శం— అటులైన చెడుకార్యములు చేయుటకు ఉద్దేశించి యున్నావా. గం— కాపురము కదా. నాకిష్టమైన కార్యములు చేయుదును. మీరు దూషించినయెడల అక్షణమే మిమ్ము విడిచిపోదును. నేను చేయుకార్యములు మంచిగ నుండును. లేక చెడ్డవిగ నుండును. మీరు అడ్డగించరాదని గంగ చెప్పగా రాజు యోచించరాదా. ఆమె యిష్టప్రకారమే చేయుటకు సమ్మతించెను. గంగ నవ్వుకొని ఆతనిరథములో కూర్చుండెను. రథములో ఆమెను ఊరికి పిలుచుకొని పోయిరి. శంతనుడు గంగతోడ భోగము లనుభవించుచుండెను. గర్భధారణ మాయెను. మొదటిబిడ్డ పుట్టగా వాని నామె గంగలో వేసెను. ఏమియని అడుగరాదు. ఇటుల చేయువలదనియు చెప్పరాదు.అటులచేసిన ఆమె పోవును. మరియు

నిట్టిస్త్రీ లభింపదుగావున రాజు ఊరకుండెను. ఇటులామె యేడ్గురిని కనిగంగలో పారవేసెను. ఎనిమిదవవాడు పుట్టెను. దివ్యరూపుడు. గంగ ఆశిశువునుసహా పారవేయనటుల కొంచెము యెత్తగా, శం- ఏమే యీశిశువునుసహా పారవేసెదవా. గం- రాజా నమస్కారము. పోయివచ్చెదను. రా- ఏలనే. గం- మనము చేసికొనిన యేర్పాటు అటులే. రా- నీవెవతెవే వీరెవరిబిడ్డలే. గం- ఇకమీదు నేనిచట నుండవలసిన కాలము తీరెను. ఈయెనిమిదవ శిశువును పారవేయరాదుకదా యిదిగో గైకొనుము. రా- నీవెవతెవు. గం- మహారాజా! నీయొక్క భాగ్యము. నేను గంగను. దేవ, బ్రహ్మ రాజర్షులు పాపపరిహారార్థము నాలో స్నానమొనర్తురు. రా- సరి. గంగయనిన నమస్కారము. భార్యవగుటచేత నమస్కరించుటకు లేదు. వీరెవరు. గం- వీరు అష్టవసువులు. రా- నీగర్భమున బుట్టనేల నీవు వారిని పారవేయనేల. గం- (వారి సంగతిచెప్పి రాజా యీబిడ్డ అందరి ఆయుస్సును పోసికొని దీర్ఘాయువు గలవాడై యుండును నేను గంగను పోయెదను. రా- నీవు గంగవా, ఈ తల్లిలేనిబిడ్డను యెటుల కాపాడగలుగుదును. గం- సరి కాపాడి విద్యచెప్పించి తెచ్చియిచ్చెదను అని యిటుల పలికి గంగ బిడ్డచేయిపట్టుకొని అంతర్ధానమాయెను. గంగ దేవభోగములచేత శంతనమహారాజును తృప్తిపరచెను. కామశాస్త్రమునకు వాత్స్యాయనమహర్షి సూత్రము లున్నవి. అదియొక యజ్ఞము. గంగ చూపిన రహస్యములు లీలలు కామశాస్త్రమును బాగుగ చూచినవారికిని తెలియును. అట్టి లీలలు చూపి తృప్తిపొందించి, పుట్టిన బిడ్డలను తనలో (గంగలో) వేసి కడపటి బిడ్డతోడ అంతర్ధానమాయెను. చక్రవర్తికి తోచక ఆమెనే ధ్యానించుచు ముప్పదియారు సంవత్సరముల కాలము రాజ్యపరిపాలనము చేయుచు నుండెను. అదియే విచారముగ నుండెను. ఒకనాడు గంగగట్టున తిరుగుచుండగా గంగలో ఒక బొట్టు జలము లేకపోయెను. ఇదియేమి నిన్నటిదినము ప్రవాహముండెనే అని కొంతదూరము పోగా ఒకడు బాణము వేయుచుండెను. గంగాప్రవాహము రాగా బాణముల వేసి నిలిపెను. అతడే భీష్ముడు. వాస్తవమున పుత్రుడుగావున ఆలింగనము చేసికొనవలయునని చక్రవర్తికి తోచెను. బిడ్డ మరిగిపోయెను. చక్రవర్తి యేమియును తోచక గంగా! బాణములతో నిన్ను నిలిపెనే వాని చూడవలయును అని ప్రార్థించెను. గంగ బిడ్డను చేతపట్టుకొని దేవతరూపముతో వచ్చెను. రాజుకు గుర్తు తెలియలేదు. మహారాజా! నేను మనుష్యస్త్రీనైయుండి యెనమండ్రుగురు బిడ్డల కని యేడ్గురిని గంగలో వేసితిని. ఎనిమిదవవాని సహా వేయపోగా మీరు అడ్డగించితిరి. మరల యీబిడ్డను తెచ్చెదననిచెప్పి మరిగిపోతినికదా. ఆ బిడ్డ వీడేను. నేను ఆ భార్యయే ను. అని గంగ సమాచారమును చెప్పగా, గంగా నీవు వీని శీఘ్రకాలమున తెచ్చెదనను కొంటిని. వీని కిపుడు విద్య యెటుల పట్టును అని చక్రవర్తి అనెను. ధనుర్విద్యయందు మీకంటెను కొంచము అధికుడేను. యుద్ధములో దేవాదులతో సముడు అని గంగ